
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

మహబూబ్‌నగర్ fb.com/vaartha

Published from Mahabubnagar, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

3-5-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 93 పేజీలు: 10+4 వెల: 6.50



5న మళ్లీ అమిత్‌షా రాక 2లో

రాహుల్‌ను ప్రధానిగా చూడాలని పాక్ తహతహ: ప్రధాని మోడీ 3లో


# సిద్దిపేట శనిని తరిమేస్తా

## పంద్రాగస్టులోగా రైతులకు రూ.2 లక్షల రుణ మాఫీ చేసి చూపిస్తా

## హరీష్! రాజీనామా సిద్ధం చేసుకో..

## పదేళ్లలో ప్రధాని ఇచ్చిందేముంది?

## సిద్దిపేట కార్నర్ సమావేశంలో సిఎం రేవంత్


గురువారం సిద్దిపేట కార్నర్ సమావేశంలో మాట్లాడుతున్న సిఎం రేవంత్‌రెడ్డి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** సిద్దిపేట గడ్డ నుంచి శ్రీ కొమురవెల్లి మల్లన్న సాక్షిగా చెబుతున్న అగస్టు 15లోగా రైతులకు రూ.2 లక్షల రుణ మాఫీ చేసి తీరుతా..రుణ మాఫీ చేసి ఇదే సిద్దిపేటలో లక్ష మంది రైతులతో సమావేశం నిర్వహిస్తానని సిఎం ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో అంబేద్కర్ సర్కిల్ వద్ద పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా గురువారం ఏర్పాటు చేసిన భారీ కార్నర్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అగస్టు 15 లోగా రైతులకు రూ.2 లక్షల రుణ మాఫీ చేస్తా.. మాజీ మంత్రి హరీష్‌రావు రాసిపెట్టుకో నీ రాజీనామాపత్రం అని సవాల్ విసిరారు. రుణ మాఫీ చేసి సిద్దిపేటకు పట్టిన శనిని పాతాల లోకానికి తొక్కే బాధ్యత నాది అన్నారు.రుణ మాఫీ చేసి రైతులను రుణాల నుంచి విముక్తి కలిగిస్తానని స్పష్టంచేశారు. హరీష్‌రావునీ రాజీనామా సిద్ధం చేసుకో నీలెక్క పత్రం తెల్చుతానని వివరించారు. అగస్టు 15 తర్వాత ఈ ప్రాంతానికి పట్టిన శని పోతుందని..రుణ మాఫీ చేసి ఈ ప్రాంతానికి కొత్త ఎమ్మెల్యేకు జీవం పోస్తానని తెలిపారు. పగటి పూట బిజెపి, బిఆర్ఎస్ వేర్వేరుగా ఉంటాయని రాత్రిపూట ఒక్కటేనని పేర్కొన్నారు. సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమవుతుందన్నారు. అనాడు మెదక్ >>2



## ఇద్దరు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలకు

# హైకోర్టు షాక్

## మల్లారెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఎన్నికను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై హైకోర్టు నోటీసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే2:** ఇద్దరు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలకు రాష్ట్ర హైకోర్టు ఉన్నత న్యాయస్థానం షాక్ ఇచ్చింది. మేడ్చల్,జనగాం నియోజకవర్గాల ఎమ్మెల్యేలు చామకూర మల్లారెడ్డి,పల్లా రాజేశ్వర్‌రెడ్డిలకు హైకోర్టు నోటీసులు ఇచ్చింది. వారి ఎన్నికను సవాలు చేస్తూ దాఖలైన వేర్వేరు పిటీషన్లలో హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఎన్నికల నామినేషన్ సందర్భంగా తప్పుడు వివరాలతో అఫిడవిట్ సమర్పించిన మల్లారెడ్డి ఎన్నికను రద్దు చేయాలని కోరుతూ కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ పిటీషన్ వేశారు. దీనిపై జస్టిస్ జె.శ్రీనివాస్‌రావు విచారణ చేపట్టగా, పిటీషనర్ తరఫు న్యాయవాది సిద్దార్ధ్ పోగుల వాదనలు వినిపించారు. రిటర్నింగ్ అధికారికి మల్లారెడ్డి తప్పుడు అఫిడవిట్ సమర్పించారని తెలిపారు. సూరారం గ్రామంలో కొంత భూమి ఉందని అఫిడవిట్‌లో పేర్కొన్నారని, రికార్డుల ప్రకారం అది ప్రభుత్వ భూమి లాగా ఉందన్నారు.మల్లారెడ్డి హిందూ అవిభాజ్య కుటుంబ పెద్దగా ఉన్నట్లు చెప్పారని తెలిపారు. బ్యాంకు ఖాతాలు లేవని అఫిడవిట్‌లో >>2

## బిజెపి ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి వినతిపై నిర్ణయం తీసుకోండి: ఇసికి హైకోర్టు సూచన 7లో

# మోడీలో ఓటమి భయం

## రేవంత్‌ను ఆరెస్టు చేస్తే బిజెపికి పుట్టగతులు ఉండవు: నారాయణ

## ఎర్రజెండా స్ఫూర్తితోనే రాజకీయాలు చేశా: మంత్రి తుమ్మల

## బిజెపితో బిఆర్ఎస్ పొత్తు ప్రత్యక్షమే: మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

## ఉద్యమ ఖిల్లాలో కూటిమికి ఎదురులేదు: ఎమ్మెల్యే కూనంనేని


ఖమ్మంలో జరిగిన సిపిఐ సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి తుమ్మల. చిత్రంలో మంత్రి పొంగులేటి, నారాయణ తదితరులు

**ఖమ్మం, ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:** ప్రధాని మోడీ మాటల్లో ఓటమి భయం కనిపిస్తుందని సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ అన్నారు. అందుకే ఆయన కొన్ని సందర్భాల్లో దిగజారి మాట్లాడుతున్నారని, బీజేపి వ్యతిరేక పార్టీల ముఖ్యమంత్రులపై చట్టాన్ని ప్రయోగిస్తున్నారని, ఇప్పటికి ఇద్దరు ముఖ్యమంత్రులను జైల్లో పెట్టారని, మూడో ముఖ్యమంత్రికి నోటిసులు ఇచ్చారని అన్నారు. మూడవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని అరెస్టు చేస్తే బీజేపికి పుట్టగతులు ఉండవని ఆయన పేర్కొన్నారు. సిపిఐ ఖమ్మం పార్లమెంటరీ స్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. గురువారం ఆపార్టీ జాతీయ కమిటీ సభ్యులు భాగం హేమంతరావు అధ్యక్షతన జరిగిన సభలో నారాయణతో పాటు రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబ శివరావు కాంగ్రెస్ ఖమ్మం పార్లమెంటు అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డి పాల్గొని ప్రసంగించారు. సమావేశానికి భారీ సంఖ్యలో హాజరైన కార్యకర్తలను ఉద్దేశించి నారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారం ఇస్తే హిందువుల మంగళ సూత్రాలను ముస్లిములకు ఇస్తారంటూ మంగళసూత్రంపై నమ్మకం లేని మోడీ మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు.మతోన్మాద బిజెపి, నిరంకుశ పాలనకు పరాకాష్టగా మారిన టిఆర్ఎస్‌ను ఓడించాలని, కాంగ్రెస్ అభ్యర్థిని అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు.తనకు కుటుంబం లేదంటున్న మోడీ దత్త పుత్రులైన అంబానీ, ఆదానీలతో పాటు 29మంది కార్పొరేట్ శక్తుల కోసమే పాలనసాగిస్తున్నారని ఆరోపించారు. రూ.14లక్షల కోట్ల ఎగవేసిన వీరిని మోడీ ప్రభుత్వం >>2

# ఎమ్మెల్సీ ఉపఎన్నికకు నోటిఫికేషన్

## 9వ తేదీ దాకా నామినేషన్ల స్వీకరణ, 27న పోలింగ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే2:** నల్లగొండ-ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు నోటిఫికేషన్ విడుదలైంది. మొత్తం 12 జిల్లాలతో కూడిన ఈ నియోజకవర్గంలో పోటీ చేయాలనుకునే అభ్యర్థులంతా నల్లగొండ కలెక్టరేట్‌లోనే తమ నామినేషన్లను సమర్పించాల్సి ఉంది. నేడు నోటిఫికేషన్ విడుదల కావడంతో గురువారం నుంచే నామినేషన్లు స్వీకరించనున్నారు. నల్లగొండ కలెక్టర్ హరిచందన ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా వ్యవహరిస్తున్నారు. నామినేషన్‌ను దాఖలుచేసే అభ్యర్థులు సెలవు దినాలు మినహా, మిగతా అన్ని ప్రభుత్వ పని దినాల్లో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చు. ఈనెల 9 వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. ఈనెల 10న నామినేషన్ల పరిశీలన, 13న నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం ఉంది. ఈనెల 27న పోలింగ్,జూన్ 5న ఓట్ల లెక్కింపు జరగనుంది. అదే రోజు ఫలితాలు ప్రకటించనున్నారు. ఈ నియోజకవర్గం పరిధిలో 4,61,806 మంది పట్టభద్రులు ఓటర్లుగా నమోదయ్యారు. ఈ నియోజకవర్గం నుంచి గతంలో ఎమ్మెల్సీగా ఎన్నికైన డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జనగామ ఎమ్మెల్యేగా గెలుపొందడంతో ఇక్కడ ఉప ఎన్నిక అనివార్యమైంది. అధికార కాంగ్రెస్ తమ పార్టీ అభ్యర్థిగా తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్‌కుమార్‌ను ప్రకటించింది. బిఆర్ఎస్,బిజెపిలో అభ్యర్థుల వేటలో నిమగ్నమయ్యాయి. 2021 మార్చిలో పల్లా రాజేశ్వర్‌రెడ్డి నల్లగొండ-ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల స్థానానికి ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. 2027 మార్చి వరకు ఆయన పదవీకాలం >>2



## 5 నుంచి కాంగ్రెస్ అగ్రనేతల ప్రచారం

### రాహుల్ 5, 9.. ప్రియాంక 6,7 తేదీల్లో విస్తృత పర్యటన

**హైదరాబాద్, మే2, ప్రభాతవార్త:** కాంగ్రెస్ అగ్రనేతల ప్రచారం ఆదివారంనుంచి మళ్ళీ మొదలు కానుంది. రాహుల్‌గాంధీ ఆదివారం నిర్మల్ గద్వాల్ ఎన్నికల ప్రచారసభలలో పాల్గొనబోతున్నారు. మలివిడత ఈనెల 9న కరీంనగర్, సరూర్‌నగర్‌లో కూడా ఆయన ప్రచారం చేయనున్నారు. ప్రియాంకగాంధీ సోమవారం మంగళవారం తెలంగాణలో ప్రచారం చేస్తారు. సోమవారం ఎల్లారెడ్డి తాండూర్ సికిందరాబాద్ సభల్లో ఆమె పాల్గొంటారు. మే7న నర్సాపూర్ కూకట్‌పల్లిలో ప్రచారం చేయనున్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యయంలో ఏప్రిల్6న, తుక్కుగూడలో 'జనజాతర'పేరుతో బహిరంగసభ నిర్వహించి ఎన్నికల శంఖారావం మ్రోగించారు. ఆనాటి నుంచి టిపిసిసి అధ్యక్షుడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి లోక్‌సభ ఎన్నికల ప్రచారం ఒకే ఒక్కడుగా చేస్తూ ప్రజల్లోకి వెళ్ళుతున్నారు. ఏప్రిల్14న ఏఐసిసి ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ హైదరాబాద్‌కు వచ్చి ఎన్నికల వ్యూహంపై దిశను నిర్దేశించారు.తెలంగాణలో భారతీయ జనతాపార్టీ పెద్దఎత్తున ప్రచారం ప్రారంభిచింది. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ మల్కాజ్‌గిరిలో రోడ్‌షో నిర్వహించారు.సంగారెడ్డి >>2

# బిజెపి కనుసన్నల్లో నడుస్తున్న ఇసి

## మోడీ, రేవంత్‌లకు నోటీసుల్లేవు... కెసిఆర్ గొంతు నొక్కారు

## రాజ్యాంగాన్ని అపహాస్యం చేసేలా ఇసి తీరు: కెటిఆర్



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే2:** కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వ కనుసన్నల్లో కేంద్ర ఎన్నికల సంఘం నడుస్తోందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఆరోపించారు. మత విద్వేషాలు రెచ్చగొట్టేలా మాట్లాడుతున్న మోడీకి,అమిత్‌షాకు నోటీసులు జారీ చేయరు... కానీ ఆవేదనతో మాట్లాడిన కెసిఆర్‌కు మాత్రం నోటీసులు జారీ చేసి, 48 గంటల పాటు ప్రచారంపై నిషేధం విధించారని కెటిఆర్ తెలిపారు. గురువారం సాయంత్రం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్‌పై 48 గంటల పాటు ఈసీ నిషేధం విధించింది. ఇవాళ రాష్ట్రంలో దేశంలో ఉన్న పరిస్థితులు చూస్తుంటే ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం, వారు తీసుకున్న నిర్ణయాలు దానికి అనుగుణంగా జరిగిన నియామకాలు,స్వయం ప్రతిపత్తి సంస్థలను తమ గుప్పిట్లో పెట్టుకుని ఆటాడిస్తున్నట్లు స్పష్టమవుతోందని పేర్కొన్నారు. చివరకు >>2

# కెసిఆర్ ప్రచారం రీ షెడ్యూల్

## నేటి రాత్రి 8 గంటల నుంచి తిరిగి పర్యటన



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే2:** బిఆర్ఎస్ అధినేత,మాజీ సిఎం కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఎన్నికల ప్రచారాన్ని ఎన్నికల కమిషన్ 48 గంటల పాటు నిషేధించిన విషయం తెలిసిందే. అయితే ఈసీ విధించిన గడువు మూడో తేదీ సాయంత్రం 8 గంటలకు ముగుస్తుంది. ఈ క్రమంలో అదే రోజు సాయంత్రం 8 గంటల తర్వాత నుంచి కెసిఆర్ బస్సు యాత్రలు,రోడ్డు షోల షెడ్యూల్‌లు గతంలో ప్రకటించిన విధంగానే యథావిధిగా కొనసాగనున్నాయి. కెసిఆర్ బస్సు యాత్రలు, రోడ్డు షోలు వివరాలను పార్టీ విడుదల చేసింది. 3వ తేదీన సాయంత్రం 8 గంటల తర్వాత రామగుండంలో రోడ్ షో, 4వ >>2






అయోధ్యలోని బాలరాముని దర్శించుకున్న రాష్ట్రపతి ముర్ము

# మోడీలో ఓటమి భయం

>> కాపాడుతుందని, అవినీతి చేయను అంటున్న మోడీ దత్తపుత్రులంతా అవినీతిపరులేనని ఇందులో ఆరుగురు మోడీ పేరు ఉన్నవారు ఉన్నారని పేర్కొన్నారు. ఇది ఇలా ఉంటే 29మంది డబ్బు ఎగవేతదారుల్లో 25మంది గుజరాతీయులేనని ఆయన పేర్కొన్నారు. అప్పులు ఎగ్గొట్టిన ఇంతమందిలో ఒక్క ముస్లిం అయినా ఉన్నారా అని ఆయన ప్రశ్నించారు. మోడీ తీరును ప్రగతిశీల కాముకులు, మాజీ న్యాయమూర్తులు, ఉన్నతాధికారులు తప్పుబడుతున్నారని మోడీ కోరుతున్న 400సీట్లు ఇస్తే రాజ్యాంగంలో మార్పులు జరుగుతాయని అన్నారు. ప్రజాస్వామ్యం ఉండదన్నారు. కుటుంబాన్ని మోసం చేసినవాడు దేశాన్ని మోసం చేస్తాడని ఆయన తెలిపారు.తమకు ఇష్టమైన వారు ఏ తప్పు చేసిన బిజెపి మాట్లాడదని, జగన్ లక్షల కోట్లు దోచుకుని పదేళ్లుగా బెయిల్‌పై ఉన్న బీజేపీకి దత్తపుత్రుడని కాబట్టి పట్టించుకోవడం లేదన్నారు. నామ నాగేశ్వరరావు అమాయకుడని కేసీఆర్ మాయలో పడ్డారని నారాయణ తెలిపారు. కేసీఆర్ మాటలు ఇప్పుడు జనం నమ్మే పరిస్థితిలో లేరన్నారు.మోడీ ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చకుండా భక్తిపేరు, మతంపేరు చెబుతున్నారని అన్నారు.యేటా రెండు కోట్ల చొప్పున 20కోట్ల ఉద్యోగాలు కల్పించాల్సిన బీజేపీ ఆ పనిచేయలేదని ఆర్థిక మంత్రి ప్రకటన ప్రకారం 1.75కోట్ల ఉద్యోగాలకు అవకాశం కల్పించారన్నారు. కానీ అందులో వాస్తవం లేదన్నారు. సామాన్యులు వినియోగించే చెప్పులపైన పన్నును ఐదు నుంచి 18శాతం పెంచిన బీజేపీ కార్పొరేట్ పన్నును మాత్రం 33 నుంచి 27శాతానికి తగ్గించిందన్నారు. బీఆర్ఎస్ ఈ ఊగిసలాటను బిజెపిని భయాందోళన అని ఒక్క ఓటుతో రెండు పార్టీలకు బుద్దిచెప్పాలని నారాయణ పిలుపునిచ్చారు.

**ఎర్రజెండాలో నాకు స్ఫూర్తి: మంత్రి తుమ్మల**

ఎర్ర జెండా స్ఫూర్తితోనే రాజకీయాలు ప్రారంభించానని ఆ స్ఫూర్తితోనే బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్నానని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.సదస్సులో ఆయన మాట్లాడుతూ సిపిఐ,సిపిఎంతో నాది సుదీర్ఘ రాజకీయ ప్రయాణమని జాతీయ రాజకీయాల దృష్ట్యా అప్పుడప్పుడు కాస్త దూరమైనా, కమ్యూనిస్టులతో చెలిమి మాత్రం కొనసాగుతుందని తుమ్మల తెలిపారు. ఖమ్మంజిల్లాలో ఎర్రజెండా రెపరెపల వెనుక అనేక మంది త్యాగాలు ఉన్నాయని బడుగు,బలహీన వర్గాల కోసం అసువులు అర్పిన కమ్యూనిస్టులు సేవ చేశారన్నారు. అలాంటి నేతల సేవతో పేదల గుండెల్లో ఎర్రజెండా నిలిచిపోయిందని కమ్యూనిస్టులు కలిసి ఉన్నా లేకున్నా జిల్లా అభివృద్ధిని మాత్రం ఆపలేదన్నారు. ఇండ్లు,ఇండ్ల స్థలాలు, మంచినీరు కోసమే ఎర్రజెండా పోరాటం చేసిందని ఇప్పుడు బాధ్యతను తాను తీసుకుని పేదలకోసం ఈ అధికారాన్ని వినియోగిస్తామన్నారు. ఇండియా కూటమిలో సిపిఐ, సిపిఎంలు కలిసి పని చేస్తున్నాయని ఖమ్మం జిల్లాలో కూటమి ఘన విజయం సాధిస్తుందని అన్నారు.

**పొత్తు పరోక్షం కాదు ప్రత్యక్షమే - మంత్రి పొంగులేటి**

బిజెపితో బీఆర్ఎస్ పొత్తు పరోక్షం కాదు ప్రత్యక్షమేనని రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. కెసిఆర్ మాటలు దీనిని రుజువు చేస్తున్నాయని కేంద్రంలో నామ మంత్రి అవుతారంటే బిజెపితో పొత్తు లేకుండా ఎలా సాధ్యమని పొంగులేటి ప్రశ్నించారు. సిపిఐ పార్లమెంటు స్థాయి సదస్సులో ఆయన మాట్లాడుతూ మార్పు కోసం శాసనసభ ఎన్నికల్లో సిపిఐ,కాంగ్రెస్ కలిసి పనిచేసి రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యాన్ని తెచ్చుకున్నామని అదే రీతిలో కేంద్రంలో ఇందిరమ్మ రాజ్యం కోసం మరోమారు కలిసి పనిచేయాలని ఆయన పిలుపు చేశారు. కాంగ్రెస్ సెక్యులర్ పార్టీ అని కమ్యూనిస్టులు ఏం కోరుకుంటున్నారో కాంగ్రెస్ అధికారం వస్తే అదే చేస్తుందని పొంగులేటి తెలిపారు.దేశ భవిష్యత్తును విభజించి తాకట్టుపెడుతున్న బీజేపీ రామున్ని రాజకీయాల్లోకి తీసుకువచ్చిందని మనకు అక్షింతలు ఇచ్చి అధికారాన్ని కొట్టేయాలని ప్రయత్నిస్తుందని పొంగులేటి తెలిపారు. బీజేపీని ఓడించకపోతే దేశానికి ప్రమాదమన్నారు.ఇక 2019లో సొంతగా పదవారు అంటూ కేసీఆర్ ప్రచారానికి తెలంగాణ ప్రజలు కర్రుకాచి వాతపెట్టారని ఇప్పుడు మరోసారి వాతలు తప్పవన్నారు. రూ.1.50లక్షల కోట్లు దోచుకుని దాని నుంచి బయటపడేందుకు రాత్రికిరాత్రి చర్యలు జరుపుతున్నారని బిఆర్‌ఎస్‌ను పొంగులేటి విమర్శించారు. అక్రమాలు బయటపడుతున్నాయని విద్యుత్‌శాఖ, నీటిపారుదల,ధరణి ద్వారా దోచుకున్న సొమ్ము బయటపడక తప్పదన్నారు. తెలంగాణలో 17కు 17 స్థానాలు సెక్యులర్ కూటమి గెలుస్తుందని బిఆర్ఎస్, బిజెపిలను చిత్తుచిత్తుగా ఓడించాలన్నారు.

**ఉద్యమ ఖిల్లాలో కూటమికి ఎదురులేదు: కూనంనేని**

ఉద్యమ ఖిల్లాలో ఇండియా కూటమికి ఎదురులేదని అపూర్వ విజయాన్ని సొంతం చేసుకుంటుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. జాతీయ రాజకీయాల దృష్ట్యా కాంగ్రెస్‌ను బలపరుస్తున్నామని దేశం కోసం కమ్యూనిస్టులు అనేక త్యాగాలు చేశారని ఈ పొత్తు కూడా త్యాగం లాంటిదేనన్నారు.దేశ ప్రయోజనాల దృష్ట్యా బీజేపీని ఓడించేందుకు కూటమి అభ్యర్థులను గెలిపించాలన్నారు. కమ్యూనిస్టులకు మోసం,దగా తెలియదని కూనంనేని తెలిపారు. మోడీ ఏ ప్రధాని మంత్రి మాట్లాడని విధంగా నికృష్టంగా మాట్లాడుతున్నారని ఆయనకు రాజ్యాంగంపై గౌరవం లేదన్నారు. హిందువుల మధ్య కూడా ఘర్షణలు జరిగిన చరిత్రలు ఉన్నాయి కానీ స్వాతంత్ర్య అనంతరం హిందు, ముస్లిం మధ్య ఘర్షణ జరగలేదని ఆయన తెలిపారు.

కాంగ్రెస్ అభ్యర్థి మాట్లాడుతూ నేను పక్కా లోకల్ అని మా నాన్నది చేగొమ్మ గ్రామమని నేను ఖమ్మంలో నామ నాగేశ్వరరావు ఇంటి పక్కనే ఉంటానని మా అత్తగారిది పిండిప్రోలు అని ఆయన తెలిపారు.బీజేపికి ఓటు వేస్తే రూ.65 పెట్రోలు రూ.110, రూ.400 గ్యాస్ రూ.1100కు పెరిగిందన్నారు. రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్న బీజేపీ ఇప్పుడు రాముని నినాదాన్ని అందుకున్నారు. సెక్యులర్ శక్తులను బలపర్చి తనకు ఓటువేసి గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్‌పాషా, రాష్ట్ర నాయకులు మహ్మద్ మౌలానా, దండి సురేష్, జమ్ముల జితేంద్రరెడ్డి, యర్రాబాబు, ఏపూరి లతాదేవి, కొండపర్తి గోవిందరావు, సిద్దినేని కర్ణకుమార్, ముత్యాల విశ్వనాథం, నరాటి ప్రసాద్, సలీం తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట శనిని తరిమేస్తా

>> పార్లమెంటు నుంచి స్వర్గీయ ఇందిరాగాంధీ ప్రాతినిత్యం వహించి దేశానికి ప్రధాని అయి ఎన్నో పరిశ్రమలు తీసుకువచ్చారని తెలిపారు.10 యేండ్ల కాలంలో ప్రధాని మోడీ తెలంగాణకు ఒక్క పరిశ్రమ ఇవ్వలేదని ఇచ్చింది గాడిద గుడ్డు తప్ప ఏమిలేదన్నారు.45 యేండ్ల నుంచి సిద్దిపేటకు మామ, అల్లుడు శనిలాగా దాపురించారని తెలిపారు. మెదక్ పార్లమెంటు నుంచి బిసి ముదిరాజ్ పేద బిడ్డ నీలం మధును గెలిపించాలని పిలుపునిస్తూ మధు గెలువగానే రాష్ట్ర మంత్రి వర్గంలో ముదిరాజ్‌లకు చోటు కల్పిస్తామన్నారు. కాంగ్రెస్ పాలనలోనే బీసీలకు మంత్రి పదవులు వచ్చాయని..16 కార్పోరేషన్లకు చైర్మన్లను నియమించామని తెలిపారు. మధు గెలువగానే ముదిరాజ్‌లను బీసీ డీ నుంచి బీసీ ఏ లోకి మారుస్తామని తెలిపారు. సిద్దిపేట ప్రజల పౌరుషం చూస్తుంటే నీలం మధు గెలుస్తాడన్న సంపూర్ణ విశ్వాసం తనలో కలిగిందన్నారు. సిద్దిపేటకు పట్టిన పీడ, పీడ మామ అల్లులని..మామ స్వాతిముత్యం అల్లుడు హరీష్‌రావు ఆణిముత్యమని ఎద్దేవ చేశారు. మెదక్ బీఆర్ఎస్ పార్లమెంటు అభ్యర్థి వెంకట్రామ్‌రెడ్డి ప్రాజెక్టుల పేరుతో రైతుల భూములు గుంజుకొని పోలీసు లాఠీలతో కొట్టించి బేడీలు వేయించారని తెలిపారు. కాసీం రజ్వీలా వెంకట్రామ్‌రెడ్డి వ్యవహరించారని మండిపడ్డారు. భూములు నష్టపరిహారం అడిగితే జైల్లో పెట్టించారని పేర్కొన్నారు. ఈ సన్నాసులు..దద్దమ్మలు..సోయిలేని వాళ్లకు మెదక్ నుంచి అభ్యర్థులు దొరకలేదాని ప్రశ్నించారు. దుబ్బాక దొర బీజేపీ అభ్యర్థి ప్రజలకు చేసేందేమిలేదన్నారు. ఈ ప్రాంతం అంతా దొరల కోసమేనా అని ప్రశ్నించారు. సిద్దిపేట గడ్డ మీద మూడు రంగుల జెండా ఎగరకపోతే ఈ ప్రాంతం దొరల పాలనలో చిక్కుకుపోతుందన్నారు. దొరల గడీలు బద్దలు కొట్టాలంటే కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధును లక్ష మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. దేవాదాయ, అటవీశాఖ మంత్రి కొండా సురేఖ, టిజెఎస్ అధ్యక్షులు కొదండరామ్, ఎంపి అభ్యర్థి నీలం మధు, నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ తదితరులు మాట్లాడారు. సమావేశంలో ఎమ్మెల్యే రోహిత్‌రావు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు,నాయకులు నిర్మల జగ్గారెడ్డి, నర్సారెడ్డి, అద్దెంకి దయాకర్, మదన్‌రెడ్డి, దరిపల్లి చంద్రం, ఎం.డి.ఇమామ్(అత్తు), గూడూరి శ్రీనివాస్, తాడూరి శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# 5న మళ్లీ అమిత్‌షా రాక

## ఆదిలాబాద్, నిజామాబాద్, మల్కాజిగిరిలో పర్యటన

**హైదరాబాద్, మే 2 ప్రభాతవార్త:** కేంద్ర హోంమంత్రి అమిత్ షా తెలంగాణలో మరోసారి పర్యటించనున్నారు. ఇప్పటికే పలు సార్లు పర్యటించి బహిరంగ సభలు, రోడ్‌షోలలో పాల్గొన్నారు. బుధవారం హైదరాబాద్ రోడ్ షోలో పాల్గొన్న సంగతి తెలిసిందే. మరోసారి ఈనెల 5వ తేదిన మరోసారి పర్యటించనున్నారు. మూడు నియోజకవర్గాలలో పర్యటనలు ఖరారు అయ్యాయి. ఆదిలాబాద్, నిజామాబాద్, మల్కాజిరిగి పార్లమెంటు నియోజకవర్గాల పరిధిలో పర్యటించనున్నారు. ఉదయం 11.30గంటలకు ఆదిలాబాద్ పార్లమెంటు నియోజకవర్గం సిర్పూర్ కాగజ్‌నగర్‌లో బహిరంగ సభ, మధ్యాహ్న 1.30గంటలకు నిజామాబాదులో జరిగే బహిరంగ సభలో ప్రసంగిస్తారు. అనంతరం సాయంత్రం 4గంటలకు మల్కాజిగిరి పార్లమెంటు పరిధిలో జరగనున్న బహిరంగ సభలో లోకసభ ఎన్నికల ప్రచారంలో అమిత్ షా పాల్గొని ప్రసంగించనున్నారు.

అదేవిధంగా ఈనెల 6వ తేదిన జాతీయ అధ్యక్షులు జగత్ ప్రకాష్‌నడ్డా ఉదయం 11గంటలకు పెద్దపల్లిలో, మధ్యాహ్నం 1గంటలకు భువనగిరిలో 3.30గంటలకు నల్గొండలో జరగనున్న బహిరంగ సభలో ముఖ్యఅతిథిగా హాజరై ప్రచారంలో పాల్గొని ప్రసంగించనున్నారు.

**SINGAM KUIL VIOLET THURSDAY**
DrawDate on:02/05/24

DAY - SINGAM SERIES Dr No:237
1st Prize Rs.100000/- 819634
2nd Prize Rs.7000/- 86148
3rd Prize Rs.3500/-
11441 19577 36272 41990 54354
58113 67121 86287 88339 92381
4th Prize Rs.200/-
0110 0120 1450 2062 2650 3403 4157
4465 5761 7734
5th Prize Rs.100/-
1920 3540 4726 4886 6594 7146 8112
8832 9100 9298
6th Prize Rs.50/-
0027 1050 2607 4142 5376 7091 9035
0034 1143 2684 4211 5502 7230 9187
0043 1301 2905 4277 5867 7274 9226
0069 1343 2987 4327 6310 7277 9237
0127 1470 3128 4359 6529 7396 9335
0133 1841 3241 4413 6532 7404 9589
0319 1878 3321 4502 6535 7484 9738
0379 1992 3622 4551 6711 7603 9861
0474 2077 3627 4593 6797 7826 9894
0508 2131 3720 4650 6813 8115 9964
0545 2146 3760 4730 6819 8525
0645 2184 3939 4771 6855 8567
0849 2186 3968 5077 6888 8603
0886 2214 4019 5271 6938 8808
1004 2277 4022 5328 7011 8951

DAY - KUIL SERIES Dr No:237
1st Prize Rs.100000/- 128382
2nd Prize Rs.7000/- 59918
3rd Prize Rs.3500/-
11249 16629 27922 28279 58515
60809 70053 75222 81809 93956
4th Prize Rs.200/-
2926 2982 3465 5608 5680 5856 6078
8544 8854 9014
5th Prize Rs.100/-
2968 3320 3407 5389 6662 7073 7348
7978 8808 9607
6th Prize Rs.50/-
0231 1901 3184 5526 6820 7549 8706
0430 1942 3291 5568 6856 7608 8714
0475 1954 3329 5575 6891 7799 9244
0794 2061 3402 5580 6995 7811 9566
0831 2355 3413 5733 7023 7823 9676
1086 2377 3481 5814 7112 7909 9707
1105 2392 3678 5861 7127 7974 9823
1190 2422 3984 5898 7133 8031 9886
1226 2585 4278 6147 7263 8179 9906
1231 2627 4302 6169 7289 8272 9920
1616 2791 4340 6280 7396 8358
1633 2807 4437 6331 7405 8377
1644 2885 5125 6549 7443 8532
1764 3044 5314 6635 7459 8618
1897 3047 5350 6663 7539 8628

**ROSA DEAR PLATINUM THURSDAY**
DrawDate on:02/05/24

DAY - ROSA SERIES Dr No:237
1st Prize Rs.100000/- 365691
2nd Prize Rs.7000/- 56010
3rd Prize Rs.3500/-
03021 03462 06768 25761 28961
39982 43808 49289 71655 92696
4th Prize Rs.200/-
3613 5008 5121 5504 6528 8131 8749
8822 9699 9758
5th Prize Rs.100/-
0703 2739 3132 4764 5005 5105 6378
7613 8593 8936
6th Prize Rs.50/-
0025 1654 3502 4579 5665 7085 8925
0094 1676 3510 4710 5951 7151 8965
0193 1896 3596 4756 5979 7255 9129
0261 1928 3606 4817 6074 7438 9274
0397 2134 3694 4826 6076 7564 9340
0399 2305 3890 4880 6081 7746 9474
0489 2313 4155 4910 6293 7917 9652
0628 2496 4165 4973 6333 8193 9691
0649 2505 4186 5068 6447 8329 9778
0652 2824 4289 5187 6517 8336 9921
0848 3058 4354 5282 6634 8496
1146 3067 4380 5344 6684 8506
1308 3160 4406 5413 6819 8685
1348 3195 4513 5476 7014 8780
1621 3501 4560 5494 7050 8811

DAY - DEAR SERIES Dr No:237
1st Prize Rs.100000/- 941856
2nd Prize Rs.7000/- 18653
3rd Prize Rs.3500/-
05081 32296 40693 52782 57623
82799 88705 90544 97928 98723
4th Prize Rs.200/-
0268 1246 2725 5484 5626 5747 5767
6677 8388 8595
5th Prize Rs.100/-
0336 1200 1213 2240 4288 4579 7934
7989 8864 8874
6th Prize Rs.50/-
0071 1369 3027 4667 6616 7799 9109
0135 1371 3097 4684 6636 8091 9207
0518 1759 3139 4740 6802 8102 9315
0591 1796 3144 5045 6896 8192 9328
0653 1854 3165 5285 6966 8287 9392
0662 1903 3200 5360 7001 8289 9451
0719 2020 3347 5403 7196 8317 9528
0970 2331 3366 5527 7298 8392 9649
1002 2372 3551 5599 7316 8394 9759
1037 2621 3654 5803 7324 8407 9887
1054 2647 4015 5967 7355 8505
1098 2654 4036 6075 7402 8774
1216 2674 4102 6274 7450 8939
1265 2712 4451 6446 7550 9018
1295 2949 4636 6612 7680 9063

**THANGAM VAIRAM GAME THURSDAY**
DrawDate on:02/05/24

DAY - THANGAM SERIES Dr No:237
1st Prize Rs.100000/- 244445
2nd Prize Rs.7000/- 74786
3rd Prize Rs.3500/-
00014 01195 04748 10806 15588
17231 79721 81623 89092 91772
4th Prize Rs.200/-
0084 0307 1948 2135 3108 3985 4231
5282 8932 9621
5th Prize Rs.100/-
0132 1186 4023 4297 5670 7576 8299
8620 9446 9545
6th Prize Rs.50/-
0009 1876 2871 4149 5276 8047 9051
0081 1910 2910 4311 5360 8149 9244
0172 1914 2998 4320 5435 8321 9254
0386 2081 3001 4374 5438 8502 9299
0504 2100 3036 4511 5518 8515 9494
0525 2165 3078 4608 6314 8528 9499
0688 2253 3144 4609 6383 8576 9605
1048 2322 3329 4646 6396 8697 9730
1145 2362 3407 4716 6542 8771 9883
1421 2386 3446 4732 6655 8789 9961
1443 2565 3451 4737 7055 8805
1659 2727 3467 4757 7068 8836
1739 2754 3553 4821 7306 8893
1746 2788 3947 5040 7783 8898
1810 2865 3969 5085 7825 8910

DAY - VAIRAM SERIES Dr No:96
1st Prize Rs.50000/- 795908
2nd Prize Rs.7000/- 85211
3rd Prize Rs.3500/-
08533 08741 28279 39455 42343
55171 61554 61723 73696 87009
4th Prize Rs.200/-
0156 3092 3226 6286 7069 7807 9252
9316 9738 9987
5th Prize Rs.100/-
0935 1997 4956 6171 6525 6826 7552
8467 9210 9271
6th Prize Rs.50/-
0014 1500 3383 5007 6193 7354 9244
0055 1744 3426 5045 6267 7384 9293
0090 1950 3533 5201 6401 7507 9341
0136 2253 3541 5301 6440 7609 9383
0217 2257 3872 5333 6618 7713 9387
0396 2388 3914 5510 6621 7835 9461
0534 2610 3930 5520 6707 7960 9580
0725 2762 4005 5612 6740 8209 9745
0865 2952 4197 5649 6780 8428 9901
0979 3010 4267 5674 6855 8653 9930
1023 3064 4307 5716 6992 8701
1069 3077 4340 5775 7041 8929
1109 3141 4754 5969 7124 9068
1322 3163 4917 6075 7227 9168
1380 3275 4942 6189 7272 9191

**NALLANERAM MANI GAME THURSDAY**
DrawDate on:02/05/24

DAY - NALLANERAM SERIES Dr No:237
1st Prize Rs.50000/- 522978
2nd Prize Rs.7000/- 50425
3rd Prize Rs.3500/-
02890 04360 05296 17867 34125
48377 52810 60715 66922 80546
4th Prize Rs.200/-
0281 0505 3806 3820 7532 8312 8826
9072 9514 9628
5th Prize Rs.100/-
4155 4341 4715 4822 6857 6970 7667
7822 9931 9955
6th Prize Rs.50/-
0022 1814 3199 4518 5896 6939 9012
0048 1961 3200 4675 6162 7293 9081
0172 2120 3230 4683 6214 7306 9131
0178 2153 3498 4689 6254 7474 9148
0491 2275 3501 4696 6289 7550 9237
0868 2419 3603 4794 6331 7768 9599
1170 2680 3699 4824 6354 7845 9606
1331 2689 3710 4922 6370 8112 9625
1374 2792 3756 5249 6375 8252 9637
1383 2794 3984 5307 6673 8414 9903
1454 2814 4013 5514 6697 8463
1659 2868 4329 5547 6732 8605
1726 2947 4418 5583 6847 8694
1774 3003 4462 5606 6851 8747
1812 3109 4493 5816 6902 8824

DAY - MANI SERIES Dr No:96
1st Prize Rs.50000/- 449133
2nd Prize Rs.7000/- 83322
3rd Prize Rs.3500/-
06620 10015 12922 37527 39691
53332 58452 59384 82852 91638
4th Prize Rs.200/-
0484 2032 2478 3942 4361 5603 5904
6410 7986 9355
5th Prize Rs.100/-
1061 1492 5710 6382 7500 8175 8679
9148 9612 9816
6th Prize Rs.50/-
0225 2104 3295 5315 7070 7973 9309
0227 2130 3733 5442 7109 8168 9414
0245 2132 3761 5487 7190 8200 9450
0264 2229 4014 5502 7295 8276 9462
0272 2356 4040 5551 7321 8319 9490
0367 2464 4084 5742 7460 8335 9553
0467 2574 4251 5747 7542 8364 9576
0522 2659 4257 6015 7598 8368 9605
0604 2755 4395 6125 7676 8517 9946
0814 2847 4509 6130 7796 8617 9975
0933 2862 4691 6543 7800 8740
1504 2891 4767 6602 7828 8754
1897 2988 4976 6833 7914 8830
1907 3111 5051 7034 7943 8912
2102 3190 5272 7050 7964 9246

**KUMARAN VISHNU FIRE THURSDAY**
DrawDate on:02/05/24

DAY - KUMARAN SERIES Dr No:237
1st Prize Rs.50000/- 174819
2nd Prize Rs.7000/- 74590
3rd Prize Rs.3500/-
02608 26221 28915 31836 37702
58372 88797 89066 92063 94841
4th Prize Rs.200/-
0528 0654 0988 1192 2572 7132 8272
8717 8872 9701
5th Prize Rs.100/-
1743 2539 3130 3589 4148 4162 4791
4886 7078 9841
6th Prize Rs.50/-
0003 1596 3264 4983 6625 7708 9278
0248 1794 3270 5080 6700 7754 9290
0431 1876 3274 5242 6785 7784 9551
0488 2048 3324 5419 6844 7870 9630
0579 2088 3547 5448 6970 7920 9654
0693 2228 3654 5653 7122 8216 9668
0723 2248 3672 5766 7178 8226 9758
0916 2401 3773 5984 7278 8233 9762
0920 2414 3875 6086 7381 8331 9872
0952 2449 4063 6147 7389 8405 9912
1071 2630 4203 6429 7403 8719
1298 3020 4233 6457 7485 8790
1299 3043 4271 6520 7530 8832
1385 3175 4319 6588 7642 9198
1404 3225 4384 6613 7670 9245

DAY - VISHNU SERIES Dr No:237
1st Prize Rs.50000/- 964895
2nd Prize Rs.7000/- 47183
3rd Prize Rs.3500/-
07308 09926 20484 53639 53802
58873 66557 80149 89689 97738
4th Prize Rs.200/-
0937 0986 1645 2044 3037 4555 4996
7924 8074 8502
5th Prize Rs.100/-
0057 0211 1203 1488 2664 3671 4532
5151 7867 8701
6th Prize Rs.50/-
0351 1591 2675 3864 5345 6764 9005
0404 1599 2741 4098 5397 6883 9015
0480 1673 2810 4456 5457 7050 9030
0516 1715 2866 4591 5465 7336 9488
0531 1830 2919 4627 5680 7552 9555
0607 1874 3028 4641 5794 7568 9558
0846 1914 3086 4700 5796 7739 9760
1025 1972 3137 4739 5832 7975 9818
1096 2223 3278 4897 5856 8034 9824
1232 2300 3300 5033 5903 8079 9828
1253 2341 3423 5038 5967 8197
1267 2521 3426 5058 6083 8678
1368 2549 3698 5191 6264 8764
1427 2663 3728 5229 6585 8890
1441 2671 3846 5239 6744 8997

**SWARNALAXMI LION SILVER THURSDAY**
DrawDate on:02/05/24

SWARNALAXMI SERIES Dr No:237
1st Prize Rs.50000/- 685973
2nd Prize Rs.7000/- 51324
3rd Prize Rs.3500/-
17684 29688 29947 35670 49567
59234 65524 73356 83102 98506
4th Prize Rs.200/-
0512 1254 1538 2177 3484 3705 4019
4817 4862 9088
5th Prize Rs.100/-
0059 0643 2713 4706 4819 5092 5530
5908 6342 6881
6th Prize Rs.50/-
0046 1272 2874 4154 5612 7120 8592
0160 1530 2880 4271 5702 7169 8612
0278 1582 2986 4369 5987 7372 8675
0324 1701 3006 4435 6008 7375 8923
0407 1807 3058 4442 6162 7454 8997
0477 1861 3163 4455 6234 7525 9214
0588 1903 3402 4612 6255 7587 9435
0615 2088 3552 4902 6354 7676 9543
0693 2312 3566 4921 6368 7801 9800
0944 2335 3580 4986 6382 7836 9817
0948 2344 3717 5042 6453 7947
0976 2366 3849 5048 6562 8189
1088 2431 3889 5135 6610 8277
1220 2593 3961 5512 6891 8294
1247 2819 4000 5601 7109 8398

DAY - LION SERIES Dr No:96
1st Prize Rs.50000/- 173649
2nd Prize Rs.7000/- 18882
3rd Prize Rs.3500/-
13269 28467 33853 44376 56791
64382 71309 78361 82360 93452
4th Prize Rs.200/-
3039 3546 3681 3919 4186 4635 5931
6973 8554 9193
5th Prize Rs.100/-
0825 3308 4902 5847 6760 7951 8750
9155 9894 9984
6th Prize Rs.50/-
0057 1312 2494 4448 6115 8060 9094
0111 1348 2582 4494 6122 8070 9098
0170 1513 2636 4751 6290 8300 9132
0220 1538 2799 4950 6386 8340 9221
0258 1616 2942 5010 6470 8342 9241
0499 1634 3130 5023 6815 8509 9290
0512 1703 3214 5155 6943 8522 9484
0537 1730 3321 5344 6958 8553 9515
0554 1739 3384 5398 7142 8570 9855
0557 1819 3487 5415 7159 8649 9996
1001 1913 3533 5468 7168 8674
1129 1927 3749 5489 7346 8693
1172 1963 4243 5613 7454 8799
1275 2206 4289 5867 7468 8829
1283 2456 4335 5942 7650 8864



బీహార్‌లోని సరన్‌లో గురువారం జరిగిన ఎన్నికల సభలో పాల్గొన్న రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్

# అమిత్‌షా ఫేక్ విడియో కేసులో ఐదుగురు అరెస్టు

## మఫ్టీలో ఢిల్లీ పోలీసుల వేట

**హైదరాబాద్,మే2,ప్రభాతవార్త:** కేంద్రహోం మంత్రి అమిత్‌షా వీడియో మార్ఫింగ్ కేసు సంబంధించి ఐదుగురు నిందితులను గురువారం హైదరాబాద్ సిసిఎస్ పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. మరోవైపు హైదరాబాద్ కేంద్రంగా ఢిల్లీపోలీసులు కూడా నిందితుల కోసం వేటాడుతున్నారు. కేంద్రహోం మంత్రి అమిత్‌షా వీడియో మార్ఫింగ్ కేసులో ఢిల్లీపోలీసులు దర్యాప్తు వేగవంతం చేయడంతో గచ్చిబౌలీ సైబర్‌క్రైం పోలీసులు మన్నెసతీష్, గీత,తస్లీమా,శివ అస్మాలను అదుపులోకితీసుకొని సిసిఎస్‌పోలీసులకు వారిని అప్పగించారు. ప్రసుత్తం ఆ ఐదుగురు నిందితులు సిసిఎస్ పోలీసుల అదుపులో ఉన్నారు. మరోవైపు గాంధీభవన్‌కు ఢిల్లీపోలీసులు నేడుకూడా సందర్శించి మరికొందరికి కూడా నోటీసులు ఇచ్చారు.అయితే వారు గాంధీభవన్‌లో అందుబాటులో లేకపోవడంతో నోటీసులు అక్కడే అంటించిపోయారు. అమిత్‌షా విడియో మార్ఫింగ్ కేసులో ఇప్పటికీ ఏడుగురుని గుర్తించి ఢిల్లీపోలీసులు నోటిసులు జారీచేశారు. అలాగే సెక్షన్ 6 కింద కేసు నమోదు చేశారు. బిజెపి నేత ప్రేమేందర్‌రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు హైదరాబాద్ సైబర్ క్రైమ్‌లో కేస నమోదైంది. 469,505 రెండు సెక్షన్‌ల కిందకేసు నమోదు చేశారు. టిపిసిసి ట్విట్టర్‌ఖాతా ఆధారంగా హైదరాబాద్ సిసిఎస్‌పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.

# ఇద్దరు బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలకు హైకోర్టు షాక్

>> తెలిపారని వివరించారు. బ్యాంకు ఖాతాలు లేకుండా ఆదాయపు పన్ను రిటర్న్ ఎలా దాఖలు చేస్తున్నారో వివరాలు వెల్లడించలేదని కోర్టుకు వివరించారు. మరో పిటీషన్‌లో పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఎన్నికను సవాలు చేస్తూ కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి హైకోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. పిటిషనర్లు సమర్పించిన ఆధారాలపై సంతృప్తి చెందిన న్యాయమూర్తి ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేశారు. జూన్ 16వ తేదీన విచారణకు రావాలని పల్లా రాజేశ్వర్‌రెడ్డిని ఆదేశించారు. ఈ రెండు నియోజకవర్గాల్లోని స్ట్రాంగ్ రూంలో ఉన్న ఈవీఎంలను వచ్చే పార్లమెంట్ ఎన్నికలకు ఉపయోగించుకోవడానికి అవకాశం ఇవ్వాలంటూ ఎన్నికల సంఘం దాఖలు చేసిన మధ్యంతర పిటీషన్లను అనుమతించారు. దీనిపై పిటీషనర్ల తరఫు న్యాయవాదులు అభ్యంతరం వ్యక్తం చేయకపోవడంతో ఈవీఎంలను వినియోగించుకోవడానికి న్యాయమూర్తి అనుమతిచ్చారు.

# బిజెపి కనుసన్నల్లో నడుస్తున్న ఇసి

>> ఎన్నికల కమిషన్ కూడా బిజెపి కనుసన్నల్లో నడుస్తోందని, ఇందులో ఎలాంటి రెండో ఆలోచన, అభిప్రాయం తమకు లేదన్నారు. దేశంలో బిజెపి వాళ్ళు జాతులు,మతాల ఆధారంగా... ప్రధాని,హోం మంత్రి మత వైషమ్యాలు రెచ్చగొట్టేలా మాట్లాడిన,విద్వేషాన్ని రెచ్చగొట్టేలా దారుణమైన వ్యాఖ్యలు చేసినా ప్రత్యర్థ పార్టీలన బిజెపి నాయకులు బండబూతులు తిడుతున్నా.. వాళ్ల బిజెపి 4 ఇండియా అఫిషయల్ ట్విట్టర్ ముస్లింలపై విషం చిమ్ముతూ ప్రచారం చేస్తున్నా ఒక్క చర్యలేదన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ఎలాంటి నోటీసులు జారీ చేయలేదని కెటిఆర్ తెలిపారు. ఇటీవలే మోడీ దారుణంగా మాట్లాడారు. ఈ దేశంలో ముస్లింలే ఎక్కువ పిల్లలు కంటారని, వేరే వారు అధికారంలోకి వస్తే దేశ సంపదను ముస్లింలకు దోచి, పంచి పెడుతారని ఇష్టారీతిన వ్యాఖ్యలు చేస్తే దాదాపు 25వేల మంది పౌరులు ఎన్నికల కమిషన్‌కు ఈమెయిల్ ద్వారా ఫిర్యాదు చేశారని తెలిపారు. కానీ కనీసం మోడీకి నోటీసు కూడా ఇవ్వలేదని, చర్యలు తీసుకోవడం లేదన్నారు. మోడీకి భయపడ్డ ఎన్నికల సంఘం బిజెపి జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాకు నోటీసులు జారీ చేసిందని, మోడీ వ్యాఖ్యలపై నడ్డా జవాబు ఇవ్వాలని తలాతోక లేని నిర్ణయం ఎన్నికల కమిషన్ తీసుకుందని కెటిఆర్ వ్యాఖ్యానించారు. అదే కెసిఆర్ విసయానికి వస్తే ఆగమేఘాల మీద నోటీసులు జారీ చేశారని, నోటీసులు అందిన తర్వాత మా లాయర్లు,నాయకులు స్పందించి లీగల్‌సెల్ ద్వారా జవాబుఇచ్చారన్నారు. కెసిఆర్‌ప్రజల్లోకి వెళ్లకుండా బిజెపి,కాంగ్రెస్ అడ్డుకుంటున్నాయని,ప్రజలుఓటుతోసమాధానం చెప్పాలనికోరుతున్నట్లు తెలిపారు.

## వారం - వర్జ్యం

తేది : 03-05-2024, శుక్రవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయనం,
వసంత ఋతువు, బహుళపక్షం,
దశమి రా.11.25, శతభిష రా.12.05,
వర్జ్యం ఉ.8.29-9.58 వరకు
దు.ఉ.8.22-9.13, మ.12.38-1.29,
శుభసమయం ఉ.6.00-7.00,సా.5.30-6.00
రాహుకాలం - ఉ.10.30-12.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** ఉద్యోగస్తులు అనుకూల ఫలితాలను సాధించగలుగుతారు. ఒక అవకాశాన్ని చేజార్చుకుంటారు.

**వృషభం :** ఆర్థిక పరిస్థితి ఆశించిన రీతిలో ఉంటుంది. దీర్ఘాలోచనలు చేస్తారు.

**మిథునం:** ఆలోచనలలో స్పష్టత లోపిస్తుంది. వృత్తిలో వృద్ధి ఉంటుంది.

**కర్కాటకం :** నూతన ఉద్యోగానికై చేసే దరఖాస్తులు, సంప్రదింపులు, పర్యటనలు లాభిస్తాయి.

**సింహం :** విదేశీయాన యత్నాలు కలిసి వస్తాయి. ఆరోగ్యం సాధారణంగా ఉంటుంది.

**కన్య :** ప్రయాణాలలో మెలకువలు పాటించండి. వ్యాపారంలో మీ ఆధిపత్యం కొనసాగుతుంది.

**తుల :** పట్టుదలే ప్రగతికి మూలం అన్నట్లు ముందుకు సాగుతారు. శ్రమకు తగిన ప్రతిఫలం ఉంటుంది.

**వృశ్చికం:** ఆర్థిక విషయాలు ఆశాజనకంగా ఉంటాయి. వాదోపవాదాలకు దూరంగా ఉండాలి.

**ధనుస్సు:** కనుమరుగైందనుకున్న ఒక ముఖ్యమైన పత్రం దొరుకుతుంది. ఋణాలు కొంతమేరకు లభిస్తాయి.

**మకరం :** సోదరులతో అభిప్రాయ భేదాలు ఏర్పడతాయి. మానసిక ప్రశాంతత కొంత లోపిస్తుంది.

**కుంభం :** మిమ్మల్ని అభిమానించే వారికి గట్టి మేలును చేయాలని నిర్ణయించుకుంటారు.

**మీనం :** సలహాలతో మనుషులను మార్చలేమని అనుభవపూర్వకంగా తెలుసుకుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# అగ్రనేతల ప్రచారం

>> బహిరం గసభల్లో ప్రధాని పాల్గొన్నారు. కేంద్రహోంశాఖ మంత్రి అమిత్‌షా హైదరాబాద్ పాతబస్తీలో బుధవారం రోడ్‌షో చేశారు. నడ్డా కూడా వచ్చినారు. మరోవైపు బిఆర్‌ఎస్ అధినేత కె.చంద్రశేఖర్‌రావు కూడా బస్సు యాత్రతో బయలుదేరడంతో తెలంగాణలో ఎన్నికలవేడి వేసవి ఎండను తలపించేలా వేడెక్కింది. అభ్యర్థులు,కీలక నాయకుల ప్రసంగాలు విమర్శలు, ప్రతివిమర్శలతో పోలీసుకేసులు, ప్రచారాలపై ఆంక్షల సంకెళ్ళు కూడా పడుతున్నాయి. మే11వతేదిన ఎన్నికల ప్రచారం ముగిసిపోతుండటంతో ఇక వచ్చే ఆరురోజుల్లో లోక్‌సభ ఎన్నికల ప్రచార వేగం మరింతపెంచేందుకు రాహుల్‌గాంధీ, ప్రియాంక పర్యటనలు ఖరారు చేశారు.

# కెసిఆర్ ప్రచారం రీ షెడ్యూల్

>> తేదీన సాయంత్రం మంచిర్యాలలో రోడ్ షో, 5న సాయంత్రం జగిత్యాలలో రోడ్‌షో, 6న సాయంత్రం నిజామాబాద్‌లో రోడ్‌షో, 7వ తేదీన కామారెడ్డిలో రోడ్‌షో, అనంతరం పటాన్‌చెరులో రోడ్ షో నిర్వహణ, 9వ తేదీన కెసిఆర్ బస్సు యాత్ర కరీంనగర్‌కు చేరుకుంటుంది. అదే రోజు సాయంత్రం కరీంనగర్‌లో బిఆర్‌ఎస్ అధినేత రోడ్ షో నిర్వహించనున్నారు. 10వ తేదీన (ఆఖరి రోజు) సిరిసిల్లలో రోడ్ షో అనంతరం సిద్దిపేటలో బహిరంగ సభ నిర్వహిస్తారు. దీంతో కెసిఆర్ బస్సు యాత్ర ముగుస్తుంది.

# ఉపఎన్నికకు నోటిఫికేషన్

>> ఉండగా, ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. దీంతో డిసెంబర్ 9న తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. పల్లా రాజీనామాతో ఈ స్థానానికి ఉప ఎన్నిక అనివార్యం కాగా, మే 27న పోలింగ్ నిర్వహించనున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనుంది.

# ఫోన్‌ట్యాపింగ్ కేసులో రాధాకిషన్‌రావుకు బెయిల్ నిరాకరణ

**హైదరాబాద్, మే2,ప్రభాతవార్త:** ఫోన్ ట్యాపింగ్ కేసులో టాస్క్‌ఫోర్స్ మాజీ డిసిపి రాధాకిషన్‌రావు బెయిల్ పిటిషన్ నాంపెల్లి కోర్టు గురువారం తిరస్కరించింది. రాధాకిషన్‌రావు బెయిల్ పిటిషన్‌పై రెండురోజుల క్రితం వాదనలు పూర్తైయినాయి.రాధాకిషన్‌రావు అనారోగ్యరీత్య బెయిల్‌ఇవ్వాలని డిఫెన్స్ న్యాయవాది వాదించారు.పోలీస్‌ప్రాసిక్యూటింగ్ ఆఫీసర్ రాధాకిషన్‌రావు కీలకమైన వ్యక్తికావడంతో ఆయనకు బెయిల్ ఇవ్వడం వల్ల కేసు సాక్ష్యాధారాలు తారుమారు అయ్యే అవకాశం ఉందని వాదించారు. న్యాయస్థానం పోలీస్ ప్రాసిక్యూటింగ్ ఆఫీసర్ వాదనలతో ఏకీభవించి బెయిల నిరాకరించింది. రాధాకిషన్‌రావును చంచల్‌గూడా జైలుకు రిమాండ్‌గా పంపాలని ఆదేశించింది.



## జిమ్‌లో వ్యాయామం చేస్తూ యువకుడు మృతి

**వారణాసి, మే 2:** జిమ్‌లో వ్యాయామం చేస్తూ యువకుడు కుప్పకూలి పడి పోయాడు. తల పోటు గా ఉందని చెప్పడంతో అక్కడున్న వారు సపర్యలు చేస్తుండగానే స్పృహ తప్పిపడి పోయాడు. వెంటనే ఆసుపత్రికి తరలించగా అప్పటికే ఆ యువకుడు చనిపోయినట్లు వైద్యులు చెప్పారు. ఉత్తరప్రదేశ్‌లోని వార ణాసిలో ఈ విషాదం చోటుచేసుకుంది. నగరానికి చెందిన 32 ఏళ్ల దీపక్ గుప్తా రెగ్యులర్‌గా వ్యాయామం చేస్తుండేవాడు. పదేళ్లుగా క్రమం తప్పకుండా జిమ్‌కు వెళుతుండేవాడు. ఆరోగ్యంపై స్పృహ ఎక్కువ. సిటీతోపాటు చుట్టుపక్కల జరిగే ఫిట్‌నెస్ పోటీల్లో చురుగ్గా పాల్గొనేవాడు. రోజులాగే గురువారం ఉదయం కూడా జిమ్‌కువెళ్లి వ్యాయామంచేస్తుండగా తీవ్రమైన తలపోటుతో బాధపడ్డాడు. తలపట్టుకుని కూర్చున్న కాసేపటికి కుప్పకూలాడు. నేలమీద పడ్డ దీపక్‌ను అక్కడున్నవారులేపి కూర్చోబెట్టారు. నీళ్లు తాగిస్తుండగా దీపక్ నిలువెల్లా వణికిపోతుం డటం గమనించినట్లు చెప్పారు. ఆసుపత్రికి తరలించగా దీపక్‌ను పరీక్షించిన వైద్యులు అప్పటికే ఆయన ప్రాణం పోయిందని తెలిపారు.

# సిరిసిల్ల కేంద్రంగా జరిగిన ఫోన్ ట్యాపింగ్

**నేను, సిఎం రేవంత్, మాజీమంత్రి హరీశ్‌రావు బాధితులమే**

**కరీంనగర్‌లోని ఓ మంత్రితో కెసిఆర్ కుటుంబం ఒప్పందం**

**ప్రభాకర్‌రావు అమెరికాలోని అశోక్‌రావు కూతురు ఇంట్లో ఉంటున్నాడు**

**సిబిఐ విచారణకు అంగీకరిస్తే, నా దగ్గరున్న సమాచారం సిబిఐకి ఇస్తా: బిజెపి ఎంపి బండి సంజయ్‌కుమార్**



గురువారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి బండి సంజయ్‌కుమార్

**హైదరాబాద్, మే 2, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ తతంగం అంతా సిరిసిల్ల కేంద్రంగా జరిగిందని బిజెపి ఎంపి బండి సంజయ్‌కుమార్ అన్నారు. ఈ వ్యవహారం బయటకు రావడంతో కెసిఆర్ కుటుంబం కరీంనగర్‌లోని ఓ మంత్రితో చీకటి ఒప్పందం కుదర్చుకున్నారని ఆరోపించారు. గురువారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. తాను ప్రజాసమస్యలపై పోరాడుతున్న ప్రతి సందర్భంలోనూ కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు కుమ్మక్కై ఎదురుదాడి చేస్తున్నాయన్నారు. గతంలో కెసిఆర్ మాదిరిగానే ఇప్పుడు సిఎం రేవంత్‌రెడ్డి అదే పంథాను కొనసాగిస్తున్నారన్నారు. దీనికి అతిపెద్ద ఉదాహరణ ఫోన్ ట్యాపింగ్ కేసు అన్నారు. వ్యవస్థను భ్రష్టు పట్టించిన, వ్యక్తిగత స్వేచ్ఛపై దాడి చేసిన ఫోన్ ట్యాపింగ్ కేసును నీరుగార్చేందుకు యత్నిస్తున్నారన్నారు. కరీంనగర్‌లోని ఓ మంత్రితో ఒప్పందం కుదుర్చుకున్నారని, కెసిఆర్ కుటుంబం సలహా సూచనలకు అనుగుణంగా సదరు మంత్రి పనిచేస్తున్నారన్నారు. కెసిఆర్ ఆదేశాల మేరకే ఫోన్ ట్యాపింగ్ చేశామని నిందితుడు రాధాకిషన్‌రావు పోలీసుల విచారణలో వెల్లడించారన్నారు. రాధాకిషన్‌రావు ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను బండి సంజయ్ చూపించారు. ఫోన్ ట్యాపింగ్‌లో తాను, ప్రస్తుత సిఎం రేవంత్‌రెడ్డితోపాటు మాజీమంత్రి హరీశ్‌రావు బాధితుడే అన్నారు. ఒక అధికారి నా వద్దకు వచ్చి నాతోపాటు మా కుటుంబ సభ్యుల, సిబ్బంది ఫోన్‌లు ట్యాపింగ్ చేశారని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల ముందు నుంచి రాధాకిషన్‌రావు, ప్రభాకర్‌రావు కరీంనగర్‌లో మకాంవేసి మా ఫోన్‌లు ట్యాప్ చేశారన్నారు. రాధకిషన్‌రావు ప్రతిమ హోటల్‌లోని 314 రూంలో ఉంటూ బిల్లులు చెల్లించకుండా ఫోన్ ట్యాపింగ్ చేశారన్నారు. నాతో పాటు పెద్దపల్లి, రామగుండం కాంగ్రెస్ అభ్యర్థుల ఫోన్‌లు ట్యాప్ చేయడంతో పాటు వాళ్ల పైసలు పట్టుకున్నారన్నారు. ఇదంతా కెసిఆర్‌తో పాటు జిల్లా మంత్రి కుమ్మక్కై సాగించిన కుట్ర అన్నారు. ఫోన్ ట్యాపింగ్ అసలు నిందితుడు, ప్రభాకర్‌రావు వియ్యంకుడి ద్వారా ఈ తతంగం నడిపించారన్నారు. ప్రభాకర్‌రావు వియ్యంకుడు అశోక్‌రావు ద్వారానే పార్లమెంటు ఎన్నికల్లో ఆర్థిక లావాదేవీలు నడిపించారన్నారు. రాష్ట్ర వ్యవహారాలు చూస్తే కాంగ్రెస్ నేతలకు కూడా కోట్ల రూపాయలు ముట్టచెప్పారన్నారు. కెసిఆర్ ఆదేశాల మేరకు ఫోన్ ట్యాపింగ్ చేశానని, రాధాకిషన్‌రావు స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత కూడా ఇప్పటి వరకు కెసిఆర్‌పై చర్యలు ఎందుకు తీసుకోలేదన్నారు. అమెరికా, దుబాయ్ వెళ్లోస్తున్నాడు, మరో 10 సంవత్సరాల పాటు వీసా ఉంది, ప్రభాకర్‌రావు ఇండియాకు తిరిగి వచ్చేలా చర్యలెందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. అమెరికా నుంచి తిరిగి రావోద్దని బిఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు కోరుకుంటున్నారన్నారు. సమగ్ర విచారణ జరిపించాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే, ఈ కేసును సిబిఐకి అప్పగించాలన్నారు. సిబిఐ విచారణకు అంగీకరిస్తే నా దగ్గరున్న సమాచారాన్ని సిబిఐకి అప్పగించనున్నట్లు తెలిపారు.

# సిఎం రేవంత్‌రెడ్డితో మాజీమంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి భేటీ



**హైదరాబాద్, మే 2, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని హైదరాబాద్‌లో గురువారం మాజీమంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సత్కరించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి విజయం కోసం పని చేయాలని సిఎం రేవంత్.. ఇంద్రకరణ్‌రెడ్డికి సూచించారు. మాజీమంత్రి ఇంద్రకరణ్‌తో పాటు జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసానికి దీపాదాస్‌మున్షీ, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, వేం నరేందర్‌రెడ్డి చిన్నారెడ్డి అల్లోల గౌతంరెడ్డి, దేవేందర్‌రెడ్డి, గోవర్థన్‌రెడ్డి ఉన్నారు. మాజీమంత్రి ఇంద్ర కరణ్‌రెడ్డి బుధవారం బిఆర్ఎస్‌కు రాజీనామాచేసి ఎఐసిసి ఇన్‌చార్జ్ దీపాదాస్‌మున్షీ సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఆయన వెంట డాక్టర్ వెన్నల అశోక్ సంచార జాతుల నాయకులు చేరారు.

# సంగారెడ్డిలో ఐటి దాడుల కలకలం

**భారీ మొత్తంలో నగదు, బంగారం స్వాధీనం**

**సంగారెడ్డి బ్యూరో, మే 2, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైప సంగారెడ్డిలో ఆదాయపుపన్నుశాఖ అధికారుల దాడులు స్థానికంగా చర్చనీయంశంగా మారాయి. పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్నవేళ సంగారెడ్డి పట్టణానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు, మున్సిపల్ వైస్‌చైర్మేన్ భర్త విజేందర్‌రెడ్డి ఇంట్లో బుధవారం సాయంత్రం నుండి ఆర్థరాత్రి వరకు సాగిన అధికారుల తనిఖీలలో పెద్దమొత్తంలో నగదు, బంగారం లభించినట్లు తెలిసింది. ఆదాయపుపన్నుశాఖకు చెందిన అధికారుల బృందం సాయంత్రం నుండి ఆర్థరాత్రి పొద్దుపోయె వరకు తనిఖీలు నిర్వహించారు. తనిఖీ సమయంలో ఇతరులను ఎవ్వరిని దరిదాపుల్లోకి రానివ్వలేదని స్థానికులు తెలిపారు. తనిఖీలలో పెద్దమొత్తంలో నగదు, బంగారం లభించినట్లు తెలిసింది. విజేందర్‌రెడ్డి ఆదాయపు పన్నుశాఖ అధికారుల ఆధీనంలో ఉన్నట్లు సమాచారం. ఎన్నికల వేళనగదు పట్టుబడటం స్థానికంగా చర్చనీయంశంగా మారింది. ఎన్నికలకు సంబందించిన నగదా లేకా, వ్యక్తిగత వ్యాపారానికి సంబందించినవా అనే విషయం తెలియాల్సి ఉంది. ఆదాయపుపన్ను(ఇన్‌కమ్‌ట్యాక్స్) అధికారుల దాడులు జరిగినా విడియాకు సమాచారం బయటకు తెలియజేయకపోవడం, తనిఖీల అనంతరం కూడ సంబందిత అధికారులు విషయాన్ని అధికారికంగా ప్రకటించకపోవడం విశేషం. టిఆర్ఎస్ నాయకుడు విజేందర్‌రెడ్డి ఇంట్లో ఆదాయపుపన్నుశాఖ అధికారుల దాడుల పట్ల స్థానిక శాసనసభ్యులు చింతా ప్రభాకర్ స్పందిస్తూ ఓటమి భయంతోనే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఐటి దాడులు చేయిస్తూన్నారని ఆరోపించారు. బిజెపితో కలిస్తే జోడి..లేకుంటే ఈడి, ఐటి దాడులు అంటూ ఆరోపించారు.

# జూన్ 3 - 13 వరకు టెన్త్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు

**16 వరకు ఫీజు చెల్లింపునకు అవకాశం**

**హైదరాబాద్, మే 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 10వ తరగతిలో ఫెయిలైన విద్యార్థులకు జూన్ 3 నుంచి 13 వరకు అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలను నిర్వహించనున్నారు. పరీక్షలను ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను నప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ కృష్ణారావు గురువారం ప్రకటించారు. పరీక్ష ఫీజును ఈ నెల 16లోగా ఎటువంటి అపరాధ రుసుం లేకుండా చెల్లించడానికి అవకాశం కల్పించినట్టు ప్రకటనలో స్పష్టం చేశారు. అపరాధ రుసుం రూ. 50తో పరీక్షలకు రెండు రోజుల ముందు వరకు చెల్లించవచ్చని సూచించారు. మూడు. అంతకంటే తక్కువ సబ్జెక్టులకు అయితే రూ. 110గానూ.. మూడు సబ్జెక్టుల కంటే ఎక్కువ అయితే రూ. 125గా ఫీజును నిర్ణయించినట్టు ప్రకటించారు. గత ఏడాది నుంచి టెన్త్ విద్యార్థులకు 11 పేపర్లను కాకుండా 6 పేపర్లతో పరీక్షలను నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. అయితే సైన్స్ పరీక్షను రెండు రోజులపాటు నిర్వహిస్తున్నారు. మొదటి రోజు భౌతికశాస్త్రం పరీక్షను, రెండో రోజు జీవశాస్త్రం(బయాలజీ)ని నిర్వహిస్తున్నారు. ఈ పరీక్షలను ఉదయం 9.30 గంటల నుంచి ఉదయం 11 గంటల వరకు నిర్వహిస్తారు. అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలను 7 రోజులపాటు నిర్వహించనున్నారు. జూన్ 3 నుంచి 13 వరకు అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలను నిర్వ హించను న్నారు. ఇందుకు సంబంధిం చిన షెడ్యూల్‌ను ప్రభుత్వ పరీక్షల సంచాలకులు ప్రకటించారు. పరీక్ష ఫీజును విద్యార్థులు స్కూల్స్‌లో ఈ నెల 16 వరకు చెల్లించడానికి అవకాశం కల్పించారు. పరీక్షలను ఉదయం 9.30 గంటల నుంచి 12.45 వరకు నిర్వహిస్తారు.

**అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల షెడ్యూల్**

| | |
|---|---|
| జూన్ 3(సోమవారం) | ఫస్ట్ లాంగ్వేజ్ |
| జూన్ 5(బుధవారం) | సెకండ్ లాంగ్వేజ్ |
| జూన్ 6(గురువారం) | థర్డ్ లాంగ్వేజ్(ఇంగ్లీష్) |
| జూన్ 7(శుక్రవారం) | గణితం |
| జూన్ 8(శనివారం) | జనరల్ సైన్స్.. పార్ట్-1 భౌతిక శాస్త్రం |
| జూన్ 10(సోమవారం) | జనరల్ సైన్స్.. పార్ట్-2 బయాలజీ |
| జూన్ 11(మంగళవారం) | సోషల్ స్టడీస్ |
| జూన్12(బుధవారం) | ఓఎస్ఎస్‌సీ మెయిన్ లాంగ్వేజ్ పేపర్-1(సంస్కృతం, అరబిక్) |
| జూన్13(గురువారం) | ఓఎస్ఎస్‌సీ మెయిన్ లాంగ్వేజ్ పేపర్-2(సంస్కృతం, అరబిక్) |

# 'ఢిల్లీదర్బార్' పేరుతో టిపిసిసి వినూత్న ప్రచార విడియో విడుదల

**హైదరాబాద్, మే 2, ప్రభాతవార్త:** ఎన్నికల ప్రచారం సామాజిక మాద్యమాల ద్వారా కాంగ్రెస్ వినూత్న ప్రయోగాలు చేస్తూ ప్రజల్లోకి వెళుతున్నది. వినూత్న విడియోలు విడుదల చేస్తూ ఓటరు మనస్సులో నాటుకొనేలా చెప్పాలనుకున్నది స్పష్టంగా చెపుతున్నారు. తెలంగాణకు కాంగ్రెస్ ఏమిచ్చింది గాడిదగుడ్డ అనే వ్యంగ్యాస్త్రం ప్రజల్లోకి చొచ్చుకు పోయిన నేపథ్యంలో ఢిల్లీదర్బార్ పేరుతో కేంద్రప్రభుత్వం తెలం గాణకు చేసిన అన్యాయాలను వివరిస్తూ తెలంగాణ కాంగ్రెస్ మరో విడియోను గురు వారం విడుదల చేసింది. జిఎస్టీ నిధుల పంపిణీలో గుజరాత్ రాష్ట్రానికి ఎక్కువ నిధులు ఇస్తూ, తెలం గాణకు తక్కువ నిధులు కేటాయించి అన్యాయం చేస్తున్నారనే విషయాన్ని విడియోలో పొందు పరిచారు.


**సెంట్రల్ కౌన్సిల్ ఫర్ ఇన్ ఆయుర్వేదిక్ సైన్సెస్**
(భారత ప్రభుత్వ ఆయూష్ మంత్రిత్వ శాఖ)
J.L.N.B.C.A.H. అనుసంధాన్ భవన్, నెం.61-65,
ఇన్‌స్టిట్యూషనల్ ఏరియా, 'D' బ్లాక్ ఎదుట, జనక్‌పురి,
న్యూ ఢిల్లీ-110058

**ప్రకటన 2024 (జూన్ బ్యాచ్)**
**CCRAS పోస్ట్ డాక్టరల్ ఫెలోషిప్ పథకం**
**(CCRAS PDF పథకం)**

ది సెంట్రల్ కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ ఇన్ ఆయుర్వేదిక్ సైన్సెస్ (CCRAS) భారత ప్రభుత్వ, ఆయూష్ మంత్రిత్వ శాఖ యొక్క స్వతంత్ర ప్రతిపత్తిగల ఒక సంస్థ, ఆయూష్ మంత్రిత్వ శాఖ ఆమోదంతో ఆయుర్వేద రంగంలోని వివిధ బహు అంశాలతో వినూత్న ఆలోచనలు కలిగిన యువ ప్రతిభావంతులైన పరిశోధకులను గుర్తించి వారికి శిక్షణ మరియు పరిశోధన అవకాశాలు కల్పించడానికి **"CCRAS పోస్ట్ డాక్టరల్ ఫెలోషిప్ పథకం"** రూపొందించింది. పరిశోధనా రంగంలో పర్యవేక్షక మార్గదర్శకం నుండి స్వతంత్ర స్థాయి పరిశోధనా వృత్తి పరిణామం, వారు పొందడం పథకం యొక్క లక్ష్యమై ఉంది. CSIR, ICMR, DBT, జాతీయ సంస్థలు, గుర్తింపు పొందిన యూనివర్శిటీలు, మరియు ఆయూష్ యొక్క జాతీయ సంస్థలు వంటి పేరొందిన సంస్థల సంబంధిత సైన్స్ విభాగాలలోని Ph.D హోల్డర్లు మరియు ప్రతిభగల ఆయుర్వేద తాజా PhD/PG డిగ్రీ హోల్డర్లకు ప్రతీ సంవత్సరం పది (10) అటువంటి ఫెలోషిప్‌లు CCRAS ఇచ్చే ఉద్దేశం కలిగి ఉంది. ఈ ఫెలోషిప్‌లు సంస్థ/కేంద్రం యొక్క అవసరాలనుబట్టి CCRAS డైరెక్టర్ జనరల్‌చే కేటాయించబడతాయి. **దరఖాస్తుకు చివరి తేది: జూన్ 2024 బ్యాచ్‌కు 30వ జూన్, 2024.**

అర్హులైన అభ్యర్థులు CCRAS PDF పథకం వివరాలకు, దరఖాస్తు ఫారం, ప్రయత్నం మరియు అర్హత, వయోపరిమితి, కాలపరిమితి, వేతనం, దరఖాస్తుపెట్టే విధానం మరియు ఎంపిక పద్ధతి వగైరాలకు CCRAS PDF పోర్టల్ (అనగా pdf.ccras.org.in) దర్శించవచ్చును.

CBC 17216/12/0002/2425 — అడ్మినిస్ట్రేటివ్ అధికారి (Rectt.)



**IN THE COURT OF THE HON'BLE VII JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT HYDERABAD**
**O.S. NO. 2436 OF 2022**

**Between:**
ICICI Bank Ltd.,
Rep. by its Authorized Officer,
Hyderabad. ...Plaintiff
**And**
Tachamalla Shirisha Kumari ...Defendant

To,
Tachamalla Shirisha Kumari,
R/o H. No: 20-2-247,
Hussainilayam, Near Sai Baba Temple, Hyderabad- 500064 ...Defendant

Please take notice that the Plaintiff has filed the above suit for recovery and the same is coming for your appearance on **13.06.2024.** You are hereby directed to appear before the Hon'ble VII Junior Civil Judge, City Civil Court at Hyderabad either in person or through Advocate on **13.06.2024** at **10:30 A.M.,** failing which the matter will be decided in your absence.

**"BY ORDER OF THE COURT"**
**M.V. KINI & Co.,**
**Advocates & Solicitors,**
**Office at H. No. 1-8-308/5/1/A, No. 301 & 302, 3rd Floor, Patigadda, Begumpet, Hyderabad- 500 016**



**IN THE COURT OF HON'BLE VII JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT : HYDERABAD**
**O.S. No. 5773 of 2023**

**BETWEEN:**
M/s. ICICI Bank Ltd. ...Plaintiff
**Versus**
Mr. K. Rajeswara Rao ...Defendant

To,
Mr. K. Rajeawara Rao,
S/o. Late K. Venkateswar Rao, Aged 39 Years, Occ: Private Employee, R/o. Flat No. 301, Plot No. 118, 11, Vedri Township, Emerald App. Hmt Phase 4, Miyapur, Hyderabad- 500 049
**And also at-**
C/o. Somesh, H. No. 27-100-11/2, Huda Colony, Huda Junction, Gothina Vari Palem, Gajuvaka, Vizag, Vishakhapatnam- 530 026
**And also at-**
Aditya Birla Fashion & Retail Limited, Foram Srujana Mall, LG Floor Pantaloons, KPHB, 9th Phase, Hyderabad- 500 072.
(M) 9392999969
Email: rajesh.k22k@gmail.com ...Defendant

Whereas the Plaintiff herein has instituted the suit **O. S. No. 5773 of 2023** against you for recovery of an amount of **Rs. 4,95,247/-** along with interest. Take notice that the above suit is posted to **18.06.2024** for your appearance on which day you are required to be present before the Hon'ble VII Junior Civil Judge, City Civil Court, Hyderabad, at **10:30 A.M**. either personally or through a counsel duly instructed, in case you fail to appear before the Hon'ble VII Junior Civil Judge, City Civil Court, Hyderabad, on **18.06.2024** at **10:30 A.M.,** the suit will be heard and determined in your absence.

**(By The Order of The Court)**
**B. Ravindra Reddy, Advocate,**
**Off : Flat No. 204, 3rd Floor, H. No. 2-2-14/2, Praveen Residency, D.D Colony, Near OU Campus, Hyderabad- 500 007**


# రాహుల్‌ను ప్రధానిగా చూడాలని పాకిస్థాన్ తహతహ!

**ఆనంద్ సభలో ప్రధాని మోడీ**



**ఆనంద్(గుజరాత్), మే 2:** శతాధిక వర్ష కాంగ్రెస్‌పార్టీ పొరుగుననే ఉన్న పాకిస్థాన్‌కు శిష్యుడనిప్రధానిమోడీ ఎద్దేవాచేసారు. పొరుగుదేశం ఈ ప్రాచీనపార్టీ యువరాజును దేశప్రధానిని చేసేందుకు తహతహలాడుతోందని ఆయన పేర్కొన్నారు. మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ కేబినెట్‌లోని మంత్రి ఫవద్ హుస్సేన్‌చౌదరి ఒక విడియోను పోస్టుచేస్తూ కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ ఫోటో తన సోషల్‌మీడియా హ్యాండిల్‌లో పోస్టుచేస్తూ రాహుల్‌ను ప్రశంసలతో ముంచెత్తారు. ఈ విడియోనుప్రస్తావించినమోడీ పాకిస్థాన్ ఇపుడు కాంగ్రెస్ మురిగిపోతోందని ఏడుస్తోందని, అంతేకాకుండా ఆదేశం యువరాజునున తదుపరి ప్రధానిగాచూడాలని ఉవ్విళ్లూరుతోందని అన్నారు. ఇదేమీ ఆశ్చర్యం కాదని, కాంగ్రెస్ పాకిస్థాన్‌కు శిష్యురాలని తెలుస్తోందని అన్నారు. ఈ ప్రకటనతో పాకిస్థాన్, కాంగ్రెస్ పార్టీమధ్య ఉన్న భాగస్వామ్యం వెలుగులోకి వచినచందన్నారు. దేశశత్రువులతకు భారత్‌లో బలహీన ప్రభుత్వం రావాలని కోరుకుంటున్నారని, పటిష్టమైన ప్రభుత్వం వారికి అవసరం లేదని మోడీ గుర్తుచేసారు. సెంట్రల్ గుజరాత్‌లోని ఆనంద్‌పట్టణంలో ఖేడా, ఆనంద్ స్థానాల బిజెపి అభ్యర్థులకు మద్దతుగా ఆయన ప్రచారంచేసారు. ఇదే వేదికపైనుంచి సల్మాన్‌కుర్షీద్ కుమార్తెమరియా ఆలమ్ వోట్‌జీహాద్‌కు పిలుపునివ్వడాన్ని కూడా ఆయన ప్రస్తావించారు. ఇపుడు ఇండీ కూటమి వోట్‌జీహాద్‌కు పిలుపునిచ్చిందని, ఇప్పటివరకూ మనం లవ్‌జీహాద్; ల్యాండ్‌జీహాద్‌లను విన్నామని, ఇపుడు కొత్తగా ఓట్‌జీహాద్‌ను సృష్టించారని మోడీ అన్నారు. చదువుకున్న ముస్లిం కుటుంబంనుంచి వచ్చిన వ్యక్తి ఇలాంటి పిలుపునివ్వడం జీహాద్‌కు అర్థం తెలియకపోవడం కూడా విడ్డూరంగా ఉందన్నారు. ప్రజస్వామ్యానికి ఎంతో అవమానకరమని, ఒక్క కాంగ్రెస్ నాయకుడు కూడా ఈ వ్యాఖ్యలను ఖండించలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ దేశ రాజ్యాంగాన్ని మార్చివేయాలనిచేస్తోందని, ఎస్సీ ఎస్టీ, ఒబిసిల రిజర్వేషన్లను ముస్లింలకు కట్టబెట్టాలని చూస్తోందన్నారు. అలాగే తాము రాజ్యాంగాన్ని సవరించబోమని కాంగ్రెస్ లిఖితపూర్వకంగా హామీ ఇవ్వగలదా అని ప్రశ్నించారు. మతం ఆధారంగా రిజర్వేషన్లుతీసుకువచ్చేదిలేదని చెప్పగలదా అని అన్నారు. రాష్ట్రాల్లోముస్లింలకు బ్యాక్‌డోర్ కోటా ఇవ్వడాన్ని ఎట్టిపరిస్థితుల్లోను అంగీకరించబోమన్నారు. గడచిన పదేళ్లలో 14 కోట్లకుటుంబానికినల్లానీళ్లు ఇచ్చామని, 60 ఏళ్లపాలనలో కాంగ్రెస్ కేవలం మూడుకోట్లు ఇళ్లమాత్రమే ఇచ్చిందని మోడీ విమర్శించారు.

# మద్దెలచెరువు సూరి హత్య కేసు నిందితుడు భానుకిరణ్‌కు హైకోర్టులో చుక్కెదురు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 2:** ఆంధ్రప్రదేశ్ లోని అనంతపురంలో పరిటాల రవి హత్య కేసులో నిందితుడైన గంగుల సూర్యనారాయణరెడ్డి అలియాస్ మద్దెల చెరువు సూరి హత్య కేసులో యావజ్జీవ శిక్ష పడిన ఎం.భానుకిరణ్‌కు తెలంగాణ హైకోర్టులో చుక్కెదురు అయింది. భాను హైకోర్టులో దాఖలు చేసిన బెయిల్ పిటీషన్‌పై తెలంగాణ హైకోర్టు కీలక తీర్పును వెలువరించింది. నాంపల్లి కోర్టు ఇచ్చిన తీర్పును సమర్థిస్తూ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. భానుకిరణ్ పిటీషన్‌పై విచారణ చేపట్టిన తెలంగాణ హైకోర్టు గురువారం తీర్పు వెలువరించింది. మద్దెల చెరువు సూరి హత్య కేసులో భానుకిరణ్ ప్రధాన నిందితుడిగా ఉన్నాడు. 2011 జనవరి 4వ తేదీన సూరిని హైదరాబాద్‌లో సనత్‌నగర్ నవోదయ కాలనీలో సూరిని... భాను కిరణ్ కాల్చి చంపాడు. ఈ కేసు విచారించిన నాంపల్లి కోర్టు 2018 డిసెంబర్‌లో భానుకిరణ్ జీవిత ఖైదు విధించింది. నాంపల్లి కోర్టు విధించిన జీవిత ఖైదును సవాల్ చేస్తూ భానుకిరణ్ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించాడు. తన అప్పీలుపై విచారణలో జాప్యం జరుగుతుండటంతో 12 ఏళ్లుగా జైలులో మగ్గుతున్నానని, బెయిల్ మంజూరు చేయాలంటూ భాను హైకోర్టును కోరారు. సూరిని తాను హత్య చేయలేదని పోలీసులు తప్పుడు సాక్ష్యాధారాలు సమర్పించరని పిటీషనర్ తరఫు న్యాయవాది కోర్టులో వాదించారు. చేయని తప్పునకు జైల్లో ఉన్నారని బెయిల్ మంజూరు చేయాలని కూడా కోర్టును కోరారు. అందరి ముందు సూరి తరచూ తిట్టడంతోనే కక్ష్య పెంచుకున్న భానుకిరణ్ హత్య చేసినట్లు ప్రభుత్వ న్యాయవాది కోర్టుకు తెలిపారు. అయితే, తెలంగాణ హైకోర్టు సైతం నాంపల్లి కోర్టు జీవిత ఖైదు విధించడాన్ని సమర్థిస్తూ తీర్పును వెలువరించింది.

# పార్సిల్‌లో పేలుడు సంభవించి ఇద్దరు మృతి

**మరో ఇద్దరికి తీవ్రగాయాలు**



**సబర్‌కాంత, మే 2:** ఇంటికి వచ్చిన పార్సిల్‌లో బాంబు పేలడంతో ఇద్దరు అక్కడికక్కడే చనిపోగా మరో ఇద్దరు తీవ్రగాయాలపాలయిన సంఘటన వదాలిలోని వేదగ్రామంలో జరిగింది. ఉత్తర గుజరాత్‌లో ఉన్న ఈ గ్రామంలోని ఒక కుటుంబానికికి ఒక పార్సిల్ వచ్చింది. జితేందర్‌భాయ్ హిరాభాయ్ వంజర పేరిట ఈ పార్సిల్ వచ్చింది. హోంథియేటర్ సౌండ్ సిస్టమ్‌ను ఆర్డరు చేసారు. ఈ పార్సిల్‌ను ఓపెన్‌చేసిన వెంటనే పెద్దపేలుడు సంభవించి 30 యేళ్ల జీతుభాయి వంజర ఆతని 14 ఏళ్లకుమార్తె భూంబెన్ జితుభాయ్ వంజరలు స్పాట్‌లోనే చనిపోయారు. మరో ఇద్దరు బాలికలు శిల్పాబెన్ విపుల్‌భాయ్ వంజర, ఛాయాబెన్ జీతుబాయ్ బంజరలకు తీవ్ర గాయాలు కావడంతో వీరిని సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంఘటన సమాచారం తెలుసుకున్న వెంటనే వదాలిపోలీస్ కాన్వాయ్ డిఎస్‌పి జిల్లా ఎస్పీబీలు వెంటనే స్పాట్‌కు చేరుకుని దర్యాప్తుప్రారంభించారు. ఈపార్సిల్ ఎక్కడినుంచి వచినచంది, ఎవరు డెలివరీచేసారు. ఎలా పేలిందన్న అంశంపై దర్యాప్తుచేపట్టినట్లు డిఎస్‌పి తెలిపారు. జీతుబాయ్ స్పాట్‌లోనే చనిపోయారని, మరో బాలిక కూడా చనిపోయిందని అన్నారు. మిగిలినవారిని ఆసుపత్రికి చికిత్సకోసం తరలించినట్లు తెలిపారు.




వార్త

కోపం తెలివి తక్కువ తనంతో ప్రారంభమై పశ్చాత్తాపంతో అంతం అవుతుంది.

-పైథాగరస్

# నేతల ఫీట్లు.. పేదల పాట్లు!

అధికార, ప్రతిపక్షపార్టీల నేతలు ఎన్నికల్లో విజయం ఎలా సాధించాలనే వ్యూహ, ప్రతి వ్యూహాలలో మునిగి తేలుతున్నారే తప్ప సామాన్య ప్రజలకు ఆందోళన కలిగించే సమస్యలపై దృష్టిసారించలేకపోతున్నారు.ప్రజలపై ఎలా భారం వేసి ఆదాయాన్ని పెంచుకోవాలనే ధ్యేయంగానే ప్రభుత్వంలోని నేతలు ఆలోచిస్తుంటే, వేసిన భారాన్ని ప్రభుత్వ వ్యతిరేకంగా మార్చడానికి ప్రతిపక్ష నేతలు సకల ప్రయత్నాలు చేస్తున్నారు. ఎన్నికలప్పుడే కాదు అంతకుముందు కూడా ఇదే పరిస్థితి. అంతేకానీ సమస్యలను పరిష్కరించేందుకు రాజకీయాలకు అతీతంగా త్రికరణశుద్ధిగా కృషి చేయడం లేదనే చెప్పొచ్చు. అన్నింటికంటే ముఖ్యంగా అన్ని వర్గాల ప్రజలపై విపరీత భారం పడుతున్న ధరల పెరుగుదలను నియంత్రించే విషయంలో ఏమాత్రం పాలకపక్షాలు కానీ, ప్రతిపక్షాలు కానీ ఆలోచించకపోవడం దురదృష్టకరం. ఇతర సమస్యల మాట ఎలావున్నా రోజురోజుకు పెరిగిపోతూ ప్రజాజీవితాలను నరకప్రాయంగా మారుస్తున్న ఈ నిత్యావసర వస్తువుల ధరలను అదుపులో పెట్టే ఆలోచన కానీ, ప్రయత్నం కానీ చేయడం లేదు. అదేమంటే సంస్కరణలు అంటున్నారు. ఇంకేదో హామీలంటున్నారు. ఉచిత పథకాలు అంటున్నారు. ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో ప్రవేశపెడుతూ వందల కోట్ల రూపాయల ప్రజాధనంతో ఊదరగొడుతున్నారు. అంతేకానీ పూటగడవని సామాన్యునిని ఆదుకోవడం కోసం ఆలోచించకపోవడం దురదృష్టకరం. అదుపుతప్పిపోతున్న ధరలను నియంత్రించడంలో ఘోరంగా విఫలమవుతున్నారు. అసలు ధరల పెంపుదల, సామాన్యులు పడుతున్న ఇబ్బందుల గూర్చి అసెంబ్లీ, పార్లమెంటు సమావేశాల్లో ప్రస్తావనకు కూడా రావడం లేదు. ఉన్న డబ్బును ఎలా ఖర్చుపెట్టాలో తోచని, నల్లధనస్వాములకు ఏ వస్తువు ధర ఎంత పెరిగినా చీకూచింత ఉండకపోవచ్చు. కానీ కూలీనాలి చేసుకునేవారు, రెక్కాడితే డొక్కాడని వారు, నెలజీతం మీద ఆధారపడి జీవనం సాగించే ఆదాయవర్గాలదే సమస్య అంతా. గ్యాస్ ధరనే తీసుకుందాం. 1980లో గ్యాస్ ధర యాభైఆరు రూపాయలు ఉంటే 1986 నాటికి ఆరేళ్లలో ఆరు రూపాయలు మాత్రమే పెరిగింది. కానీ ఆ తర్వాత అదుపు లేకుండాపోయింది. పదకొండువందలకు చేరింది. ఎన్నికల ముందు వందో, రెండువందలో తగ్గించినా, ఆ తర్వాత అంతకు రెట్టింపు స్థాయిలో పెంచుకుంటున్నారు. ఇక కిరోసిన్ గూర్చి చెప్పాల్సిన పనిలేదు. ఐదింతలు పెంచారు. ఒకపక్క గ్రామాల్లో సైతం కట్టెల పొయ్యిలను మరచిపోతున్నారు. రానురాను కట్టెలు దొరకడం కూడా కష్టతరం అవుతున్నది. మరోకపక్క కిరోసిన్ అందుబాటులో లేకుండాపోతున్నది. కాలపరిస్థితులకు అనుగుణంగా మనుషుల అలవాట్లు కూడా మారిపోతున్నాయి. పప్పుబెల్లాలే కాదు, ఉప్పు, మిరపకాయలు భగ్గున మండిపోతున్నాయి. కందిపప్పు లాంటివి కిలో రెండువందల రూపాయలకు చేరిపోయాయి. విస్తారంగా దిగుబడులు వచ్చినా బియ్యం ధర మాత్రం గతంలో ఎన్నడూ లేనంతగా కిలో డెబ్బై రూపాయల వరకు చేరుకున్నది. ఇలా ధరలన్నీ ఇష్టానుసారంగా పెరిగిపోతున్నాయి. అయితే రైతుల వద్ద సరుకులు ఉన్నప్పుడు మాత్రం ధరలు కొంత అదుపులో ఉంటున్నాయి. ఉత్పత్తిదారుడి వద్ద నుండి వినియోగదారుడి వద్దకు వచ్చేసరికి రెట్టింపు అయిపోతున్నాయి. పోని వ్యాపారస్తులు సంతోషంగా ఉన్నారంటే అదీ లేదు. ముందూ వెనుక రాజకీయ అండ ఉన్నవారు తప్ప వ్యాపారులు రకరకాల ఇబ్బందులు పడుతున్నారు. ఉత్పత్తిదారుడికి, వినియోగదారుడికి మధ్య ఉన్న వ్యత్యాసంలో నిత్యావసర వస్తువుల్లో ఏది తీసుకున్నా యేడాదిగా పరిశీలిస్తే కొన్ని వందల కోట్లతేడా వస్తుంది. ఇదంతా ఎటుపోతున్నదో పరిశీలిస్తే దళారులు ఎంత చేయివాటం ప్రదర్శిస్తున్నారో అర్థమవుతుంది. దళారులతోపాటు వారికి లోపాయికారిగా చేయూతనిచ్చే కొందరు అవినీతి అధికారుల వాటా కూడా ఈ ధరల పెంపునకు కారణమవుతున్నది. కూరగాయల పరిస్థితి మరింత విచిత్రంగా ఉంది. చిల్లర సామానుల కంటే కూరగాయల ధరలు నిప్పులేకుండా మండిపోతున్నాయి. కానీ అవి ఎప్పుడు తగ్గుతాయో, ఎందుకు పెరుగుతాయో చెప్పలేని అయోమయ పరిస్థితి. మొన్న టమాటో ధర కిలో రెండు వందల రూపాయలకు అమ్మేవి ఇప్పుడు ఇరవై రూపాయలకే అమ్ముతున్నారు. ఇక ఆకుకూరల సంగతి చెప్పాల్సిన పనిలేదు. మొత్తం మీద పరిస్థితి ఎలా ఉందంటే సంచి నిండా డబ్బులు తీసుకుపోతే జేబు నిండయినా సరుకులు వస్తాయో లేవో అన్నట్టుగా ఉంది. పోనీ కూరగాయలు పండించే రైతులు సంతోషంగా ఉన్నారంటే అదీ లేదు. రానురాను కూరగాయలు పండించే రైతులు తగ్గిపోతున్నారు. ఫలితంగా విస్తీర్ణం కూడా గణనీయంగా తగ్గిపోతున్నది. ఇతర పంటల మాదిరి కూరగాయలు ఎప్పటికప్పుడు మార్కెట్‌కు తీసుకుపోయి అమ్ముకోవాల్సి ఉంటుంది. రవాణా సౌకర్యాలు అంతంత మాత్రమే. మార్కెట్లలో వసతులు లేవు. ఇన్ని బాధలు పడలేక, మధ్యతరగతి రైతులు కూరగాయలకు మంగళం పాడుతున్నారు. నగరాలకు దగ్గరలో ఉన్నవారు రవాణా సౌకర్యం ఉన్న ప్రాంతాల్లో సన్నకారు రైతులు కూరగాయలు కొంతమేరకు పండిస్తున్నారు. చివరకు పరిస్థితులు ఎలా దాపురిస్తున్నాయంటే నగరాల మార్కెట్ నుండి గ్రామాలకు కూరగాయలు తీసుకుపోతున్నారు. అయితే ధరలను నియంత్రించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, సమీక్షలు చేస్తున్నామని పాలకులు చెప్తున్నారు. ఆచరణలో మాత్రం కన్పించడం లేదు.



ఔన్నత్యం గల వ్యక్తి ఎన్ని సంవత్సరాలు జీవించవచ్చుననే దాని కంటే, ఎంతటి ఉన్నత విలువలు పాటిస్తున్నామనే విషయానికే ప్రాధాన్యతిస్తాడు.

సెనెకా



పొగిడేవారు లేనప్పుడు, కష్టాలు చుట్టుముట్టినప్పుడు మనల్ని మనం బాగా తెలుసుకోగలం.

శామ్యూల్ జాన్సన్

## ప్రజావాక్కు



### విమాన సౌకర్యం కల్పించాలి

తెలుగు రాష్ట్రాల నుండిఅమెరికా దేశంలో స్థిరపడ్డ వారు, ఉన్నత విద్య కోసంవెళ్లే వారి సంఖ్య రోజురోజుకూ పెరిగిపోతోంది. నిత్యం అనేక మంది అమెరికాకు ప్రయాణం చేస్తూఉన్నారు. ప్రతియేటా లక్షలాదిమంది తెలుగు విద్యార్థులు ఉన్నత విద్యకోసం అమెరికా బాట పడుతున్నారు. హైదరాబాద్ నుండి అమెరికా దేశానికి నేరుగా విమాన సౌకర్యంలేదు.హైదరాబాద్ నుండి ఖతార్,జర్మనీ, లండన్, దోహాల మీదుగా అమెరికా వెళ్లడానికి సుమారు ఇరవై ఆరు గంటల సమయం పడుతుంది.వయస్సు ఉన్నవారు నానాయాతన పడుతూఉన్నారు.అదే హైదరాబాద్ నుండి అమెరికాకి నేరుగావెళ్లాలంటే సుమారు పదమూడు గంటల సమయం పడుతుంది. ఛార్జీకూడా తగ్గే అవకాశం ఉంది. కావున కేంద్రప్రభుత్వం హైదరాబాద్ నుండినేరుగా విమానసౌకర్యాన్ని అమెరికాకు కల్పించాలి.

-కామిడి సతీష్ రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### గెలిచేదెవరో, ఓడేదెవరో!

జనసేనపార్టీని పెట్టినపదేళ్లలో పవన్‌కళ్యాణ్ ఏమీ సాధించలేకపోయారు. తన పార్టీకి చిన్నపాటి విజయాన్ని అందించలేకపోయారు. 2024ఎన్నికలలో ఓడిపోయినా పవన్ కళ్యాణ్‌కు అంత బాధఉండదు. ఇప్పుడు ఎలాఉన్నారో అప్పుడూ అలానే ఉంటారు. జనసేనతోపాటు కాంగ్రెస్, బిజెపిలు కూడా ఎపి శాసనసభలో సభ్యులు లేరు. ఎప్పటి నుంచో ఆ రెండుపార్టీలు మూలనపడి మూలుగుతున్నాయి. కాబట్టి పవన్‌లానే ఆ పార్టీ నాయకులకి కూడా ఓడిపోయామన్న బాధ అంతగా ఉండకపోవచ్చు. వారు కూడా ఇప్పుడు ఉన్నట్టే అప్పుడూ ఉంటారు. ఇక జగన్ ఈ ఎన్నికల్లో ఓడినా తరువాతి ఎన్నికల వరకు ఆయన ఉంటారు. చంద్రబాబు నాయుడికి మాత్రం 2024 ఎన్నికలు చావో రేవో లాంటివి.

-ఎమ్.ఎస్.శర్మ,హైదరాబాద్

### ప్రాజెక్టుల పేరుతో ప్రజాధనం వృధా

మేడిగడ్డ ప్రాజెక్టు స్తంభాలు కృంగిన వైనంపై విచారిస్తుండగానే మానేరు వాగుపై నిర్మాణంలో ఉన్న వంతెన తాజాగా కూలిపోయింది. బిఆర్ఎస్ పాలనా కాలంలో యాభై ఒక్కకోట్ల అంచనాతో ప్రారంభించబడినాయని వార్తలు. ప్రజాప్రతినిధులూ, అధికారులూ మమేకమైపోవడం వలన ప్రజాధనం లూటీ అవుతుందా? అర్థంకాదు.

-వి.ఆర్.ఆర్.ఎ.రాజు, హైదరాబాద్

### ప్రజలను మోసం చేస్తున్నారు

ఎన్నికల ప్రచారంలో రాజకీయపార్టీలు అలవిగాని హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చి ఆ తరువాత ఎన్నికల జుమ్లాగా మార్చివేస్తున్నాయి. అది ఎంతమాత్రం సమంజసం కాదు. ఏదిఅయినా ఒక రాజకీయ పార్టీ అధికారంలోకి రావడానికి వాస్తవ పరిస్థితిని అంచనా వేయకుండా ప్రజల అరచేతిలో వైకుంఠాలు చూపుతూ ప్రజలను మోసం చేస్తున్నాయి. ఇకపైన అలా కాకుండా పార్లమెంట్ రాజకీయ పార్టీలు వచ్చే మేనిఫోస్టోలకు చట్టబద్ధత కల్పించాలి. అమెరికా, బ్రిటన్ తదితర దేశాలలో ఈ విధానం అమలులో ఉందని మరువకూడదు. భారత రాజ్యాంగం ఎక్కువ భాగం అమెరికా, బ్రిటన్ నుండి అరువు తెచ్చుకున్నదే అని మరువకూడదు. రాజకీయ పార్టీలు అభివృద్ధి సంక్షేమాన్ని సమపాళ్లలో చూడడం లేదు.

-భారత అవినాష్, జనగామ

### ఓటుకు నోటు సమాజం ఎటు?

ఓటర్లు డబ్బులు తీసుకొని ఓటు వేయడం ఎంత తప్పో, డబ్బులు ఇస్తే తీసుకోమ్మని చెప్తున్న రాజకీయ నేతలది అంతే తప్పు. ఏదిఏమైనప్పటికి చివరికి నష్టపోయేది కూడా బీద, మధ్యతరగతి ప్రజలే.ఎన్నికల్లో అనేకప్రలోభాల్లో ప్రధానమైన డబ్బు, మద్యం లాంటి వాటిని కట్టడిచేసి నిష్పాక్షికంగా బాధ్యతతో ఎన్నికలు నిర్వహించాల్సిన ఎన్నికల కమిషన్, వారి యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు చూస్తుంది.మన ఎన్నికల్లో అంతర్భాగమైన చీకట్లో పంచే ధనప్రవాహానికి అడ్డుకట్ట వేయకపోయినా, కనీసం ఇలా బహిరంగంగా ఓటుకు డబ్బులు ఇస్తారు. డబ్బులు ఇస్తే తీసుకోండి అనే రాజకీయ నాయకుల ప్రసంగాల మీద అయిన ఈసి కఠినంగా వ్యవహరిస్తే కొన ఊపిరిలో ఉన్న ప్రజాస్వామ్యంలో సమర్థ నాయకులని ఎన్నుకుని అభివృద్ధి పథంలో ముందు వరసలో నిలవవచ్చు.

-దిడ్డి శ్రీకాంత్, హైదరాబాద్

### పెరిగిన ఉష్ణోగ్రతలు

భానుడి ప్రతాపం రోజురోజుకు పెరిగిపోతున్నది. ఈ వారంలో 43 డిగ్రీలసెలియస్స్ గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. చాలా జిల్లాల్లో ఎండ తీవ్రత ఎక్కువగా ఉండి వడగాల్పులు కూడా వీస్తున్నాయి. దీంతో ఎండలకు తట్టుకోలేక కొంత మంది రోడ్ల పైనే పడిపోతున్నారు. రాత్రి ఏడుగంటల వరకు కూడా వెలుతురు ఉంటుంది. రాబోవు రోజుల్లో మరింత ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ అంచనా వేస్తున్నది.

-సి.చంద్రశేఖర్ , నెల్లూరుజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# ప్రజాస్వామ్య సౌధానికి పునాదులు 'పత్రికలు'

**పత్రికలపై ఆంక్షలు ప్రజాస్వామ్యానికి విరుద్ధం. పత్రికలు మనగలిగితేనే ప్రభుత్వాలు సక్రమంగా పని చేయగలుగుతాయి. పత్రికా వ్యవస్థ మనుగడ సాగితేనే ప్రజలకు సక్రమ పాలన అందించబడుతుంది. అందుకే పత్రికా స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవాలి. పత్రికాస్వేచ్ఛ హరించబడితే ప్రపంచమే పతనమైపోయే ప్రమాదముంది. పత్రికా స్వేచ్ఛలేకుంటే నియంతృత్వం ప్రబలి ప్రజలు తమ హక్కులు కోల్పోతున్నారు. ఇలాంటి పరిస్థితులకు తావులేకుండా బాధ్యతాయుతమైన పత్రికా స్వేచ్ఛకు ఊపిరి పోయాలి.**



సుంకవల్లి సత్తిరాజు

పత్రికా స్వేచ్ఛ, భావ వ్యక్తీకరణ ప్రధాన లక్ష్యంగా ప్రతియేటా మే 3వ తేదీన ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవం జరుగుతున్నది. భావ స్వేచ్ఛ ప్రభుత్వాలను ప్రశ్నించే అధికారం, విమర్శించే అధికారం ప్రాథమిక మానవ హక్కు. దురదృష్టవశాత్తు నేటి ప్రపంచంలో నిజాయితీతో తమ బాధ్యతలు నిర్వర్తిస్తున్న నిస్వార్థపరులైన పాత్రికేయులు అనేక శిక్షలకు గురవుతున్నారు. కొంతమంది పరిశోధనాత్మక జర్నలిజంలో ప్రాణాలు కోల్పోతున్నారు. అనేకమైన మానసికమైన ఒత్తిళ్లతో, ఆర్థికపరమైన కష్టాలతో పత్రికా ప్రపంచం ఆటుపోట్లను ఎదుర్కొంటున్నది. పత్రికా రంగం భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతున్న నేపథ్యంలో 2024లో జరుగుతున్న ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవం పత్రికల మనుగడ కోసం, భావ స్వేచ్ఛ కోసం తగిన కార్యాచరణ ప్రణాళిక ప్రకటించాలి. పత్రికలు ఎలాంటి ఒడిదుడుకులు,ఒత్తిళ్లు లేకుండా పనిచేయడానికి,ప్రపంచస్థాయిలో ప్రయత్నాలు జరగాలి. పత్రికలకున్న బాధ్యతను, ప్రాధాన్యతను గుర్తించాలి. ప్రజాస్వామ్య సమాజాన్ని నిర్మించడానికి తగిన చట్టబద్ధమైన యంత్రాంగాన్ని రూపొందించుకోవడానికి అంతర్జాతీయ స్థాయిలో గట్టిప్రయత్నం జరగాలి. వైవిధ్య భరితమైన ప్రజావాణిని వినిపించడానికి, సమాచారాన్ని వ్యాప్తి చేయడానికి, లింగవివక్షతను సాధించడానికి, పర్యావరణం విషయంలో పత్రికలు నిర్వహించవలసిన బాధ్యతలను గురించి జరిగే ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవం అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్నది. పత్రిక అంటే నాలుగు మాటలతో, నాలుగు వార్తలతో నింపబడే కాగితం కాదు. పత్రిక అంటే ప్రపంచం నలుదిక్కులా జరిగే వాస్తవ సంఘటనలను ప్రజల కనుల ముందు సాక్ష్యాత్కరింప చేసే ఒక యదార్థ దర్శిని. వాస్తవాలకు అక్షరరూపం కల్పించి, సమాజాన్ని చైతన్యపరిచే ఒక జ్ఞాన దర్శిని. వాస్తవానికి ప్రతిరూపం. ప్రభుత్వాలకు, ప్రజలకు అనుసంధాన కర్త పత్రిక. పత్రికలు లేని ప్రపంచ ప్రస్థానం అజ్ఞానాంధకారమనే అగాదాల్లో పడి కొట్టుమిట్టాడుతూ, నడిసంద్రంలో పయనించే చుక్కాని లేని నావ వంటిది. సమాజానికి మార్గ నిర్దేశనం చేసే అతి శక్తివంతమైన అక్షరాయుధం పత్రిక. ఈ రోజు ప్రపంచంలోని అత్యధిక శాతం ప్రజలంతా స్వేచ్ఛగా జీవించగలుగుతున్నారంటే దానికి పత్రికలే ప్రధాన కారణం. ప్రజాస్వామ్యవ్యవస్థలు అంకురించడానికి, ధరిత్రిపై ఈ మాత్రమైనా స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు ప్రసరించడానికి పత్రికారంగమే పరోక్ష కారణం. సైనిక పదఘట్టనలతో మానవ హక్కులు అణగద్రొక్కబడుతున్న కాలంలో ఎంతో మంది నియంతల ఏలుబడిని ప్రశ్నించి, సైనిక పాలనను అంతమొందించిన ఉజ్వలమైన చరిత్ర పత్రికలకుంది. పరాయి పాలకుల చెంత దాస్యం చేసే పరాధీనత్వం నుండి విముక్తి కలిగించి, ప్రపంచంలోని పలు దేశాల ప్రజలకు స్వేచ్ఛా వాయువులందించడంలో ప్రధాన భూమిక వహించిన పత్రికా రంగం విశిష్టతను మరువరాదు. భయమంటే అర్థం తెలియని మహామహులకు ముచ్చెమటలు పట్టించిన మహాయుధం పత్రిక. వెయ్యి తుపాకుల కంటే నాలుగు వ్యతిరేక పత్రికలకు భయపడతానన్న నెపోలియన్ మాటలు అక్షర సత్యాలు. పత్రికను పదివేల సైన్యంతో పోల్చిన నార్లవారి మాట నిండైన నిజం. జ్ఞానం లేని జీవితం నిరర్థకం. చైతన్యం లేని సమాజం శూన్యసదృశ్యం.పత్రికలు లేనిసమాజం అభివృద్ధికి శరాఘాతం. సృష్టిలో అపారమైన తెలివితేటలు గల మానవుడు ఇతర జీవరాశుల కంటే విభిన్నం. మానవుడు విచక్షణతో, వివేకంతో ఉన్నతమైన ఆలోచనలను అలవరచుకుని, ఇతరులకు అపకారం చేయకుండా సన్మార్గంలో నడవడానికి మన సమాజంలో నాటి పెద్దలు కొన్ని విధి విధానాలు రూపొందించారు. కాలక్రమేణా ప్రజలు సక్రమంగా జీవించడానికి కొన్ని చట్టబద్ధమైన వ్యవస్థలు రూపొందాయి. ప్రభుత్వాలు, చట్టాలు, న్యాయవ్యవస్థలు ఏర్పడ్డాయి.




ప్రజల స్వేచ్ఛను హరించే రాచరిక,నియంతృత్వ పోకడలకు వ్యతిరేకంగా జరిగిన అనేక ఉద్యమాల ఫలితంగా పలుదేశాల్లో ప్రజాస్వామ్యం ఏర్పడింది. ప్రజల కోసం ఏర్పడిన ప్రజాస్వామ్య వ్యవస్థలో కూడా ప్రజలు స్వేచ్ఛను కోల్పోతే మానవ హక్కులు సందిగ్ధంలో పడతాయి. మానవ ఆయుః ప్రమాణం అనంతమైనది కాదు. స్వేచ్ఛ లేని జీవితం జీవశ్చవం లాంటిది. ఇప్పటికీ కొన్ని దేశాల్లో ప్రజాస్వామ్యంలేదు. నియంతల కరకు పాదాల కింద ప్రజల హక్కులు హరించబడుతున్నాయి. పత్రికా స్వేచ్ఛ అడుగంటింది. ప్రజలకు సమాచారం తెలుసుకునే హక్కు లేదు. ప్రశ్నించే గొంతులు మూగబోయి కలమెత్తిన పాత్రికేయుల కరాలు అచేతనమైపోతున్నాయి. కొన్ని దేశాల్లో జరిగే సంఘటనలు ఇప్పటికీ బాహ్య ప్రపంచానికి వెల్లడి కావడం లేదు. పత్రికా స్వేచ్ఛ నిర్ద్వంద్వంగా హరించబడుతున్నది. పత్రికా స్వేచ్ఛ వలన పాలకులు, అధికారులు, జవాబుదారీతనం, పారదర్శకతతో పని చేయగలుగుతారు. సమాజ పురోభివృద్ధిలో పత్రికల పాత్ర అత్యధికం. ఎక్కడైతే పత్రికా స్వేచ్ఛ అణగదొక్కబడుతుందో, ఎక్కడైతే పత్రికలపై నియంత్రణ కొనసాగుతుందో అక్కడ ప్రజాస్వామ్యం మనలేదు. భావ స్వేచ్ఛ ఉండదు. నియంతృత్వం ప్రబలుతుంది. అంతిమంగా ప్రజలు పరాజితులుగా మిగులుతారు.అయితే ప్రజాస్వామ్య దేశాల్లో సైతం ప్రజల హక్కులు హరించబడడం ఆందోళనకరం. ప్రజల హక్కులను పరిరక్షించడానికి పలు యంత్రాంగాలు ఏర్పడ్డాయి. ప్రజలకు సమాచారాన్ని అందిస్తూ, ప్రభుత్వాలు చేస్తున్న మంచి చెడులను విశ్లేషించి, ప్రజాప్రయోజనాల పరిరక్షణలో కీలక బాధ్యత వహిస్తున్న అత్యంత ప్రధానమైన వ్యవస్థ పత్రికా రంగం. ప్రభుత్వాల తప్పులను ఎండగట్టి, ప్రభుత్వ యంత్రాంగాల్లోని లొసుగులను ఎత్తిచూపి, ప్రజలకు సమాచారాన్ని అందించి, సమాజ పురోభివృద్ధిలో తనవంతు పాత్ర పోషిస్తున్న పత్రికా రంగాన్ని ప్రపంచానికి వెన్నెముకలా భావించడంలో అతిశయోక్తి లేదు. భావ ప్రకటనా స్వేచ్ఛలో ఒక భాగం పత్రికా స్వేచ్ఛ. కాబట్టి పత్రికా స్వేచ్ఛ కూడా ఒక రాజ్యాంగ హక్కుగా పరిగణించాలని గతంలో సుప్రీంకోర్టు తనతీర్పును వెలువరించింది. అయితే ప్రపంచంలో నానాటికీ పత్రికా స్వేచ్ఛ అడుగంటుతున్నది. పత్రికా రంగంపై దాడులు పెరుగుతున్నాయి. కొంతమంది పాత్రికేయులు వాస్తవాలను వెలికితీసే క్రమంలోఅనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఇన్వెస్టిగేటివ్ జర్నలిజంలో అనేక మంది తమ ప్రాణాలను సైతం పణంగా పెడుతున్నారు. గతంలో ఆఫ్రికాలో జర్నలిస్టులపై జరిగిన దాడులకు నిరసనగా అనేక ఉద్యమాలు జరిగాయి. కొలంబియా రాజధాని 'బోగోటా'లో 1986వ సంవత్సరం డిసెంబరు 17వ తేదీన కొలంబియన్ వార్తా పత్రిక సంపాదకుడు 'గులెర్మో కానో ఇసాజా'ను మాదకద్రవ్యాల ముఠా పైశాచికంగా తన పత్రికా కార్యాలయం ముందే హత్య చేసింది.మాదక ద్రవ్యాల చీకటి సామ్రాజ్యానికి వ్యతిరేకంగా వార్తలు రాసినందుకు గులెర్మోకానో హత్య జరిగింది. ఈ సంఘటన పత్రికా రంగాన్ని ఒక కుదుపు కుదిపింది.పాత్రికేయ ప్రపంచంలో ఇలాంటి అవాంఛనీయ ధోరణులను అరికట్టి, పత్రికా రంగాన్ని కాపాడుకోవాలనే లక్ష్యంతో 1991వ సంవత్సరంలో నమీబియా రాజధాని 'విండ్‌హోక్' నగరంలో పత్రికారంగం ఏకోన్ముఖమై పత్రికా స్వేచ్ఛకు సంబంధించి పలు తీర్మానాలు చేయడం జరిగింది. పత్రికా స్వేచ్ఛ కోసం ఐక్యరాజ్యసమితి జనరల్‌అసెంబ్లీ 1993వ సంవత్సరంలో విండ్‌హోక్ సమావేశాల తీర్మానాలను ఆమోదించి, ప్రతి సంవత్సరమే 3వ తేదీన ప్రపంచ పత్రికా స్వేచ్ఛాదినోత్సవం జరపాలని నిర్ణయించింది. పత్రికా స్వేచ్ఛకు సంబంధించిన ప్రాథమిక సూత్రాలు,పత్రికాస్వేచ్ఛ ప్రపంచమంతా నెలకొల్పడం, మీడియా స్వేచ్ఛపై జరిగేదాడులను నిరోధించడం,పాత్రికేయుల భద్రత, కర్తవ్యనిర్వహణలో అసువులుబాసిన జర్నలిస్టులకు బాసటగానిలవడం, పత్రికాదినోత్సవ ప్రధాన చర్చనీయాంశాలు.పత్రికలపై ఎలాంటి ఆంక్షలు ఉండకూడదు.స్వతంత్రంగా స్వేచ్ఛగా పనిచేయగలగాలి. వాస్తవాలను వెలికితీసి, అన్యాయంపై పోరాటం చేయాలని పలువురు విజ్ఞుల సూచన. భారతదేశంలో కూడా ఎమర్జెన్సీ సమయంలో పత్రికలపై అనేక ఆంక్షలు విధించారు.పత్రికలపై ఆంక్షలు ప్రజాస్వామ్యానికి విరుద్ధం. పత్రికలు మనగలిగితేనే ప్రభుత్వాలు సక్రమంగా పనిచేయగలుగుతాయి. పత్రికా వ్యవస్థ మనుగడ సాగితేనే ప్రజలకు సక్రమపాలన అందించబడుతుంది.అందుకే పత్రికా స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవాలి. పత్రికాస్వేచ్ఛ హరించబడితే ప్రపంచమే పతనమైపోయే ప్రమాదముంది. పత్రికా స్వేచ్ఛ లేకుంటే నియంతృత్వం ప్రబలి ప్రజలు తమ హక్కులుకోల్పోతున్నారు.ఇలాంటి పరిస్థితులకు తావులేకుండా బాధ్యతాయుతమైన పత్రికాస్వేచ్ఛకు ఊపిరిపోయాలి. ●

# మంచినీరు కరవాయె, మద్యపానం ప్రియమాయె

రావుశ్రీ

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి అనేక పార్టీలు సుమారు 78 సంవత్సరాల పాటు పాలించినా దేశంలో అందరికీ మంచినీరు అందించడంలో విఫలం చెందాయి. కానీ దేశంలో అన్ని ప్రాంతాలకు మాత్రం మద్యపానం అందించడంలో సఫలం అయ్యాయి అని చెప్పవచ్చు. దీనికితోడు ధూమపానం, వివిధ రూపాల్లో మత్తుపదార్థాలు, పానీయాలు కూడా అన్ని చోట్లా లభ్యం అవుతున్నాయి. మరి సర్కారు వారు చేసిన చట్టాలుఎంత బలహీనంగా అమలు అవుతున్నాయో అందరికీ తెలిసిందే. దీనికి ప్రధాన కారణం అమలులో చిత్తశుద్ధి లేదు. ఎక్కువ మంది ప్రజాప్రతినిధులు వ్యాపారవేత్తలే అని గణాంకాలు చెబుతున్నాయి. దేశంలో ఉన్న దాదాపు అన్ని రాష్ట్రాలకు ప్రధాన ఆదాయ వనరు మద్యపానంపై వచ్చే రాబడే. ప్రభుత్వాలే అధికారికంగా మద్యపాన వ్యాపారానికి ప్రోత్సాహం ఇస్తున్నాయి అని చెప్పవచ్చు. పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలు, యువత బతుకులు దుర్భరంగా మారడానికి కారణం మద్యపానమే. దీనికి ప్రధాన కారణం దాదాపు ప్రతీ గ్రామంలో బెల్ట్‌షాపులు ద్వారా అక్రమ మద్యపాన వ్యాపారం జరుగుతోంది. దీనికి రాజకీయ నాయకుల అండదండలు పుష్కలంగా ఉన్నాయి. ఇక పట్టణ, నగర ప్రాంతాల్లో కొన్ని మేజర్ గ్రామాల్లో ప్రభుత్వాలే మద్యపాన వ్యాపారానికి లైసెన్స్, టెండర్లు పిలిచి మరీ ప్రోత్సహిస్తూ ఆదాయాన్ని సముపార్జన చేస్తున్నాయి. కొత్త, కొత్త బ్రాండ్‌లతో స్వతహాగా తయారు చేసి మరీ అమ్మటం మరో గమ్మత్తైన విషయం. పైకి మాత్రం మద్యపానం, ధూమపానం ఆరోగ్యానికి హానికరం అని తెలుపుతూ, అదే సమయంలో అందరికీ అందుబాటులోకి తేవడం వెనుక మర్మం ఇకనైనా అందరూ గ్రహించాలి. అదే ప్రతీ గ్రామంలో మంచినీటి సౌకర్యం కల్పించాలంటే ప్రభుత్వాలు కప్పదాటు ధోరణి అవలంబించడం జరుగుతుంది. నదులకు ఆనకట్టలు కట్టాలన్నా, ఇసుక మేటలు తొలగించాలన్నా, చెరువులు పూడికలు తీయించాలన్నా ఏదో సాకు చెప్పుతూ ప్రజలకు, పశువులకు, వ్యవసాయానికి నీళ్లు అందించకుండా కాలం గడుపుతున్నారు.అదే మద్యం సరఫరాకు ఆటంకం లేకుండా చేయడం గమనార్హం.



ఇక ప్రస్తుతం ఎండాకాలంలో మంచినీళ్లు దొరక్కపోవచ్చు. కానీ మద్యం మాత్రం ఎల్లవేళలా అందుబాటులో ఉంటుంది. ప్రభుత్వాలకు ఎన్ని వేల కోట్ల రూపాయల ఆదాయం వస్తుందో? ఇక ఈ ఎండాకాలం, ఎన్నికల సీజన్ ప్రభుత్వాలకు ఎంత ఆదాయమో, ఎంత ఆనందమో మాటల్లో చెప్పలేం. ఇదంతా సామాన్య ప్రజలను దోపిడీ చేయడమే కదా? అనేక కుటుంబాలు ఛిద్రం కావడానికి ప్రభుత్వాలే కారణం కదా. ముఖ్యంగా ఏ ప్రజలకైతే ఉచితాలు సంక్షేమ పథకాల పేరుతో వివిధ పథకాలు అందిస్తున్నారో, అదే ప్రజల కష్టార్జితాన్ని ఈ ప్రభుత్వాలు మద్యపానం ధూమపానం రూపంలో తిరిగి దోచుకొనుట ఏ రకమైన సంక్షేమ రాజ్యమో ఈ పాలకులే తెలపాలి. ప్రభుత్వాలు తమ బలహీనతను ఆసరాగా తీసుకుని కష్టార్జితాన్ని దోచుకుంటున్నారు అని గ్రహించాలి. కనీసం ఈ ఎన్నికల సమయంలోనైనా వాస్తవాలు గ్రహించి, తమ భవిష్యత్తును ఓటును సద్వినియోగం చేసుకోవడం ద్వారా సరిదిద్దుకోవడానికి ప్రయత్నాలు చేయాలి. తాము ఆర్థికంగా, ఆరోగ్యపరంగా చితికిపోవడానికి ప్రధాన కారణం ప్రభుత్వాలు ప్రోత్సాహంతో అందరికీ అందుబాటులోకి తెస్తున్న మద్యపానమే అని గ్రహించాలి. ప్రభుత్వాలు ప్రజలకు అవసరమైన కూడు, గూడు, గుడ్డ, మంచినీరు, విద్య, వైద్యం, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలి తప్ప అందరికీ అందుబాటులో మద్యపానం,ధూమపానం మత్తుపదార్థాలు కాదని ప్రస్తుత ప్రభుత్వాలకు తమఓటు ద్వారా ప్రజలు తెలియపరచాలి. ఏ రాజకీయ పార్టీలు, నాయకులు ప్రజల కష్టసుఖాల్లో, మంచిచెడ్డల్లో తమ వెంటఉంటున్నారో అటువంటి ప్రజాసంఘాల నాయకులకు అండగా నిలవాలి. ఓటును సద్వినియోగం చేసుకోవాలి. ప్రజావ్యతిరేక విధానాలకు పోరాటం చేస్తున్న ప్రజాపార్టీలకు అధికారం అందించాలి. ప్రభుత్వరంగ సంస్థలను కాపాడే వారికి, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడే ప్రజాస్వామ్య నాయకులకు వత్తాసు పలకాలి.కనీసం ప్రజలకు మంచినీరు అందించే వారికి, ఉపాధి అవకాశాలు కల్పించే వారికి అండదండలు అందించుట సమంజసం అని అందరూ ఆలోచన చేయాలి. ముఖ్యంగా చదువుకున్నవారు ఆలోచన చేయాలి. పదిమందికి అవగాహన కల్పించాలి. ఎన్నికలవేళ మంచి ప్రజాతీర్పు ఓటు ద్వారా అందించాలి. ●

# బయోఫ్యూయెల్‌కు కరవైన ప్రోత్సాహం

రామకిష్టయ్య సంగనభట్ల

మండించినప్పుడు శక్తిని ఉత్పత్తి చేసే పదార్థాన్ని ఇంధనం అంటారు. ఇంధనం వాడకం నిత్యకృత్యం. వాహనాలు నడవడానికి, విద్యుత్ ఉత్పత్తి చేయడానికి, వంట చేయడానికి ఇలా ఇంధనం ఎన్నోరకాలుగా ఉపయోగపడుతున్నది. మనం ప్రతిక్షణం ఎన్నో రకాల ఇంధనాలపై ఆధారపడి జీవిస్తున్నాం. నీరు, పెట్రోలు, డీజిల్, బొగ్గు, విద్యుత్, కట్టెపుల్లలు సహా ఎన్నోరకాల ఘన,ద్రవ,వాయు ఇంధనాలు, యురేనియం, థోరియం వంటి అణు రసాయన ఇంధనాలు నిత్యజీవితంలో పెనవేసుకునిపోయాయి. నిత్యజీవితంలో ఇంధనాలుగా ఉపయోగపడుతున్నాయి. సంప్రదాయ ఇంధన వనరులైన బొగ్గు, పెట్రోల్, డీజిల్, అణు ఇంధనాలు ప్రకృతిలో పరిమితంగా మాత్రమే లభిస్తాయి. వాటిని ప్రస్తుతం వినియోగిస్తున్నట్లుగా విపరీతంగా వినియోగిస్తే ప్రమాదం తప్పదు. అవసరాలకు మించి వినియోగం చేస్తూపోతే, భవిష్యత్తు అంధకారమే. అందుకే సంప్రదాయేతర ఇంధన వినియోగం ప్రత్యామ్నాయ మార్గంగా చేసుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. పెట్రోల్, డీజిల్ గ్యాసులకు బదులుగా బయో ఇంధన వనరులను, బయోడీజిల్, బయోగ్యాస్ వంటి ఇంధనవనరులపై ఆధారపడడం వల్ల భవిష్యత్తు తరాలకు మేలు చేసినవారమవుతాం. 19వ శతాబ్ది నుండి శిలాజ ఇంధన వాడకం ప్రపంచవ్యాప్తంగా పెరిగిపోయింది. పరిశ్రమల్లో బాయిలర్లలో, థర్మోపవరు ప్లాంటు బాయిలరులో బొగ్గు వాడకం ఎక్కువ. పెట్రోలు, డీజిల్‌ను ఇంధనంగా వాడే వాహనాలు విపరీతంగా పెరిగిపోయాయి. అందువలన శిలాజ ఇంధనాల నిల్వలు త్వరగా కరిగి, తరిగిపోతున్నాయి. ఇలాగే శిలాజ ఇంధవాడకం కొనసాగితే కొన్ని వందల సంవత్సరాల తరువాత శిలాజ నిల్వలు తరిగిపోతూ బైకులు, కార్లు, బస్సులు, ట్రక్కులు, విమానాలు, ఓడలు ఏవి కదలవు. మళ్లీ మాన వుడు ఎద్దుల బండ్లను,గుర్రపు బళ్లను, సైకిళ్లను వాడవలసి ఉంటుంది. కనుక కొంత మేరకు పెట్రోలియం ఇంధనాల వాడకం తగ్గించే నేపథ్యంలో ఈజీవ ఇంధనాలవైపు ప్రపంచ దృష్టి మళ్లింది. చెట్ల గింజల నుండి తీసిన కొన్ని నూనెలు ఆహారయోగ్యంకాదు. ఉదాహరణకు వేప, కానుక, జట్రోఫా వంటి అనేక నూనెలు ఆహారయోగ్యం కాదు. ఈ నూనెలను ఆల్కహాల్‌సిస్ అనబడు ఎస్టరిఫికేషన్ రసాయన చర్యద్వారా బయోడీజిల్‌గా పరివర్తించి,పదిశాతం వరకు డీజిల్‌లో కలిపి డిజిల్‌ను ఇంధనంగా వాహనాల్లో వాడటం వలన డీజిల్ వాడకాన్ని చాలావరకు తగ్గించవచ్చు. డీజిల్‌తో నడిచే వాహనాల్లోని అంతర్గత దహన యంత్రం కార్బోరేటరులో తగు మార్పులు చేసిన నేరుగా బయోడిజిల్‌ను వాడవచ్చును. అలాగే డీజిల్‌తో నడిచే రైలు ఇంజనులలో బయోడీజిల్‌ను వాడటం వలన కూడా డీజిల్ వాడకాన్ని గణనీయంగా తగ్గించవచ్చు. పశువుల పేడ, మూత్రాలను ఉపయోగించి బయోగ్యాస్ ఉత్పత్తిని కొన్ని దశాబ్దాలుగా ఉత్పత్తి చేస్తున్న విషయం తెలిసిందే. అలాగే ఏదైన జీవద్రవ్య ఘన ఇంధనాన్ని తక్కువ ఆక్సిజన్ అందేలా, లేదా ఆక్సిజన్‌రహిత వాతావరణంలో 450 డిగ్రీల సెల్సియస్ వద్ద మండించడం వలన జీవ వాయు ఇంధనం ఏర్పడుతుంది. భారత గత యూపిఏ ప్రభుత్వం పెట్రోలియం ఉత్పత్తుల దిగుమతి వ్యయం తగ్గించడం, వాతావరణ కాలుష్య నివారణకు విలువైన విదేశీ మారకద్రవ్యం మదింపుకోసం జీవ ఇంధనాల ఉత్పత్తులపై ప్రధానంగా దృష్టినిలిపింది. ఇంధన భద్రతే విదేశాంగ విధానాలను నిర్ణయాత్మకంగా ప్రభావితం చేస్తున్న ప్రస్తుత కాలంలో శిలాజ ఇంధనాల నిల్వలు రోజురోజుకూ అడుగంటిపోతున్న కారణంగా కాక,భూ ఉష్ణోగ్రత వ్యాకోచనానికి దారి తీస్తున్న బొగ్గుపులుసు వాయువుల విడుదలను అరికట్టడానికి, ప్రత్యామ్నాయ ఇంధన వనరులను అభివృద్ధి చేయడం అనివార్యంగా భావించింది. శిలాజ ఇంధనాలకు ప్రత్యామ్నాయంగా జీవ ఇంధనాలు అన్నివిధాలా లాభసాటిగా గుర్తించారు. శిలాజ ఇంధనం పెట్రోలుస్థానంలో కర్బనం తక్కువగా ఉండే బయోడీజిల్ ప్రత్యామ్నాయ రవాణా ఇంధనంగా అభివృద్ధిచేసే దిశలో ముమ్మర ప్రయత్నాలు జరుగుతున్న తరుణంలో బయోఇంధన ఉత్పత్తులపై దృష్టి నిలిపింది. బయోడీజిల్ విపణి అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని భావించి, నిర్ధారించి చమురు ధరలు పెరిగిపోవడాన్ని దృష్టిలో ఉంచుకొని భారతదేశంలో బయోడీజిల్ అభివృద్ధికి పెద్ద ఎత్తున ప్రోత్సాహం అందించే దిశగా కృషి చేసింది. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం ఇటీవలి కాలంలో పునరుత్పాదక ఇంధన పథకాలకు విశేష కృషిచేసింది. స్వచ్ఛమైన శిలాజ ఇంధనాలను, పర్యావరణహితమైన ఇంధనాలను తగిన పరిమాణంలో అందుబాటులో ఉంచుకోవడానికి, ప్రాధాన్యం ఇచ్చింది. దేశం లో సులభతర వాణిజ్య నిర్వహణకు ఎంతోచేయూత అంది స్తున్నది.ఇంధన పేదరికాన్ని అంతంచేసే దిశగా, స్వచ్ఛమైన శిలాజ ఇంధనాలను, పర్యావరణహితమైన ఇంధనాలను తగిన పరిమాణంలో అందుబాటులో ఉంచుకోవడానికి మార్గ నిర్దేశం చేసింది. అన్ని ఇంధనవ్యవస్థల్లో డిజిటల్ సృజనాత్మక పరిజ్ఞానాన్ని ప్రోత్సహించడం తదితర అంశాలపై ప్రభుత్వ దృష్టి కేంద్రీకృతం చేసింది. ●

# ప్రైవేటు ఆస్తి జాతీయవనరు అవుతుందా!




## సుప్రీంకోర్టులో వాదోపవాదాలు.. తీర్పు వాయిదా

**న్యూఢిల్లీ, మే2:** వ్యక్తుల ప్రైవేట్ ఆస్తులను సమాజ ఉమ్మడి ఆర్థిక వనరులుగా పరిగణించడం చట్టబద్ధమేనా అనే న్యాయపరమైన అంశంపై తీర్పును సుప్రీంకోర్టు రిజర్వు చేసింది. ప్రైవేట్ ఆస్తిని సమాజ హితం కోసం ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం రాజ్యాంగ అధికారం 39(బి) ప్రకారం చెల్లుబాటు అవుతుందా కాదా అనే మీమాంసను తేల్చే విషయం దీర్ఘకాలంగా సర్వోన్నత న్యాయస్థానం ముందు ఉంది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని 9 మంది జడ్జిల ధర్మాసనం ఇటీవల దీనిపై విచారణను కొనసాగించింది. ప్రైవేట్ ఆస్తులు అన్నింటినీ సమాజ ఉమ్మడి ఆర్థిక వనరులుగా నిర్ణయిస్తే భవిష్యత్తులో ఏమీ మిగలదని ధర్మాసనం అభిప్రాయపడింది. సమాజ హితం పేరుతో వ్యక్తుల ఆస్తులన్నింటినీ ప్రభుత్వాలు స్వాధీనం చేసుకుంటాయంది. అదే జరిగితే మనదేశంలో పెట్టుబడులు పెట్టేందుకు ప్రైవేట్ వ్యక్తులెవరూ ముందుకురారని హెచ్చరించింది.

సీనియర్ న్యాయవాది గోపాల్ శంకరనారాయణన్ దీనికి అభ్యంతరం తెలుపుతూ ప్రైవేట్ ఆస్తులను సమాజ ఉమ్మడి ఆర్థిక వనరులుగా పరిగణించవచ్చా అనే విషయానికే ధర్మాసనం పరిమితం కావాలని, ఆర్థిక వనరుల పరిధి లోతుల్లోకి వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. సమాజ ఉమ్మడి ఆర్థిక వనరుల నిర్వచనం పరిధిలోకి ప్రైవేట్ ఆస్తులు కూడా వస్తాయా అనే కోణంలో పరిశీలిస్తే సరైన సమాధానం లభిస్తుందని పేర్కొన్నారు. 2019 టీకా తయారీ పరిశ్రమను స్థాపించినప్పుడు అది ప్రైవేట్ ఆస్తే. కొవిడ్ విజృంభణ తర్వాత ఆ టీకా పరిశ్రమను జాతీయ వనరుగా భావించామని, అత్యవసర పరిస్థితుల్లో దేశ ప్రజల కోసం వినియోగించుకున్నామని తెలిపారు.

ప్రైవేట్ వనరులోకి ఎవరైనా ప్రవేశించవచ్చు. అయితే అది ఎంత వరకు, ఏ స్థాయి వరకు అనేది ముఖ్యం. దీనిని నిర్ణయించే బాధ్యతను చిన్న ధర్మాసనాలకు అప్పగించడమే సముచితం అని గోపాల్ శంకరనారాయణన్ సూచించారు. మనదేశంలో స్థాపించిన విదేశీ పారిశ్రామికవేత్తల టీకా తయారీ యూనిట్‌ను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటే పరిస్థితి ఏమిటని ధర్మాసనం ప్రశ్నించింది. అప్పుడు విదేశీయులు ఎవరూ మన దేశంలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు రాకపోవచ్చని ప్రధాని న్యాయమూర్తి అన్నారు. సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా తదితరులు వాదనలు వినిపించారు. అనంతరం ధర్మాసనం తీర్పును రిజర్వులో ఉంచినట్లు తెలిపింది.

ఈ కేసులో ప్రధాన పిటిషనర్ ముంబయికి చెందిన ప్రాపర్టీ ఓనర్స్ అసోసియేషన్. మరో 15 పిటిషన్లుకూడా ఇదేవిషయమై దాఖలయ్యాయి. సిజెఐ నేతృత్వంలోని ధర్మాసనంలో జస్టిస్ హృషికేశ్‌రాయ్, జస్టిస్ బి.వినాగరత్న, జస్టిస్ సుధాంశు ధూలియా, జస్టిస్ జె.బి.పార్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్ర, జస్టిస్ రాజేశ్ బిందల్, జస్టిస్ సతీశ్‌చంద్రశర్మ, జస్టిస్ అగస్టీన్ జార్జి మసీహ్ సభ్యులుగా ఉన్నారు.



## జాబిల్లిపై మన ల్యాండర్, రోవర్ ఇప్పుడు ఎలా ఉన్నాయంటే..

### తాజా ఫొటోలు విడుదల చేసిన ఇస్రో!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 2:** చంద్రయాన్ -3 మిషన్‌లో భాగంగా భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) విక్రమ్ ల్యాండర్‌ను, అందులో ప్రగ్యాన్ రోవర్‌ను జాబిల్లిపైకి పంపించిన విషం తెలిసిందే. చంద్రుడిపై విజయవంతంగా దిగి విక్రమ్ ల్యాండర్ చరిత్ర సృష్టించింది. ప్రగ్యాన్ రోవర్ బయటకు వచ్చి జాబిల్లి ఉపరితలం పొటోలను పంపించింది. చంద్రుడి ఉపరితలంలపై నిర్ణీత ప్రదేశాన్ని చుట్టిరావడం కూడా సక్సెస్‌ఫుల్‌గా పూర్తి చేసింది. దీంతో చంద్రయాన్ 3 విజయవంతమైందని ఇస్రో సైంటిస్టులు ప్రకటించారు. సుమారు పద్నాలుగు రోజుల పాటు విక్రమ్, ప్రగ్యాన్‌లతో టచ్‌లో ఉన్న ఇస్రో.. చంద్రుడిపై రాత్రికాగానే వాటిని స్లీప్ మోడ్‌లోకి పంపించింది. పక్షం రోజుల తర్వాత తిరిగి కాంటాక్ట్ అయ్యేందుకు ఇస్రో శాస్త్రవేత్తలు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. జాబిల్లి ఉపరితలంపై రాత్రి పూట మైనస్ 200 డిగ్రీల దాకా ఉష్ణోగ్రతలు పడిపోతాయని, దీంతో విక్రమ్ ల్యాండర్, ప్రగ్యాన్ రోవర్‌ల లోపల అమర్చిన పలు పరికరాలు దెబ్బ తిన్నాయని తెలిపారు. సూర్యరశ్మితో సోలార్ ప్యానెళ్ల ద్వారా వాటిని రీచార్జ్ చేసేందుకు ప్రయత్నించినా ఉపయోగం లేకుండా పోయిందన్నారు. అయితే, విక్రమ్, ప్రగ్యాన్‌ల ప్రయోగం వెనక తమ లక్ష్యం జాబిల్లిపై సేఫ్‌గా ల్యాండవడమేనని, రోవర్‌తో చిన్నపాటి ప్రయోగాలను విజయవంతంగా చేశామని వివరించారు. దీంతో చంద్రయాన్ -3 ప్రయోగ లక్ష్యంనెరవేరిందన్నారు. ఇస్రో విజయానికి గుర్తుగా అవి రెండూ చంద్రుడి ఉపరితలంపై ఎప్పటికీ ఉండిపోతాయని తెలిపారు.

# 400మంది మహిళలపై ప్రజ్వల్ అఘాయిత్యం



## రాహుల్ సంచలన ఆరోపణ!

**శివమొగ్గ,ఏప్రిల్ 2:** హసన ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ దాదాపు 400 మంది మహిళలపై అఘాయిత్యానికి పాల్పడ్డారని రాహుల్ గాంధీ ఆరోపించారు. మాజీ ప్రధాని దేవగౌడ మనమడు, హసన ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణపై రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. దాదాపు 400 మంది మహిళలపై ప్రజ్వల్ అఘాయిత్యానికి పాల్పడ్డారని, వారి వీడియోలు చిత్రీకరించాడని అన్నారు. అటువంటి వ్యక్తికి ఓట్లు వేయాలని కోరిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ .. దేశ మహిళలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. శివమొగ్గలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్న ఆయన ప్రజ్వల్‌ను మాస్ రేపిస్ట్‌గా పేర్కొన్నారు. ప్రజ్వల్ రేవణ్ణ 400 మంది మహిళలపై అఘాయిత్యానికి పాల్పడి, వారి వీడియోలు చిత్రీకరించాడు. ఇది సెక్స్ కుంభకోణం కాదు. ఇది అతిపెద్ద అత్యాచార ఘటన ఓట్ల గురించి వాళ్లు అడుతున్నప్పుడు ప్రజ్వల్ ఏం చేశాడో ప్రతి మహిళ తెలుసుకోవాలి. అతడి గురించి ప్రధానికి ముందే తెలుసు అటువంటి వ్యక్తికి కర్ణాటక వేదికగా మోడీ మద్దతు పలికారు‘ అని రాహుల్ గాంధీ ఆరోపించారు. ప్రజ్వల్ ఒక మాస్ రేపిస్ట్ అని బిజెపికి చెందిన ప్రతీ ఒక్క నేతకు తెలుసునని రాహుల్ గాంధీ ఆరోపించారు. అయినప్పటికీ అతడు మద్దతు పలకడమే కాకుండా అతడి పార్టీతో పొత్తుపెట్టుకున్నారని విమర్శించారు.

అటువంటి వ్యక్తికి ప్రచారం చేసినందుకు గాను దేశంలో ప్రతీ మహిళకుప్రధాని మోడీ, అమీత్‌షా సహా బిజెపి నేతలు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మరోవైపు ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ, ఎమ్మెల్యే రేవణ్ణ లైంగిక దౌర్జన్యం అభియోగాలపై కేసు నమోదైంది. దీనిపై పూర్తిస్థాయి విచారణ చేపట్టేందుకు కర్ణాటక ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసింది కేసు విచారణకు హాజరు కావాలని వీరిద్దరికీ సిట్ ఇప్పటికే నోటీసులు జారీ చేసింది. వారం రోజుల సమయం కావలని ప్రజ్వల్ చేసిన విజ్ఞప్తిని తోసిపుచ్చిన దర్యాప్తుబృందం.. ఆయనపై తాజ లుక్అవుట్ నోటీసు జారీ చేసింది.

# కొడుకుతోపాటు తండ్రిపైనా లైంగిక హింస ఫిర్యాదులు



## ప్రజ్వల్‌రేవణ్ణ తండ్రి హెచ్‌డి రేవణ్ణపైనా సిట్ ఫోకస్

**బెంగళూరు, మే 2:** జెడిఎస్ సీనియర్ నాయకుడు హెచ్‌డి రేవణ్ణ కుమారుడు ప్రజ్వల్‌రేవణ్ణ ఇప్పటికే లైంగిక హింస కేసులో ఇరుక్కుని విదేశాల్లో ఉన్న తరుణంలో ఇపుడు తండ్రికూడా లైంగిక హింస కేసులో ఇరుకునపడ్డారు. తన ఇంట్లో జరిగిన హవన్ కార్యక్రమం జరిగిన తర్వాతరోజే జెడిఎస్ సీనియర్‌నేత, మాజీ మంత్రి హెచ్‌డి రేవణ్ణ ఒక లైంగికహింస కేసులో ఉన్నట్లు బయటపడింది. ఇందుకు సంబంధించిన భారీఎత్తున విడియోలు, ఫోటోలు కూడా వచ్చాయని చెపుతున్నారు. ఇప్పటికే రెండువేలకు పైగా విడియోలు, ఫోటోలు తన కుమారుడు ప్రజ్వల్‌రేవణ్ణకు సంబంధించి విడుదలయి పార్టీపరంగా తీవ్రచిక్కుల్లో ఇరుకున్నారు. పార్టీకూడా ప్రజ్వల్‌రేవణ్ణను సస్పెండ్‌చేసింది. అంతేకాకుండా కర్ణాటక ప్రభుత్వం ఈ కేసు విచారించేందుకు సిట్‌ఏర్పాటుచేసింది. కర్ణాటక మహిళా కమిషన్‌కూడా ప్రజ్వల్ విషయమై తీవ్రంగా పరిగణిస్తోంది. ఒకమహిళ ఇచ్చిన ఫిర్యాదుప్రకారం చూస్తేప్రజ్వల్ రేవణ్ణ ఆయన తండ్రి హెచ్‌డి రేవణ్ణ కూడా తనను లైంగికంగా హింసించారని తెలిపింది. జెడిఎస్ వ్యవస్థాపకులు మాజీ ప్రధాని హెచ్‌డి దేవేగౌడ మనుమడే ప్రజ్వల్‌రేవణ్ణ, ప్రజ్వల్ హెచ్‌డిరేవణ్ణ కుమారుడు.

తనకు సమాచారం తెలిసిందని, ఎలాంటి పరిస్థితిని అయినా ఎదుర్కొనేందుకు తాను సిద్ధమేనని, సిట్ విచారణకుసైతం తాను భయపడనని, సిద్ధంగా ఉన్నానని హెచ్‌డిరేవణ్ణ తెలిపారు. ప్రస్తుతం జర్మనీలో ఉన్న ప్రజ్వల్‌రేవణ్ణ తాను సిట్ విచారణ ముందుకు హాజరయ్యేందుకు వారం రోజులగడువు కోరారు. అయితే ప్రజ్వల్ కోసం లుకౌట్ నోటీసులు జారీచేసామని కర్ణాటక హోంమంత్రి వివరించారు.



## పుదుచ్చేరిలో ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద గ్రీన్‌నెట్‌లు!

**యానాం, మే 2:** రోజురోజుకు ఎండలు మండుతున్నాయి. అత్యధిక ఉష్ణోగ్రతలతో పలు రాష్ట్రాలు నిప్పుల కొలిమిలా మారుతున్నాయి. పగటిపూట కాలు బయటపెడితే హడలెత్తిపోవాల్సిందే! కానీ ఆఫీసులు, ఇతరత్రా అవసరాల కోసం బయటకు వెళ్లక తప్పని పరిస్థితి. అలాంటి వారి కోసం పుదుచ్చేరి సర్కార్ మంచి ఆలోచన చేసింది. ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద ఆగే వాహనదారులు ఎండలో ఇబ్బంది పడకుండా ఉండేందుకు గ్రీన్ నెట్స్‌తో పందిళ్ల మాదిరిగా ఏర్పాట్లు చేసింది. రాష్ట్ర ప్రజా పనుల విభాగం ఆధ్వర్యంలో పుదుచ్చేరి వ్యాప్తంగా పలు సిగ్నళ్ల వద్ద కొంత దూరం వరకు ఈ గ్రీన్ షేడ్ నెట్స్ ను ఏర్పాటు చేశారు.

## దుబాయ్‌లో మళ్లీ వర్షాలు

### ట్రావెల్ అడ్వైజరీ ఇచ్చిన భారత్ ఎయిర్‌లైన్స్

**షార్జా, మే 2:** తీవ్ర ఎండలతో ఎప్పుడూ ఉక్కిరిబిక్కిరయ్యే ఎడారి దేశం యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో ఇటీవల అనూహ్య వాతావరణ మార్పులు చోటుచేసుకుంటున్నాయి. గత నెలలో ఈఎడారిదేశాన్ని కుంభవృష్టివణికించగా తాజాగా మరోసారి ఇక్కడ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో ఇప్పటికే పలు అంతర్జాతీయ విమాన సర్వీసులు రద్దయ్యాయి. యుఎఇ వ్యాప్తంగా వాతావరణం మారిపోయింది. దుబాయ్, అబుదాబీసహా పలు నగరాల్లో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తున్నాయి. పలుచోట్ల లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఫలితంగా దుబాయ్ అంతర్జాతీయ ఎయిర్‌పోర్టులో పలు విమానాలు రద్దయ్యాయి. కొన్ని ఆలస్యంగా నడుస్తున్నాయి. శుక్రవారం వర్షాలు కొనసాగే అవకాశముందని వాతావరణ అధికారులు అంచనావేస్తున్నారు.

# కొవిషీల్డ్‌వల్లనే నా కుమార్తె చనిపోయింది



## సుప్రీంకోర్టులో పిటిషన్ వేసిన యువతి తండ్రి

**న్యూఢిల్లీ, మే 2:** కొవిషీల్డ్ డోసులు తీసుకోవడం వల్లనే తమ కుమార్తె మరణించిందని పూణే కేంద్రంగా పనిచేస్తున్న సీరమ్ ఇన్‌స్టిట్యూట్‌పై సుప్రీంకోర్టులో కేసు దాఖలుచేసారు. కొవిసీల్డ్ వ్యాక్సిన్‌ను సీరమ్‌సంస్థ అభివృద్ధిచేసిన సంగతి తెలిసిందే. వ్యాక్సిన్ తయారీదారు ఆస్ట్రాజెనెకా తమ వ్యాక్సిన్‌వల్ల అత్యంత అరుదైన దుష్ప్రభావాలుకూడా ఉంటాయని అంగీకరించింది. థ్రోంబోసిస్ లేదా థ్రోంబోసైటోపేనియా సింద్రోమ్ ఉంటుందని బ్రిటన్‌కోర్టులో అంగీకరించింది. దీనితో ఇపుడు భారత్‌లోని కేసులు కూడా వెలుగులోకి వస్తున్నాయి. కారుణ్య అనే యువతి 2021 జులైలో కోవిషీల్డ్ వ్యాక్సిన్ తీసుకుందని ఆ డోసువల్లనే తమ కుమార్తెమరణించిందని అన్నారు. అయితే కేంద్ర ప్రభుత్వం ఇందుకోసం ప్రత్యేక కమిటీని ఏర్పాటుచేసింది. ఈబాలిక మరణం వ్యాక్సిన్ డోసువల్ల జరిగిందని చెప్పమలేని తేల్చింది.

బాధితురాలి తండ్రి వేణుగోపాలన్ గోవిందన్ ఇందుకు సంబంధించి పరిహారం కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ వేసారు. అంతేకాకుండా ఒక స్వతంత్రమెడికల్‌బోర్డును ఏర్పాటుచేసి ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. ఆస్ట్రాజెనెకా దుష్ఫలితాలను ఆలశ్యంగా అంగీకరించిందని, ఈలోపే కొందరు మరణించారని, వారిలోతన కుమార్తెకూడా ఉందని ఆయన వాదించారు. కాగా2021 మార్చినెలలో 15 యూరోపియన్ దేశాలు ఈ వ్యాక్సిన్‌ను అనుమతించలేదు. ఈడోసులు తీసుకున్న తర్వాత రక్తం గడ్డకడుతున్నట్లు ఫిర్యాదులు అందాయి. అంతటితో ఆగకుండా మరికొందరు ఆస్ట్రాజెనెకాపై కేసులు దాఖలుచేస్తారని, మరిన్ని పిటిషన్లు కూడా వస్తాయని ఆయన హెచ్చరించారు. ఈకుట్రదారులే ఈ మరణాలకు బాధ్యత వహించాలని గోవిందన్ తెలిపారు. ఇదిలా ఉంటే సుప్రీంకోర్టులో కార్మికదినోత్సవం రోజున ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలయింది. ఒక వైద్యనిపుణుల ప్యానెల్‌ను ఏర్పాటుచేయాలని, సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి నేతృత్వంలో ఈ బోర్డు సమగ్ర అధ్యయనంచేసేటట్లు ఆదేశించాలని పిటిషన్ దాఖలుచేసారు. బ్రిటన్ కేంద్రంగా ఉన్న ఆస్ట్రాజెనెకా ఇప్పటికే తమ వ్యాక్సిన్‌లో కొంతమేర దుష్ఫలితాలున్నాయని, అత్యంత అరుదుగా మాత్రమే ఉంటాయని అంగీకరించిందని, దీనిపై భారత్‌లోకూడా ఈవ్యాక్సిన్ అమలయినందున విస్తృత అధ్యయనం అవసరమని న్యాయవాది విశాల్ తివారి పేర్కొన్నారు.

# బ్రిజ్‌భూషణ్ స్థానంలో కుమారుడికి టికెట్



## కైసర్‌గంజ్ స్థానంలో కరణ్ భూషణ్‌సింగ్ బిజెపి అభ్యర్థి

**లక్నో, మే 2:** మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారన్న అభియోగాలు ఎదుర్కొన్న రాష్ట్రంలోని కైసరన్‌ఘడ్ ఎంపి బ్రిజ్‌భూషణ్ శరణ్‌సింగ్ ఈసారి లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయడంలేదు. అయితే ఎన్నికల్లో ఆతని కుమారుడు కరణ్‌భూషణ్‌సింగ్‌కు బిజెపి టికెట్ ఇచ్చింది. హైప్రొఫైల్‌కేసుగా పరిగణించే ఈ నియోజకవర్గం అభ్యర్థిని ఇప్పటివరకూ ప్రకటించ లేదు. ఇందుకోసం బిజెపి మల్లగుల్లాలు పడింది. మహిళా రెజర్లు సాగించిన సుదీర్ఘ పోరాటం బిజెపిని ఇరుకున పెట్టింది. అంతేకాకుండా మళ్లీ బ్రిజ్‌భూషణ్‌కే టికెట్ ఇస్తే పార్టీకి మరికొంత సమస్య అవుతుందని భావించి తండ్రికి బదులు కొడుకును ఈసారి బరిలోకి దించింది.

కైసర్‌గంజ్ ఎంపి స్థానానికి కరణ్‌భూషణ్‌సింగ్‌ను ఖరారుచేసిన బిజెపి అత్యంత కీలకమైన రాయ్ బరేలి స్థానానికి కూడా అభ్యర్థిని ప్రకటించింది. ప్రతాప్‌సింగ్‌ను తమ అభ్యర్థిగా రాయ్‌బరేలిలో పోటీచేస్తారని ప్రకటించింది. ఆరుపర్యాయాలు ఎంపిగా గెలిచిన బ్రిజ్‌భూషణ్‌శరణ్‌సింగ్ లైంగిక ఆరోపణలపరంగా రాజకీయంగా గట్టి సవాళ్లను ఎదుర్కొన్నారు. దేశంలోని ప్రముఖ రెజ్లర్లు వీధుల్లోకి వచ్చి నిరసన ప్రదర్శనలుచేయడంతో బ్రిజ్‌భూషణ్‌ప్రతిష్టకు భంగం కలిగింది. ఈ ఆరోపణలకారణంగా బ్రిజ్‌భూషణ్‌కు బదులు మరొకరివైపు బిజెపి ఫోకస్ పెంచింది. అత్యంత కీలకమైన రాష్ట్రంలో ఒక్క సీటును కూడా వదులుకోకూడదన్న పట్టుదలతో ఉన్న బిజెపి బ్రిజ్‌భూషణ్‌కు ఆ స్థానంలో ఉన్న పట్టుకారణంగా వేరే ఆప్షన్‌లేక ఆతని కుమారుడు కరణ్ భూషణ్‌కే టికెట్ ఖరారుచేసింది. చివరినిమిషం వరకూ కూడా బ్రిజ్‌భూషణ్ తనకు టికెట్ ఇవ్వాల్సిందేనన్న పట్టుతోఉన్నారు. హైకమాండ్‌కూడా ఆయనతో సుదీర్ఘ సంప్రదింపులు జరిపింది. బ్రిజ్‌భూషణ్ పెద్దకుమారుడు ప్రతీక్‌భూషణ్‌సింగ్ ప్రస్తుతం ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు.

# 'పోల్' పదనిసలు



అమేథీనుంచి లోక్‌సభకు పోటీచేస్తున్న కేంద్రమంత్రి స్మృతి ఇరానీ గురువారం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

## గాంధీ మార్గంలో ప్రచారం.. భేష్ అంటున్న జనం!



**గాంధీనగర్, ఏప్రిల్ 7:** దేశంలో లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్నాయి. ఓటింగ్ జరగని స్థానాల్లో ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతోంది. నాయకులు వివిధ రకాలుగా ప్రచారాలు చేస్తున్నారు. అయితే గుజరాత్‌లో పోర్‌బందర్ లోక్‌సభ స్థానం నుంచి ఎన్నికల బరిలో దిగిన బిజెపి అభ్యర్థి, కేంద్రమంత్రి మన్సుఖ్ మాండవియా ప్రత్యేక రీతిలో ప్రచారం సాగిస్తున్నారు. పోర్‌బందర్.. జాతిపిత మహాత్మా గాంధీ జన్మస్థలం. అందుకే మన్సుఖ్ మాండవియా.. మహాత్మాగాంధీ స్ఫూర్తిగా తీసుకుని ఎన్నికల ప్రచారంలో ఇంటింటికీ తిరుగుతూ ఓట్లను అడుగుతున్నారు. మన్సుఖ్ మాండవియా గ్రామ గ్రామాన పాదయాత్ర చేస్తూ రోడ్‌షోలకు దూరంగా ఉంటున్నారు. ఈపాత విధానంలో ప్రచారానికి కారణమేమిటని విలేకరులు అడగగా, ఆయన తాను పోర్‌బందర్ నుంచి ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని, అందుకే మహాత్మాగాంధీ పాదయాత్రలు చేపట్టిన మాదిరిగా ప్రచారం కొనసాగిస్తున్నాయని అన్నారు. తన ఎన్నికల పాదయాత్ర ప్రచారానికి ప్రజల నుంచి అనూహ్య మద్దతు వస్తుందని ఆయన తెలిపారు. కాలినడకన ఇంటింటికీ ప్రచారం చేయడం వల్ల ఎన్నికల ఖర్చు కూడా తగ్గిందని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో అనవసర ఖర్చులు తగ్గించాలని అన్నారు. బహిరంగ సభ నిర్వహిస్తే, వేడి వాతావరణంలో జనం కూర్చోలేరని, అందుకే ఇంటింటికీ ప్రచారం చేయాలని నిర్ణయించుకున్నానని అన్నారు. కాగా పోర్‌బందర్ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి లలిత్‌వసోయాపై మాండవ్య పోటీ చేస్తున్నారు. గుజరాత్‌లోని 25 లోక్‌సభ స్థానాలకు మే 7న ఒకే దశలో ఎన్నికలు జరగనున్నాయి.

## 400 ఓ జోకు.. 200 సీట్లే కష్టం

### బిజెపిపై ఎంపి శశిథరూర్ సెటైర్లు!



**తిరువనంతపురం, ఏప్రిల్ 2:** లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో అధికార బిజెపిపై కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ కీలక వ్యాఖ్యలు చేశారు. సార్వత్రిక ఎన్నికల్లో తాము 400 స్థానాలు గెలుస్తామంటూ బిజెపి చెప్పడం ఒక జోక్ అని అన్నారు. కాషాయ పార్టీకి 300 సీట్లు రావడం అసాధ్యమని కనీసం 200 స్థానాల్లో గెలవడం కూడా సవాలేనని వ్యాఖ్యానించారు. అధికారంలో ఉన్న బిజెపి .. ఇప్పటికే తన ఓటమిని అంగీకరించిందన్నారు. ఈ మేరకు జాతీయ వార్త సంస్థ ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ బిజెపి ఖాతా కూడా తెరిచే అవకాశం లేదని చెప్పారు. మొత్తంగా దక్షిణ భారత్‌లో 2019 ఫలితాల కంటే దారుణంగా ఫెయిల్ అవుతుందని చెప్పారు. కాగా గత నెల 26న పోలింగ్ జరిగిన రెండో దశ లోక్‌సభ ఎన్నికల్లో శశిథరూర్ తిరువనంతపురం స్థానం నుంచి బరిలో నిలిచారు. అక్కడ బిజెపి నుంచి కేంద్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖర్, సిపిఐ నుంచి పి రవీంద్రన్ పోటీ పడుతున్నారు. తిరువనంతపురంలో తన గెలుపు చాలా సులువుగా ఉంటుందని ఆయన చెప్పారు. ఇక గత మూడుసార్లు తిరువనంతపురం నుంచి ఎంపీగా విజయం సాధించారు. ఈసారి కూడా గెలిస్తే నాలుగోసారి వరుసగా ఆ స్థానాన్ని కైవసం చేసుకున్నట్లు అవుతుంది. ఇప్పటి వరకు 190 స్థానాలకు దేశవ్యాప్తంగా ఎన్నికలు జరిగాయని, వాటిల్లో ఎక్కువ శాతం తమకే అనుకూల ఫలితాలు వెలుబడే ఛాన్సు ఉన్నట్లు చెప్పారు.

## బారాముల్లా నుంచి ఒమర్ అబ్దుల్లా బరిలోకి!



**శ్రీనగర్, ఏప్రిల్2:** లోక్‌సభ 2024 ఎన్నికలు ఇప్పటికీ రెండు దశల్లో పూర్తయింది. ఈ నెల 7న మూడో దశలోఎన్నికలు జరగనున్నాయి నాలుగు, ఐదోదశల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో మాత్రమే కాకుండా .. జమ్మూ కాశ్మీర్‌ప్రాంతాల్లో కూడా ఓటింగ్ జరగనుంది. ఈ తరుణంలో నేషనల్ కాన్ఫరెన్స్ వైస్ ప్రెసిండెంట్ ‘ఓమర్ అబ్దుల్లా’ జమ్మూ కాశ్మీర్‌లోని బారాముల్లా లోక్‌సభ నియోజకవర్గానికి గురువారం నామినేషన్ దాఖలు చేశారు. నేషనల్ కాన్ఫరెన్స్ ట్రెజరర్ షమ్మీ ఓబెరాయ్, జమ్మూ అండ్ కశ్మీర్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జీ ఎన్ మోంగాతో పాటు ఒమర్ అబ్దుల్లా నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. ఈయన పీపుల్స్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు సజాద్ లోన్‌తో పాటు ఒమర్ అబ్దుల్లా నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. ఈయన పీపుల్స్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు సజాద్ లోన్‌తో పోటీ పడనున్నట్లు తెలుస్తోంది. పిడిపి ఈ స్థానం నుంచి రాజ్యసభ మాజీ ఎంపీ మీర్ ఫియాజ్ బరిలోకి దింపింది. నామినేషన్ వేయడానికి మే 3 చివరితేదీ కాగా, మే 20న పోలింగ్ జరగనుంది. బారా ముల్లా విలేకరులతో మాట్లాడుతూ.. పీపుల్స్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు ఆర్టిక్ 370ని పునరుద్ధరించడానికి కట్టుబడి ఉంటే.. తాను అన అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకుంటానని చెప్పారు. నేషనల్ కాన్ఫరెన్స్ ఉపాధ్యక్షుడైన ఒమర్ అబ్దుల్లా 2009 తర్వాత తొలిసారి లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. జమ్ముకశ్మీర్‌కు తిరిగి రాష్ట్ర హోదా దక్కేవరకు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయబోనని ఆర్టికల్ 370 రద్దు తర్వాత ఆయన ప్రమాణం చేశారు. దీంతో సుమారు 20సంవత్సరాల తరువాత మళ్లీ లోక్‌సభ ఎన్నికలబరిలో అడుగుపెట్టారు.

## ఒడిశానుండి జార్ఖండ్ మాజీ సిఎం సోదరి పోటీ!



**రాంచీ, ఏప్రిల్ 2:** దేశంలో లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్నాయి. ఒడిశాలోని మయూర్‌భంజ్ లోక్‌సభ స్థానం నుంచి జార్ఖండ్ ముక్తి మోర్చా మహిళా నేత, మాజీ సిఎం హేమంత్ సొరెన్ సోదరి అంజనీ సొరెన్ ఎన్నికల బరిలో దిగారు. అంజనీ సోరెన్ జార్ఖండ్ ముక్తి మోర్చా వ్యవస్థాపకుడు శిబుసోరెన్ కుమార్తె. మయూర్‌భంజ్ స్థానం నుంచి అంజనీ సోరెన్ పోటీలోకి దిగడంతో ఇక్కడ త్రిముఖ పోరు నెలకొంది. ఈ స్థానంలో బిజెపి నాబా చరణ్ మాఘీని రంగంలోకి దింపింది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో ఇక్కడి నుంచి బిజెపి విజయం సాధించారు. అయితే బిజెపి నాడు విజయం సాధించిన బిశేశ్వర్ తుడు స్థానంలో నాబా చరణ్ మాఝీకి అవకాశం కల్పించింది.

ఇదే స్థానం స్థానం నుంచి సుదమ్ మారాండీ బిజెపి టికెట్‌పై పోటీ చేస్తున్నారు. సుదామ్ మరాండి ఒకప్పుడు ఒడిశా జార్ఖండ్ ముక్తి మోర్చా అగ్రనేతగా ఉన్నారు. అయితే ఆ తరువాత అతను బిజెడిలో చేరారు. సుదామ్ మరాండీకి స్థానికంగా ప్రజల మద్దతు ఉందనే మాట వినిపిస్తుంటుంది. అయితే ఇప్పుడు ఇక్కడి నుంచి జేఎంఎం తరఫున అంజనీ సోరెన్ ఎన్నికల బరిలో దిగడంతో ఈ లోక్‌సభ స్థానంలో పోరు ఆసక్తికరంగా మారింది. మయూర్‌భంజ్ జార్ఖండ్‌లోని సింగ్‌భూమ్ జిల్లాలో సరిహద్దును పంచుకుంటుంది. 2019లో అంజనీ సోరెన్ ఈ స్థానం నుంచి పోటీ చేసి మూడో స్థానంలో నిలిచారు. మయూర్‌భంజ్ లోక్‌సభ స్థానంలో గిరిజనుల సంఖ్య అత్యధికం. ఇక్కడ ఉన్న ఏడు అసెంబ్లీ స్థానాల్లో ఆరింటిని షెడ్యూల్డ్ తెగలకు రిజర్వ్ చేశారు. జేఎంఎంతో పొత్తు కారణంగా ఇక్కడ కాంగ్రెస్ తన పార్టీ అభ్యర్థిని నిలబెట్టలేదు.

# అప్రమత్తంగా పనిచేయండి.. విజయం మనదే

## బూత్ కమిటీ ప్రతినిధులతో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి


ప్రసంగిస్తున్న కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, మే 2, ప్రభాతవార్త:** తెలంగాణలో మైనారిటీ స్థానాలు బిజెపి కైవసం చేసుకోబోతోందని, కార్యకర్తలు, బూత్ కమిటీ ప్రతినిధులు చివరిదశలో అప్ర మత్తంగా ఉండాలని కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, బిజెపి సికింద్రాబాద్ అభ్యర్థి జి.కిషన్ రెడ్డి అన్నారు. గురువారం ముషీరాబాద్, అంబర్‌పేట నియోజక వర్గాలకు సంబంధించిన ముఖ్య నాయకులు, బూత్ కమిటీ ప్రతి నిధులతో సమావేశమయ్యారు. పార్టీ ప్రారం భించిన రెండోదశ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటి ప్రచారంపై సమీక్ష నిర్వహించి తగిన సూచనలు చేశారు. ఎన్నికల ప్రచారం తుదిదశకుచేరుకుతుందని, ఈ సమయంలోనే అప్ర మత్తంగా ఉండాలని, ఎక్కడైనా ఓటర్లను ప్రలోభపెట్టే ప్రయత్నాలు చేస్తే, పార్టీ అధిష్ఠానం దృష్టికి తీసుకువచ్చి, ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయాలన్నారు. పౌరులందరు స్వేచ్ఛగా ఓటుహక్కును వినియోగించుకునేందుకు కృషిచేయాలని, సికిందరాబాద్ పార్లమెంట్ స్థానాన్ని మరోసారి కమలం గెలిపించుకోవాలని, అందులో ఎలాంటి అనుమానాలు లేవన్నారు. 12 గంటలపాటు కార్యకర్తలు, నాయకులు పనిచేయాలని, 10న ఎల్‌బి స్టేడియంలో ప్రధానమంత్రి మోడీ సభను విజయవంతం చేయాలని, 13న జరిగే పోలింగ్‌రోజు ప్రతి కార్యకర్త తన నివాసం సమీపంలో ఒక 10 కుటుంబాలను ఓటు వేయించేదిశగా సన్నద్ధం కావాలన్నారు. ఈ సమావేశంలో మాజీమంత్రి సి.కృష్ణయాదవ్, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నాయకులు సూర్యనారాయణ శర్మ, బిజెపి నేతలు వనం రమేశ్, కన్నె రమేశ్‌యాదవ్, ఆర్.శేషసాయి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీపిసిలో సౌర విద్యుత్ విస్తరణ

**హైదరాబాద్, మే 2, ప్రభాతవార్త:** తెలంగాణలోని ఎన్టీపీసీలో కొత్తగా సౌర విద్యుత్ ప్లాంట్ విస్తరణకు అధికారులు శ్రీకారం చుట్టారు. 176 మెగావాట్ల సామర్థ్యం కలిగిన ఈ కొత్త సోలార్ ప్రాజెక్టుకు సంబంధించి ఎన్టీపీసీ ఈడీ కేదార్ రంజన్‌పాండు భూమి పూజ చేశారు. ఇప్పటికే 100 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టు, 10 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్టును ఎన్టీపీసీ నిర్వహిస్తోంది.

వీటికి అదనంగా తాజాగా మరో 176 మెగావాట్ల క్లీన్ ఎనర్జీ విస్తరణ చేపట్టింది. దీనిలో భాగంగా 120 మెగావాట్ల సర్ఫేస్ సోలార్ ప్రాజెక్టుతో పాటు, ఎన్టీపీసీ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లోనే 56 మెగావాట్ల ఫ్లోటింగ్ సౌర విద్యుత్ ప్రాజెక్టును నిర్మిస్తోంది. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే మొత్తం 286 మెగావాట్ల సోలార్ స్థాపిత సామర్థ్యానికి ఎన్టీపీసీ చేరుకుంటుంది.

# రేపటితో ముగియనున్న లాసెట్ దరఖాస్తుల స్వీకరణ

## అపరాధ రుసుంతో 25వ తేదీ వరకు అవకాశం

## జూన్ 3న లాసెట్, పిజి లాసెట్ పరీక్షలు

**హైదరాబాద్, మే 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని న్యాయశాస్త్ర కోర్సుల్లోని 3 సంవత్సరాలు, 5 సంవత్సరాలు లా కోర్సులో చేరడానికి నిర్వహించే లాసెట్-2024కి సంబంధించిన దరఖాస్తు గడువు రేపటి (శనివారం)తో ముగియనుంది. ఎటువంటి అపరాధ రుసుం లేకుండా గత ఏప్రిల్ నెల 25 వరకు ఉన్న గడువును మే 4 వరకు పొడిగించిన విషయం తెలిసిందే. ఆ గడువు రేపటి(శనివారం)తో ముగియనుంది. ఇప్పటివరకు 33 వేల దరఖాస్తులు వచ్చినట్టు తెలిసింది. లాసెట్ నోటిఫికేషన్‌ను ఫిబ్రవరి 28న జారీచేయగా.. మార్చి 1 నుంచి ఏప్రిల్ 15 వరకు అపరాధ రుసుం లేకుండా దరఖాస్తులను మొదటి విడతలో ఆన్‌లైన్‌లో స్వీకరించారు. ఆ తరువాత గడువును ఏప్రిల్ 25 వరకు.. మరోసారి అపరాధరుసుం లేకుండా దరఖాస్తులను మే 4 వరకు ఆన్‌లైన్‌లో స్వీకరించడానికి గడువును పెంచారు. అపరాధ రుసుంతో ఈ నెల 25 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. 3 సంవత్సరాల లాసెట్ పరీక్షను జూన్ 3న ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు.. పిజి లాసెట్, 5 సంవత్సరాల లాకోర్సులో ప్రవేశాల కోసం జూన్ 3న మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించనున్నారు.

# గ్రామాల్లో మద్యం నిల్వలపై ఎక్సైజ్ శాఖ దృష్టి

## కలెక్టర్లతో ప్రతీరోజు సమీక్షా సమావేశాలు

**హైదరాబాద్, మే 2, ప్రభాతవార్త:** పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలోని గ్రామాలు, పట్టణాలలో మద్యం నిల్వలపై ఎక్సైజ్ శాఖ దృష్టి సారించింది. ఈమేరకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నారు. ప్రతీ రోజూ బార్లు, మద్యం దుకాణాలను తనిఖీ చేయాలనీ, రోజువారీ మద్యం అమ్మకాలకు సంబంధించిన రికార్డులు పరిశీలించాలని సూచిస్తున్నారు. ఇప్పటికే రాష్ట్రంలోని ప్రతీ జిల్లాలోని సరిహద్దుల వద్ద చెక్ పోస్టులు ఏర్పాటు చేసిన ఎక్సైజ్ శాఖ నిఘాను మరింత పటిష్టం చేసింది. ప్రతీ రోజు జరిగే మద్యం అమ్మకాలతో పాటు షాపులకు వెళ్లే సరుకు రవాణాపై నిరంతరం నిఘా ఉంచాలని పేర్కొంది. ఇప్పటికే రాష్ట్రంలోని అన్ని మద్యం డిపోల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసిన ఎక్సైజ్ శాఖ ఆ మేరకు డిపోలలో ప్రతీ రోజు ఎంత మేర మద్యం ఉత్పత్తి అవుతోంది ? ఆ మద్యం ఎక్కడెక్కడికి సరఫరా అవుతుంది ? వంటి వివరాలు ఎప్పటికప్పుడు అందజేయాలని అన్ని జిల్లాల కలెక్టర్లకు సూచనలు జారీ చేసింది. దీంతో పార్లమెంటు ఎన్నికల సందర్భంగా మద్యం అక్రమ రవాణాను నియంత్రించడం సాధ్యమవుతుందని ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు భావిస్తున్నారు.

# అదనపు కలెక్టర్ల విధులపై అయోమయం

**హైదరాబాద్, మే 2, ప్రభాతవార్త:** భూ సమస్యలపై రెవెన్యూ కోర్టుల్లో దాఖలైన పిటిషన్ల పరిష్కారంపై ఆ శాఖ వర్గాల్లో కొంత ఆయోమయం నెలకొంది. వారం వారం జిల్లా సంయుక్త కలెక్టర్ (జెసి) రెవెన్యూ కోర్టులను నిర్వహించాల్సి ఉంటుంది. ఇటవల జేసీ పోస్టును ప్రభుత్వం అదనపు కలెక్టర్‌గా మార్చింది. దీంతో జేసీకి ఉండే అధికారాలు తమకు వర్తిస్తాయా లేదా అనే సందిగ్ధంలో కొంద రు అదనపు కలెక్టర్లు కోర్టుల నిర్వహణ, జేసీ అధికారాల వినియోగంపై తటపటాయిస్తున్నట్లు సమాచారం. దీనిపై స్పష్టత కోసం ఉన్నతాధికారుల నుంచి తరచూ సలహాలు తీసుకోవాల్సి వస్తోందని చెబుతున్నారు.

# ‘ఆర్‌ఆర్‌ఆర్’ ట్యాక్స్ పేరుతో బిల్డర్ల నుంచి వసూళ్లు

## రాష్ట్రాన్ని దోచుకునేందుకు యత్నిస్తోన్న రేవంత్

## వసూలుచేసిన దాంట్లో చారాణా ఢిల్లీకి, బారాణా సిఎంకు..

## బిజెపిఎల్‌పి నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి సంచలన ఆరోపణలు

**హైదరాబాద్, మే 2, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై బిజెపి ఎల్‌పి నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. రాష్ట్రంలో ఆర్‌ఆర్‌ఆర్ టాక్స్ పేరుతో భవన నిర్మాణ రంగంలో బిల్డర్ల నుంచి వసూళ్లకు పాల్పడుతున్నారన్నారు. ఆర్ అంటే రాహుల్ గాంధీ, ఆర్ అంటే రేవంత్‌రెడ్డి, ఆర్ అంటే రియల్ ఎస్టేట్ టాక్స్ అన్నారు. రాష్ట్రాన్ని దోచుకునేందుకు రేవంత్ శాయశక్తుల ప్రయత్నిస్తున్నారన్నారు. అబద్ధాల పునాదుల మీద రేవంత్ సిఎం అయ్యాడన్నారు. కడుపు కట్టుకుంటే రూ.40వేల కోట్లు వస్తాయని రేవంత్ అంటున్నారు. ఏ కడుపు కట్టుకుంటే వస్తాయని ప్రశ్నించారు. రాష్ట్రంలో మిగులుకి రూ.40వేల కోట్లకు ఏమైనా సంబంధం ఉందా? అంటూ ప్రశ్నించారు. ఇది ఏ రకంగా ప్రభుత్వ ఆదాయం అవుతుందన్నారు. రేవంత్ సర్కార్ మరో కుంభకోణం ఆర్‌ఆర్‌ఆర్ టాక్సు అన్నారు. మూడున్నర నెలల తరువాత నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడం వెనుక ఉన్న మతలబు ఏమిటన్నారు. రేవంత్‌రెడ్డి హైదరాబాద్‌ను సెటిల్‌మెంట్ బ్రాండ్‌గామార్చారన్నారు. దీంతో అనేక నిర్మాణ కంపెనీలు భయపడి రాష్ట్రానికి రావడం లేదన్నారు. దీనికి కారణం సిఎం రేవంత్ అసమర్థతతో పాటు టాక్స్ వసూళ్ల అన్నారు. గతంలో కెటిఆర్ ఫ్లోర్ లెక్కన డబ్బులు తీసుకుంటే, రేవంత్‌రెడ్డి నగదు కావాలని అడుగుతున్నారన్నారు. ఆర్‌ఆర్‌ఆర్ టాక్సుకు రశీదులు ఉండవు, చెక్కులు ఉండవు, అన్ని క్యాష్ అండ్ క్యారీ అన్నారు. రాష్ట్రంలో బిల్లులు లేకుండా కొత్త తరహా పన్నులతో వేల కోట్ల అవినీతి జరుగుతుందన్నారు. బిల్డప్ ఫ్లోర్‌లు ఇస్తామనంటే క్యాష్ కావాలని అడుతున్నారన్నారు. వసూలు చేసిన దాంట్లో చారణ ఢిల్లీకి పంపి, బారాన్న రేవంత్‌రెడ్డి పెట్టుకుంటున్నారన్నారు. ఎన్నికల కోసమే డబ్బులు వసులు చేస్తున్నాన్నారు. స్క్వేర్ ఫీట్‌కి రూ.68 రూపాయలు టాక్స్ వసూలు చేస్తున్నారని, ఇప్పటి వరకు రూ.6000కోట్లు వసూలు చేస్తున్నారన్నారు. వరుసగా ఒక్కొ టాక్స్ బయటపెడతానన్నారు. మూడురోజుల్లో మరో అవినీతి భయటపెట్టనున్నట్లు తెలిపారు. కాళేశ్వరం అవినీతిలో మీరు తీసుకున్న లెక్కలు కూడా బయట పెడతానన్నారు.

# 5న బిసిల రాజకీయ మేధోమథన సదస్సు

## బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్


సమావేశంలో ప్రసంగిస్తున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్ (ముషీరాబాద్), మే 2, ప్రభాతవార్త:** బీసీల ఓట్లు కావాలంటే బీసీల డిమాండ్లు పరిష్కారిస్తామని ప్రధాని మోడీ హామీ ఇవ్వాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. గురువారం దోమలగూడలోని బీసీ భవన్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమా వేశంలో ఆయన మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లు ఎత్తివేసేందుకు బిజెపి కుట్ర చేస్తోందని, అందులో భాగంగానే అగ్ర వర్ణాలకు రిజర్వేషన్లు కల్పించి, బీసీలకు కల్పించలేదని ఆరోపించారు. బీసీల పట్ల బిజెపి వివక్ష చూపుతోం దన్నారు. బీసీలకు మేలు చేసేవారే బీసీల ఓట్లు అడగాలని, బీసీల ఓట్లు కావా లంటే ఈ పర్యటనలో మోదీ బీసీ కులగణను చేసి, బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పిస్తామని, కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేస్తామని, మహిళా బిల్లులో బీసీ మహిళలకు సబ్‌కోటా కల్పిస్తామని, మండల్ కమీషన్ సిఫార్సులను పూర్తిగా అమలుచేస్తామని హామీ ఇవ్వాలని కోరారు. ఈనెల 5న హైదరాబాద్‌లో బీసీల రాజకీయ మేధోమదన సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్‌ముదిరాజ్, బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు తాటికొండ విక్రంగౌడ్, బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకూర్మ, బీసీ నాయకులు వరికుప్పల మధు, మహేష్, మేరు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ‘రైతుబంధు’ అందని వారికి త్వరలో జమ

**హైదరాబాద్, మే 2, ప్రభాతవార్త:** సాంకేతిక సమస్యలతో రైతు బంధు సాయం అందని రైతులకు తిరిగి వారి బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేయనున్నట్లు వ్యవసాయ శాఖ వెల్లడించింది. రైతుల బ్యాంకు ఖాతాల్లో నుండి రైతుబంధు సొమ్ము తిరిగి సర్కార్ ఖజానాకు చేరుతున్నాయని, ఈ విధంగా రాష్ట్రంలో దాదాపు 30 వేల మంది రైతుల సొమ్ము వెనక్కి వెళ్లినట్లు పత్రికల్లో వచ్చిన వార్తలకు వ్యవసాయ శాఖ స్పందించింది. ఈ మేరకు దీనికి సంబంధించి గురువారం ఒక ప్రకటనలో నిర్వహణలో లేని బ్యాంకు ఖాతాల నెంబరు, బ్యాంకు ఖాతా క్లోజ్ కావడం, ఫ్రిజ్ అవ్వడం లాంటి సాంకేతిక కారణాలతో పలువురు రైతులకు రైతు బంధు సహాయం అందకుండా తిరిగి సర్కార్ ఖాతాల్లోకి జమ అయినట్లు వెల్లడించింది. ఇటువంటి వారందరి బ్యాంకు ఖాతాల గూర్చి సంబంధిత అధికారులతో సంప్రదించి ఖాతాల వివరాలను సరి చేయిస్తామని తెలిపింది. తదుపరి రైతుల బ్యాంకు ఖాతాలకు తిరిగి రైతు బందు సొమ్ములను జమ చేస్తామని పేర్కొంది.

# ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్ష ఫీజు గడువు పెంపు

## రేపటి వరకు అవకాశం.. మే 24 నుంచి జూన్ 1 వరకు పరీక్షలు.. ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతిఓజా

**హైదరాబాద్, మే 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫీజు చెల్లించడానికి గడువును పెంచారు. గురువారం(మే 2) వరకు ఉన్న గడువును కాస్త రేపటి(శనివారం మే4) వరకు పొడిగించినట్టు ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మే 24 నుంచి జూన్ 1 వరకు అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలను నిర్వహించనున్న విషయం తెలిసిందే. ఇంటర్ జనరల్, ఒకేషనల్ విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలను జూన్ 3 నుంచి 7 వరకు నిర్వహిస్తారు.

జూన్ 10న ఇంగ్లీష్ ప్రాక్టికల్ పరీక్షను మొదటి సంవత్సరం విద్యార్థులకు నిర్వహిస్తారు. జూన్ 11న ఎన్విరాన్ మెంటల్ ఎడ్యుకేషన్ పరీక్షను.. జూన్ 12న ఎథిక్స్ అండ్ హ్యూమన్ వాల్యూస్ పరీక్షను నిర్వహించ నున్నారు. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను గత నెల ఏప్రిల్ 24న ఇంటర్ ఫలితాలు జారీ చేసిన రోజున ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా విడుదల చేశారు. అప్పుడు విద్యార్థులు పరీక్ష ఫీజును చెల్లించడానికి ఏప్రిల్ 25 నుంచి మే 2 వరకు అవకాశమిచ్చారు. మే 2 వరకు ఉన్న గడువును కాస్త.. 4 వరకు పొడిగించారు.

# ఐజిబిసి గ్రీన్ ప్రాపర్టీ షో 2వ ఎడిషన్‌కు సిద్ధం

## సుస్థిర నివాస ప్రాజెక్టులు, ఉత్పత్తులు, సాంకేతికతలను ప్రదర్శించే ఎక్స్‌పో

## 17, 18, 19 తేదీల్లో హైటెక్స్ ఎగ్జిబిషన్‌లో నిర్వహణ

## నేషనల్ వైస్ ప్రెసిడెంట్ శేఖర్‌రెడ్డి



గురువారం హైదరాబాద్‌లో మాట్లాడుతున్న నేషనల్ వైస్‌ప్రెసిడెంట్ సి శేఖర్‌రెడ్డి

**హైదరాబాద్, మే 2, ప్రభాతవార్త:** ఐజిబిసి తన రెండో ఎడిషన్ ఐజిబిసి గ్రీన్ ప్రాపర్టీషోను మూడు రోజులపాటు నిర్వహించేందుకు సిద్ధంగా ఉంది. అంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సిఐఐ ఐజిబిసి గ్రీన్ ప్రాపర్టీషో రెండో ఎడిషన్ హైదరాబాద్‌లో ప్రారంభమైంది. తెలంగాణ ప్రభుత్వంతో కలిసి హైదరాబాద్‌లోని పచ్చని గృహాలు ఒకేచోట ప్రదర్శిస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, తెలంగాణ ప్రభుత్వం మద్దతుతో ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్, దేశంలో గ్రీన్ బిల్డింగ్ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు తన ప్రయత్నంతో ముందుకు వెళ్తుందని ఐజిబిసి గ్రీన్ ప్రాపర్టీకి సంబంధించి నేషనల్ వైస్‌ప్రెసిడెంట్ సి శేఖర్‌రెడ్డి, హైదరాబాద్ చాప్టర్ కో చైర్మన్ శ్రీనివాసమూర్తి వెల్లడించారు. గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో పలు అంశాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ ఆనందర్, సీనియర్ కౌన్సిలర్ సందీప్ పుల్లికంటిలు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో ఈనెల 17,18, 19తేదీలలో ఉదయం 10గంటల నుంచి రాత్రి 8గంటల వరకు నిర్వహించేందుకు సిద్దంగా ఉందన్నారు. శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ అసాధారణమైన అవకాశాన్ని ఉపయోగించుకోండి, మీ ఐజిబిసి గ్రీన్ రేటెడ్ ప్రాజెక్టులను గర్వంగా ప్రదర్శించండి అన్నారు. గ్రీన్ బిల్డింగ్ ఉద్యమానికి బిల్డర్ కమ్యునిటీ అమూల్యమైన సహకారం అందించిందన్నారు. వారి సుస్థిరమైన మద్దతు వారిని సుస్థిరమైన అభివృద్ధికి చాంపియన్‌లుగా నిలిచిందన్నారు. ప్రకృతి సామరస్య పూర్వకమైన సహజీవనాన్ని పెంపొందించేటప్పుడు మెరుగైన జీవన నాణ్యత కోసం ప్రజల ఆకాంక్షలతో ప్రతిధ్వనిస్తుంద న్నారు. హైదరాబాద్ చాప్టర్ కో చైర్మన్ శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ మొదటి ఐజిబిసి గ్రీన్ ప్రాపర్టీ షో విజయం సాధించిందన్నారు. బిల్డర్ కమ్యునిటీ, ప్రాపర్టీ కొనుగోలు దారుల నుంచి అద్భుతమైన స్పందనను పొందిందన్నారు. ప్రస్తుత గ్రీన్ బిలినండ్ ఆశయాన్ని అనుసరిస్తున్న దేశాలలో భారతదేశం ప్రపంచంలో రెండవ స్థానంలో ఉంది అన్నారు. 825 కంటే ఎక్కువ ప్రాజెక్టులకు గర్వంగా ఉందన్నారు.

# 27న నిర్వహించనున్న టెట్ పరీక్ష వాయిదా వేయండి

## ఎమ్మెల్సీ ఉపఎన్నికల పోలింగ్ దృష్ట్యా వాయిదాకు సూచన

## వివరణ ఇవ్వాలని విద్యాశాఖ ముఖ్యకార్యదర్శికి సిఇఒ లేఖ

**హైదరాబాద్, మే 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఈ నెల 27న నల్గొండ-ఖమ్మం-వరంగల్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ ఉన్నందున ఆ రోజు నిర్వహించనున్న టెట్-2024 పరీక్షను వాయిదా వేయాలని విద్యా శాఖ ముఖ్యకార్యదర్శికి సీఈవో లేఖ రాశారు. ఈ అంశంపై వెంటనే వివరణ ఇవ్వాలని కోరుతూ సీఈవో లేఖ రాశారు. ఇందుకు సంబంధించిన వివరణను విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ఇవ్వాల్సి ఉంటుంది. ఇప్పటికే పోలింగ్ రోజు, అంతకంటే ముందు రోజు కూడా నిర్వహించాల్సిన టెట్ పరీక్షలను వాయిదా వేయాలని ఇప్పటికే విద్యాశాఖ భావించింది. ఈ నేపథ్యంలో పోలింగ్ ఉన్న మే 27న, అంతకంటే ముందు రోజున పరీక్షలను నిర్వహించకుండా వాయిదా వేసే అవకాశం ఉంది. ఇదే అంశాన్ని ఎన్నికల సంఘానికి తెలపనున్నట్టు తెలుస్తోంది.

# టిఎస్‌ఆర్టీసీ ఎండి సజ్జనార్‌తో బ్రిటిష్ డిప్యూటీ హైకమిషనర్ భేటీ

## పర్యావరణహిత ప్రజారవాణాపై చర్చ

**హైదరాబాద్, మే 2, ప్రభాతవార్త:** బ్రిటీష్ డిప్యూటీ హైకమిషనర్ గారెత్ విన్ టీఎస్‌ఆర్టీసీ ఎండి విసి సజ్జన్నార్‌తో భేటీ అయ్యారు. గురువారం హైదరాబాద్‌లోని బస్ భవన్‌లో ఈ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో టీఎస్‌ఆర్టీసీలో ఎలక్ట్రిక్ బస్సుల వినియోగం, టెక్నికల్ సపోర్ట్, అప్ గ్రేడింగ్ స్కిల్స్, ట్రైనింగ్‌పై ప్రధానంగా చర్చించారు.

ముందుగా ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఎలక్ట్రిక్ బస్సులు, భవిష్యత్‌లో వాడకం లోకి వచ్చే ఎలక్ట్రిక్ బస్సుల గురించి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆర్టీసీ ఉన్నతాధికారులు వివరించారు. రాష్ట్రంలో పర్యావరణహిత ఎలక్ట్రిక్ బస్సులను వినియోగిస్తు న్నందున ఆర్టీసీకి గారెన్ విన్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా టీఎస్‌ఆర్టీసీ ఎండి విసి సజ్జన్నార్ గత ఏడాది గోవాలో జరిగిన జీ 20 సమావేశాల్లో యూకే, యుఎస్, భారత దేశంతో కుదిరిన ఒప్పందం మేరకు జెడ్‌ఈవీల ఫైనాన్సింగ్ మెకానిజం బలోపేతం చేస్తున్నామని వివరించారు. ఎలక్ట్రిక్ బస్సుల నిర్వహణపై ఆర్టీసీ సిబ్బందికి వర్క్ షాప్‌లు నిర్వహించి సాధికారిత కల్పిస్తామనీ, వివరిం చారు. కాలుష్య రహిత ప్రయాణ అనుభూతిని కలిగించేందుకు టీఎస్‌ఆర్టీసీలో ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెడుతున్నామని తెలిపారు. సంస్థలో ఎలక్ట్రిక్ బస్సుల వ్యవస్థను మరింత విస్తృత పరిచేందుకు సమావేశం ఉపయోగపడు తుందని వివరించారు. ఈ సమావేశంలో బ్రిటిష్ హై కమిషనర్ సీనియర్ అడ్వైజర్ జావైద్ మల్లా, ఈవీ సెక్టార్ డైరెక్టర్ గోపాల కృష్ణ, సీవోవో రవీం దర్, జేడీ అపూర్వరావు తదితరులు పాల్గొన్నారు.

# టెట్ నుంచి ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలి

## ఎన్‌సిటిఇ మెంబర్ సెక్రటరీకి పిఆర్‌టియు టిఎస్ విజ్ఞప్తి

**హైదరాబాద్, మే 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని పీఆర్‌టీయూ టీఎస్ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఎన్‌సీటీఈ మెంబర్ సెక్రటరీ కేసంగ్ షెర్పకి పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమాలాకర్ రావు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్‌రెడ్డి గురువారం ఢిల్లీలో వినతిపత్రం సమర్పించారు. స్పందించిన ఎన్‌సీటీఈ మెంబర్ సెక్రటరీ.. సెకండరీ గ్రేడ్ టీచర్(ఎస్‌జీటీ) నుంచి పీఎస్ హెచ్‌ఎం, స్కూల్ అసిస్టెంట్ నుంచి జీహెచ్‌ఎంగా పదోన్నతి పొందుటకు టెట్ ఉత్తీర్ణత అవసరం లేదని.. అలాగే ఎస్‌జీటీ నుంచి స్కూల్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొందుటకు టెట్ ఉత్తీర్ణత తప్పనిసరి కాబట్టి తెలంగాణ ప్రభుత్వం ఉపాధ్యాయులకు టెట్ నిర్వహించనందున ఉపాధ్యాయులకు పదోన్నతి కల్పిస్తూ టెట్ అర్హత పొందుటకు 5 సంవత్సరాల కాలపరిమితిని అనుమతించే విషయంలో తగు సూచనలు జారీ చేస్తామని హామీ ఇచ్చినట్టు పీఆర్‌టీయూ టీఎస్ నేతలు తెలిపారు. ఎన్‌సీటీఈ నిర్ణయంతో రాష్ట్రంలోని ఉపాధ్యాయులకు ఉపయోగం జరగనుందని ఉపాధ్యాయ సంఘం నేతలు తెలిపారు.



# యువకుడి తొడభాగంలోకి దూసుకెళ్లిన చెట్టుకొమ్మ



**అలంపూర్ మే 2, ప్రభాతవార్త :** జోగులాంబ గద్వాల జిల్లా మానవపాడు మండలం మద్దూరుకు చెందిన మాలిక్ (28) రోజు మాదిరిగానే ట్రాక్టర్‌లో ఇసుక లోడుతో మానవపాడువైపు వెళ్తుండగా అమరవాయి గ్రామ శివారులో బోల్తా పడింది. ఈ ఘటనలో మాలిక్ తొడభాగంలోకి చొచ్చుకెళ్లింది. దాంతో తీవ్రంగా గాయపడి 15 నిమిషాలపాటు నొప్పిని అలాగే భరిస్తూ కేకలు వేశాడు. ఘటనాస్థలానికి ఎస్‌ఐ చంద్రకాంత్, మానవపాడు గ్రామస్తులు చేరుకుని రంపంతో తొడలో ఇరుక్కున్న చెట్టుకొమ్మను అలాగే ఉంచి అటుఇటు కోశారు. తొడలో ఇరుక్కున్న చెట్టుకొమ్మ బయటకు రాక పోవడంతో హుటా హుటిన మానవపాడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆ తర్వాత బాధితుడిని మెరుగైన వైద్యం కోసం కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# కేంద్ర ఫాసిస్టు పాలన, అవినీతిపై జనం ప్రశ్నించాలి

## ప్రొఫెసర్ హరగోపాల్

**హైదరాబాద్ (సైఫాబాద్), మే 2, ప్రభాతవార్త:** గత 10 సంవత్సరాలుగా కేంద్రంలోని ప్రధాని నరేంద్రమోదీ ప్రభుత్వం కొనసాగించిన ఫాసిస్టు పాలన, ఆర్థిక విధానాలు, అవినీతిని లోక్‌సభ ఎన్నికల సందర్భంగా ప్రజలు ప్రశ్నించాలని, 13న జరిగే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటి (టిపి జెఎసి) రాష్ట్ర కన్వీనర్ ప్రొఫెసర్ జి.హరగోపాల్ పిలుపునిచ్చారు. కమిటీ ఆధ్వర్యంలో నేటి నుంచి 11వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న 10 రోజుల ప్రచార కార్యక్రమ వాల్‌పోస్టర్, కరపత్రాన్ని గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఆవిష్కరించి మాట్లాడారు. ప్రజల నిజమైన ఆకాంక్షలను ఎన్నికల ప్రచారంలోకి తీసుకురాకుండా బిజెపి నాయకులు, ముఖ్య ంగా నరేంద్రమోడీ ముస్లింలు, మంగళసూత్రాలు వంటి అంశాలను ప్రస్తావిస్తూ అసలైన చర్చను పక్కదారి మళ్లిస్తున్నారని ఆరోపించారు. పదేళ్లలో ఆర్థిక వ్యవస్థ పూర్తిగా దివాళ తీసిందని ఆవేదన వ్యక్తం చేశారు. మైనారిటీ ప్రజలపై విద్వేషమే పునాదిగా మోడీ ప్రచారం సాగిస్తున్నారని, దీన్ని తెలంగాణ ప్రజలు తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ జన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రొఫెసర్ ఎం.కోదండరామ్ మాట్లాడుతూ మోడీ ఆర్థిక విధానాల వల్ల కొంతమంది బిలియనీర్లుగా మారారని వీరు దేశ సంపదను దోచుకుంటున్నారని, మిగిలిన ప్రజలు పేదరికంలో మగ్గిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో బిజెపిని తిరిగి అధికారంలోకి రానీయకుండా ప్రజలు చిత్తుగా ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రొఫెసర్ రమామెల్కోటె మాట్లాడుతూ బెంగళూరులో బిజెపి భాగస్వామ్య పార్టీ నాయకుడు ఎంపి స్త్రీలపై జరిపిన అత్యాచారాలు గుజుప్సాకరంగా ఉన్నాయని, అలాంటి వ్యక్తికి మోడీ ప్రచారం



సమావేశంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ ఎం.కోదండరామ్. చిత్రంలో ప్రొఫెసర్ జి.హరగోపాల్ తదితరులు

చేశారని ఆరోపించారు. సమావేశంలో భారత్ జోడో అభియాన్ జాతీయ నాయకుడు కవిత కురుగంటి, కమిటి కో-కన్వీనర్ కన్నెగంటి రవి, రవిచందర్, మైసా శ్రీనివాస్, డా.వనమాల, ప్రొఫెసర్ సుకుమార్, అనిశెట్టి శంకర్, డా.రుక్మిణిరావు, రాము, జ్యోతి, విస్సా కిరణ్‌కుమార్, కరుణాకర్ దేశాయి తదితరులు పాల్గొన్నారు.

# కొండా విశ్వేశ్వర్‌రెడ్డి వినతిపై నిర్ణయం తీసుకోండి

## ఇసికి హైకోర్టు సూచన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 2:** బ్యాలెట్ పేపరులో మార్పులపై చేవెళ్ల బిజెపి ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి సమర్పించిన వినతిపత్రాన్ని పరిశీలించి,వీలైనంత త్వరగా నిర్ణయం తీసుకోవాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని హైకోర్టు ఆదేశించింది. పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల నియోజకవర్గం నుంచి విశ్వేశ్వర్‌రెడ్డితో పాటు 46 మంది నామినేషన్లు దాఖలు చేశారని పిటీషనర్ తరఫు న్యాయవాదులు వాదించారు. పిటీషనర్ పేరు ఉన్న మరో వ్యక్తి కూడా నామినేషన్ వేశారన్నారు. జాబితాలో సీరియల్ నెం.2గా పిటీషనర్ పేరు,ఐదో పేరుగా కొండా విశ్వేశ్వర్‌రెడ్డి(సన్‌ఆఫ్ కాంతారెడ్డి) అనే మరో అభ్యర్థి ఉన్నట్లు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. పిటీషనర్ ప్రచారానికి వెళ్తుంటే 5వ నెంబర్ అభ్యర్థా అని అడుగుతున్నారని చెప్పారు. కొండా విశ్వేశ్వర్‌రెడ్డి పేర్లు ఒకే చోట ఉంటే ఓటర్లు అయోమయానికి గురయ్యే అవకాశం ఉందని, ఈ రెండు పేర్ల మధ్య కనీసం 10 నెంబర్లు వ్యత్యాసం ఉండేలా బ్యాలెట్ పేపర్ మార్పులు చేసేలా ఆదేశించాలని కోరారు. దీనికి సంబంధించి గత నెల 30న ఎన్నికల సంఘానికి వినతిపత్రం సమర్పించామన్నారు. వినతి పత్రంపై నిర్ణయం తీసుకునే దాకా సీరియల్ నెంబర్లు కేటాయించకుండా ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. ఎన్నికల సంఘం తరఫున సీనియర్ న్యాయవాది అవినాశ్ దేశాయ్ వాదనలు వినిపిస్తూ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉన్నందున పిటీషనర్ వినతి పత్రాన్ని పరిగణనలోకి తీసుకోలేదన్నారు. ఇరుపక్షాల వాదనలను విన్న ధర్మాసనం బ్యాలెట్ పేపర్లో మార్పులు చేయాలంటూ ఎన్నికల సంఘానికి ఈ దశలో ఉత్తర్వులు ఇవ్వలేమని స్పష్టం చేసింది. అయితే పిటీషనర్ సమర్పించిన వినతి పత్రంపై వీలైనంత త్వరగా నిర్ణయం తీసుకోవాలని ఎన్నికల సంఘానికి సూచిస్తూ పిటీషన్‌పై విచారణను ముగించింది.

# హిందూ ఆచారాలతో చేసుకున్న పెళ్లిళ్లే చెల్లుబాటు

## సుప్రీం ధర్మాసనం స్పష్టీకరణ

**న్యూఢిల్లీ, మే 2:** హిందూ వివాహం చెల్లుబాటు కావాలంటే సముచిత ఆచార వ్యవహారాల మధ్య వివాహ క్రతువు నిర్వహించాల్సిందేనని సుప్రీంకోర్టు స్పష్టంచేసింది. హిందూ వివాహాన్ని పవిత్ర మతపరమైన తంతుగా అభివర్ణించింది. సప్తపదవి పవిత్ర అగ్నిగుండం చుట్టూ ఏడు అడుగుల ప్రాధాన్యతను ప్రస్తావించింది. భవిష్య త్తులో వచ్చే వివాదాల సమయంలో ఇటువంటివి రుజువుగాను ఉంటాయనిపేర్కొంది. అంతేకానీ ఆటపాటలు విందుభోజనాలకోసం నిర్వహించే కార్యక్రమం పెళ్లికాదని జస్టిస్ బీవీ నాగరత్నం నేతృత్వంలోని ధర్మాసనం వెల్లడించింది. సాంప్రదాయ బద్ధంగా వివాహం చేసుకోని ఒకయువ జంట విడాకులకోసం ఆశ్రయించిననేపథ్యంలో కోర్టు ఈమేరకు వ్యాఖ్యలుచేసింది. హిందూ వివాహం ఓ సంస్కారం, పవిత్రమైన మతకర్మ. భారతీయ సమాజంలో దీనికి ఎంతోప్రాధాన్యత ఉందని, వివాహమంటే ఆటపాటలు విందు వినోదాలు, కట్నకానుకలు ఇచ్చిపుచ్చుకునే సందర్భమో, వాణిజ్యపరమైన లావాదేవీనో అసలు కాదని, ఇది కుటుంబ వ్యవస్థకు ఒక గంభీరమైన పునాది కార్యక్రమం అని వ్యాఖ్యానించింది. హిందూ వివాహ చట్టం 1952 లోని సెక్షన్ ఎనిమిదిప్రకారం వివాహాన్ని నమోదుచేయడం వల్ల రుజువు లభిస్తుందని, అయితే సెక్షన్ ఏడు మేరకు ఆచార సాంప్రదాయాలతో వివాహం నిర్వహించకపోతే చట్టబద్ధత లభించదని కోర్టు స్పష్టంచేసింది.



# ఆరు గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ మోసం

## రోడ్‌షోలో బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్



శ్రీరామ్‌నగర్ చౌరస్తాలో జరిగిన రోడ్‌షోలో పాల్గొన్న బిఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి రామారావు, సికిందరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పద్మారావుగౌడ్, ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్.

**హైదరాబాద్ (యూసుఫ్‌గూడ), మే 2, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల పేరుతో మోసం చేస్తోందని బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. సికిందరాబాద్ పార్లమెంట్ బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి పద్మారావుగౌడ్‌కు మద్దతుగా గురువారం సాయంత్రం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని రహమత్‌నగర్ డివిజన్ శ్రీరామ్‌నగర్ చౌరస్తాలో జరిగిన రోడ్‌షోలో స్థానిక శాసనసభ్యులు మాగంటి గోపీనాథ్‌తో కలిసి పాల్గొన్నారు. నియోజకవర్గంలోని అన్ని డివిజన్ల నుంచి పెద్దఎత్తున బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బూతు స్థాయి నాయకులు పాల్గొన్నారు. ఈసందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి గుజరాత్‌ను మోడల్‌గా తీసుకోవాలంటే రాహుల్ గాంధీ మాత్రం గుజరాత్‌ను ఎద్దేవ చేస్తున్నారన్నారు. అదేవిధంగా నరేంద్ర మోడీని బడేబాయ్, రాహుల్‌ను చోటా బాయ్ అంటూ రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానిస్తున్నారని అన్నారు. అధికారంలోకి రాగానే కాంగ్రెస్ ప్రభుత్వ ఆరు గ్యారంటీల్లో భాగంగా 4వేల పెన్షన్, గృహిణిలకు రూ.2,500, రైతు బంధు, రుణమాఫీ ఇస్తామని ఏ ఒక్కటి అమలుపర్చటం లేదన్నారు. బీఆర్‌ఎస్ పార్టీకి 12 సీట్లు గెలిస్తే కేసీఆర్ దేశ రాజకీయాల్లో క్రియాశీలక పాత్ర పోషిస్తారన్నారు.కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పి.విష్ణువర్ధన్‌రెడ్డి, ఇన్‌ఛార్జ్ సోహేల్, కార్పొరేటర్లు దేదిప్యా విజయ్‌కుమార్, రాజ్‌కుమార్ పటేల్, డివిజన్ అధ్యక్షులు డి.సంజీవ, కృష్ణమోహన్, విజయ్‌కుమార్, లియాకత్ ఆలీ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని దోచుకున్న బిఆర్‌ఎస్

**హైదరాబాద్ (కుత్బుల్లాపూర్), మే 2, ప్రభాతవార్త:** లక్ష మెజార్టీతో పట్నం సునీత మహేందర్‌రెడ్డి విజయం ఖాయమని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని షాపూర్‌నగర్‌లో పట్నం సునీత మహేందర్‌రెడ్డి అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ నిర్వహించిన రోడ్ షోకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. గత ముఖ్యమంత్రి తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకుని సర్వ నాశనం చేశారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో డబుల్ బెడ్‌రూమ్‌లు ఇల్లు ఏ ఒక్కరికైనా అందాయా అని ప్రశ్నించారు. నరేంద్రమోడీ నాయకత్వంలో కూడా ప్రజలకు సరైన న్యాయం జరగలేదని మోడీ పాలనకు చరమగీతం పాడాల్సిన అవసరం ఆసన్నమైందన్నారు. వివిధ ప్రాజెక్టుల పేర్లతో ప్రజల్ని మోసగించేందుకు వస్తున్న బిజెపి, బిఆర్‌ఎస్ పార్టీలను తొక్కి లక్ష ఓట్ల మెజార్టీతో పట్నం సునీత మహేందర్‌రెడ్డిని గెలిపించాలని పిలుపునిచ్చారు. కెసిఆర్ కుటుంబానికి చర్లపల్లి జైల్లో డబుల్ బెడ్‌రూం ఇల్లు కట్టీయడం ఖాయమని, అక్కడ కెసిఆర్ కుటుంబం అల్లుడు, బిడ్డ, కొడుకు, కోడలు సంతోషంగా ఉంటారని అన్నారు. మల్కాజ్‌గిరి లోకసభ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గంలో ట్రాఫిక్ ఇబ్బందులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమస్య పరిష్కారానికి ప్రగతి నగర్ నుండి జెఎన్‌టియు వరకు ఫ్లైఓవర్ బ్రిడ్జీని నిర్మించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరారు. ఈ ఫ్లైఓవర్ నిర్మాణంతో ట్రాఫిక్ సమస్యకు పూర్తిగా పరిష్కారమవుతుందన్నారు. సభాధ్యక్షత వహించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కొలన్ హన మంత్‌రెడ్డి మాట్లాడుతూ రాక్షస రాజ్యం పోయి రామరాజ్యం వచ్చిందని అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలంగౌడ్ మాట్లాడుతూ మల్కాజ్‌గిరి లోకసభ అభ్యర్థిగా గెలుపొందిన రేవంత్‌రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రిగా పదోన్నతి పొందారని అన్నారు. కెసిఆర్ పాలనకు చరమగీతం పాడడంలో నిరంతర కృషి, పట్టుదల రేవంత్‌రెడ్డికే సాధ్యం అయ్యిందన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్‌గిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హన్మంత్‌రావు, సంఘం వీరేష్‌గుప్తా, రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కార్యదర్శి నార్సరెడ్డి భూపతి రెడ్డి, సొంటిరెడ్డి పున్నారెడ్డి, బొంగునూరి ప్రభాకర్‌రెడ్డి, బొంగునూరి శ్రీనివాస్‌రెడ్డి, నిజాంపేట్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ గోపాల్‌రెడ్డి, కా ంగ్రెస్ సీనియర్ నాయకులు కొలను శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**డబుల్‌బెడ్ ఇళ్లు ఎవరికైనా అందాయా?**

**దేశంలో మోడీ పాలన పోవాలి**

**షాపూర్‌నగర్ రోడ్‌షోలో సిఎం రేవంత్‌రెడ్డి**

# త్వరలోనే తెరుచుకోనున్న నిజాంషుగర్ ఫ్యాక్టరీలు

## వన్‌టైమ్ సెటిల్మెంట్ కింద రూ.43 కోట్లు విడుదల

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 2:** రాష్ట్రంలో మూతపడ్డ నిజాం షుగర్ ఫ్యాక్టరీలు త్వరలోనే తెరుచుకోనున్నాయి. అధికారం చేపట్టినప్పటి నుంచి నాలుగు నెలలుగా రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రయత్నాలు కొలిక్కి వచ్చినట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. ఈ మేరకు గురువారం సిఎం కార్యాలయం నుంచి విడుదలైన వివరాల మేరకు చక్కెర ఫ్యాక్టరీలకు సంబంధించిన పాత బకాయిలను వన్‌టైమ్ సెటిల్మెంట్ కింద చెల్లించేందుకు రాష్ట్ర ప్రభుత్వం బ్యాంకర్లతో సంప్రదింపులు జరిపింది. అందుకు బ్యాంకర్లు సమ్మతించటంతో ఫ్యాక్టరీల బబాయిలను చెల్లించేందుకు ప్రభుత్వం అంగీకరించింది. వన్‌టైమ్ సెటిల్మెంట్ కింద రూ.43 కోట్లు విడుదల చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మూతపడ్డ చక్కెర పరిశ్రమలను తెరిపించేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో మూతపడ్డ చక్కెర పరిశ్రమల పునరుద్ధరణకు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు సారథ్యంలో జనవరిలోనే మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసింది. బోధన్,ముత్యంపేటలో మూతపడ్డ నిజాం షుగర్ ఫ్యాక్టరీలకు సంబంధించి పాత బకాయిలు,ఆర్థిక ఇబ్బందులపై ఈ కమిటీ పలు దఫాలుగా చర్చలు జరిపింది. బకాయిలు చెల్లింపులకు వన్ టైమ్ సెటిల్మెంట్ అవకాశం ఇవ్వాలని బ్యాంకర్లతో సంప్రదింపులు జరిపింది. సెప్టెంబర్ 17 లోపు చక్కెర పరిశ్రమను పునరుద్ధరిస్తామని ఇటీవలే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు హామీ ఇచ్చారు. వన్‌టైమ్ సెటిల్మెంట్ కింద రాష్ట్ర ప్రభుత్వం రూ.43 కోట్లను విడుదల చేయటంతో త్వరలోనే మూతపడ్డ చక్కెర ఫ్యాక్టరీలు తెరిచేందుకు మార్గం సుగమమైంది.

# శ్రీశైలం ప్రాజెక్టు మరమ్మతుకు ప్రపంచబ్యాంకు నిధుల విడుదలకు సమ్మతి

## కెఆర్‌ఎంబి అధికారులతో కలిసి పరిశీలించిన ప్రపంచబ్యాంకు ప్రతినిధులు

### రెండోరోజు వ్యూపాయింట్ వద్ద అధికారులతో సమావేశం

**హైదరాబాద్, మే 2, ప్రభాతవార్త:** శ్రీశైలం ప్రాజెక్టు ప్లాంజ్‌పుల్,గ్యాలరీ రోడ్డు తోపాటు ఇతర మరమ్మతుల కోసం ప్రపంచబ్యాంకు నిధులు విడుల చేసేందుకు సూత్రపాయంగా సమ్మతి తెలిపింది. శ్రీశైలం డ్యామ్ వ్యూపాయింట్ వద్ద డ్యామ్ అధికారులతో సమావేశం నిర్వహించి డ్యాం మేంటనెన్స్ ఆపరేషన్‌కు అయ్యే నిదుల ప్రణాళికకు బడ్జెట్ రూపకల్పన చేశారు. జలాశయం వివరాలు గతంలో అత్యధిక నీటి ప్రవాహాల కారణంగా చోటు చేసుకున్న ప్రాజెక్టు డ్యామేజి వివరాలు అధికారులను అడిగితెలుసుకున్నారు. శ్రీశైలం జలాశయంను గురువారం రెండోరోజు కూడా ప్రపంచబ్యాంకు ప్రతినిధుల బృందం పరిశీలించింది.కృష్ణా నది యాజమాన్య బోర్డు అధికారులు కూడా ప్రపంచబ్యాంకు అధికారులవెంట వెళ్ళారు. జలాశయంకు జరిపిన మరమ్మతులు ప్రపంచబ్యాంకు సభ్యులు నలుగురు తనిఖీ చేశారు. గురువారం డ్యాంభద్రత, నీటినిల్వలు,క్యాలరీ,గేట్లు,రోప్స్ పనితీరు చూశారు.జలశాయం ముందుబాగంలో ఏర్పాటైన ప్లాంజ్‌పుల్‌నుకూడా పరిశీలించారు. డ్యామం మరమ్మతులకు అంచనావేసిన వ్యయంను బడ్జెట్‌ను పూర్తిగా పరిశీలించింది ప్రపంచబ్యాంకు బృందం.కేంద్రప్రభుత్వంకు అంచనవ్యయాల నివేదికను అందజేయనున్నది. జలాశయం ముందు ఏర్పడిన గొయ్యి గ్యాలరీరోడ్ నిర్మాణంకు ప్రపంచబ్యాంకు నిధులు విడులచేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# కవిత బెయిల్ పిటిషన్‌పై తీర్పు 6వ తేదీకి వాయిదా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 2:** బిఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటీషన్‌పై రౌస్ అవెన్యూ ప్రత్యేక కోర్టు తుది ఉత్తర్వులను వాయిదా వేసింది. ఈనెల 6న తీర్పు ఇస్తామని కోర్టు ప్రకటించింది. 6వ తేదీనే ఈడీ కేసు బెయిల్ పిటీషన్‌పై తుది ఉత్తర్వులు ఇస్తామని తెలిపింది. ఈడీ,సిబిఐ కేసుల్లో కవిత బెయిల్ పిటీషన్లపై తుది ఉత్తర్వులు ఇస్తామని న్యాయమూర్తి కావేరి బవేజా వెల్లడించారు. ఢిల్లీ మద్యం కేసులో బిఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కవితను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు మార్చి 15న అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం తిహార్ జైలులో ఉన్న ఆమె,తనకు సిబిఐ,ఈడీ కేసుల్లో బెయిల్ ఇవ్వాలని రౌస్ అవెన్యూ కోర్టులో వేర్వేరుగా పిటీషన్ దాఖలు చేశారు. ఇటీవలే ఈడీ కేసులో కవిత బెయిల్ పిటీషన్‌పై రౌస్ అవెన్యూ కోర్టు విచారణ జరిపింది. ఈడీ తరఫున న్యాయవాది జోయబ్ హుస్సేన్ సుదీర్ఘ వాదనలు వినిపించారు.

మనీలాండరింగ్ కేసులో అనేక మంది నిందితులకు బెయిల్ రాలేదని ఈడీ తరఫున న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. మరోవైపు కవిత తన ఫోన్లలో సమాచారం డిలీట్ చేశారని అన్నారు. ఆమె ఇచ్చిన 10 ఫోన్లనూ ఫార్మాట్ చేసి ఇచ్చారని, సమాచారం తొలగించడంపై ప్రశ్నిస్తే సమాధానం చెప్పలేదని కోర్టుకు వివరించారు. కవిత సాక్ష్యాలు ధ్వంసం చేశారని, సాక్షులను బెదిరించారని ఆరోపిస్తూ ఆయన వాదనలు ముగించారు. ఈ క్రమంలోనే ఈడీ వాదనలపై రిజాయిన్డర్ లిఖిత పూర్వకంగా ఇస్తామని కవిత తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఇరుపక్షాల వాదనలు విన్న రౌస్ అవెన్యూ కోర్టు కవిత బెయిల్ పిటీషన్‌పై మే 6న తీర్పు వెల్లడిస్తామని తెలిపింది. మరోవైపు ఢిల్లీ లిక్కర్ కేసు విధానంపై సిబిఐ నమోదు చేసిన కేసులో కవిత బెయిల్ పిటీషన్‌పై రౌస్ అవెన్యూ కోర్టు విచారణ చేపట్టింది.

పిఎంఎల్‌ఎ సెక్షన్ 45 ప్రకారం బెయిల్‌కు కవిత అర్హురాలని ఆమె తరఫు న్యాయవాది కోర్టుకు వివరించారు, ఎలాంటి ఆధారాలు లేకుండా ఆమెను అరెస్ట్ చేశారని పేర్కొన్నారు. అనంతరం సీబిఐ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ ఈ కేసు దర్యాప్తును కవిత ప్రభావితం చేయగలరని అన్నారు. లిక్కర్ కేసులో ఆమె కీలక వ్యక్తిగా ఉన్నారని చెప్పారు. అందుకే కవితకు బెయిల్ ఇవ్వొద్దని కోర్టును కోరారు. ఇరువైపుల వాదనలు విన్న రౌస్ అవెన్యూ కోర్టు దీనిపై మే 2న తుది ఉత్తర్వులు ఇస్తామని వెల్లడించచిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే గురువారం మరోసారి విచారణ జరిపిన న్యాయస్థానం ఈడీ,సిబిఐ కేసుల్లో బెయిల్ పిటీషన్‌పై ఈనెల 6వ తేదీన ఉత్తర్వులు ఇస్తామని పేర్కొంది.

# బుల్‌డోజర్లతో యుపి సిఎం ఎన్నికల ర్యాలీ

## ఎస్పీ కోటను బద్దలు కొట్టేందుకు బిజెపి కసరత్తు

**మెయిన్‌పురి(యుపి), మే 2:** సమాజ్‌వాది పార్టీకి పెట్టని కోటగా ఉన్న మెయిన్‌పురి నియోజకవర్గంలోముఖ్యమంత్రియోగి ఆదిత్యనాథ్ బుల్‌డోజర్లతో ఎన్నికల ర్యాలీ నిర్వహించారు. ఇందుకోసం ఏకంగా 14 బుల్‌డోజర్లను రోడ్‌షోకు రప్పించారు బిజెపి నేతలు కార్యకర్తలు. ఈనియోజకవర్గంనుంచి అఖిలేష్‌యాదవ్ సతీమణి ప్రస్తుత ఎంపి డింపుల్ యాదవ్ ఎస్పీ తరపున పోటీచేస్తున్న సంగతి తెలిసిందే. వాస్తవానికి ఎన్నికల ర్యాలీల్లో చిన్నకార్ల కాన్వాయ్‌లు ఎక్కువకనిపిస్తాయి. ముందుమైకుల హోరుతో ఉన్న వాహనాలకుతోడు ఇవే ఎక్కువ కనిపిస్తాయి. అలాంటిదియుపిసిఎం ఏకంగా బుల్‌డోజర్లను కాన్వాయ్‌లోకి రప్పించారనిపిస్తోంది. ప్రత్యేకంగా డిజైన్‌చేసిన ట్రక్కునుంచి ఆయన ర్యాలీలోప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఇతర వాహనాలను తన సెక్యూరిటీ సిబ్బంది ఇతరులకు అప్పగించి ఇరుకురోడ్లగుండా బుల్‌డోజర్లతో ప్రచారం నిర్వహించారు. బుల్‌డోజర్లపైనున్న కార్యకర్తలు, నాయకులు ఆయనపై పూలవర్షం కురిపించారు. ఈనియోజకవర్గంలో యుపిమంత్రి ఠాకూర్ జైవీర్‌సింగ్, బిఎస్‌పి శివకుమార్‌యాదవ్‌లు పోటీచేస్తున్నారు. రాష్ట్రంలో మాఫియా, గూండా శక్తులపై బుల్‌డోజర్‌లా యోగి ప్రభుత్వం కఠిన చర్యలుచేపట్టిందన్న భావన కల్పించేందుకు ఈ బుల్‌డోజర్లనుప్రచారంలో వినియోగించినట్లుమెయిన్‌పురి స్థానిక బిజెపి నాయకుడొకరు చెప్పారు. ఇప్పటికే ఆదిత్యనాద్‌ను అక్కడిప్రజలు బుల్‌డోజర్‌బాబా అని పిలుస్తున్నారు. మాఫియాలు, నేరగాళ్ల ఇళ్లను కూల్చివేసేందుకు యుపిలో బుల్‌డోజర్లను ఉపయోగించిన సంగతి తెలిసిందే. రాష్ట్రంలో నేరగాళ్ల,మాఫియా, గూండాలను పూర్తిగా నిర్మూలించి శాంతిభద్రతలను పరిరక్షించామని, అందుకోసమే యోగి ఆదిత్యనాథ్ హయాంలో బుల్‌డోజర్‌స్థాయిలో కట్టడి జరిగిందన్న భావనకల్పించేందుకే ఈ బుల్‌డోజర్లప్రచారం జరిగిందని స్థానిక బిజెపి నేతలు వెల్లడించారు.



# సిపిఎం పార్టీ తరపున 31 మంది స్టార్ క్యాంపెయినర్లు

## భువనగిరి సిపిఎం తరపున ప్రచారం

### మిగిలిన 16 స్థానాల్లో కాంగ్రెస్‌కు మద్దతు

**హైదరాబాద్, మే 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జరగనున్న లోకసభ ఎన్నికల్లో సీపీఐఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ తరపున 31 మంది స్టార్ క్యాంపెయినర్లు ప్రచారంలో పాల్గొననున్నారు. సీపీఐఎం పార్టీ రాష్ట్రంలోని 17 లోకసభ స్థానాల్లో కేవలం భువనగిరి లోకసభ స్థానం నుంచి మాత్రమే పోటీ చేస్తోంది. భువనగిరి స్థానం నుంచి పార్టీ సీనియర్ నేతల ఎండీ జహంగీర్ పోటీ చేస్తున్నారు. సీపీఎం పార్టీ పోటీ చేస్తున్న భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో సీపీఎంకి ఓటేయాలని స్టార్ క్యాంపెయినర్లు ప్రచారం చేయనున్నారు.

మిగిలిన ప్రాంతాల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ప్రచారం నిర్వహిస్తారు. స్టార్ క్యాంపెయినర్లలో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, పొలిట్‌బ్యూరో సభ్యులు బృందా కరత్, సుభాషిణి అలీ, బీవీ రాఘవులు ఉన్నారు. కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ పుణ్యవతి, బి వెంకట్, విజ్జు కృష్ణన్, పి మధు ఉన్నారు. జాతీయ నాయకులు ఎం సాయిబాబు, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చెరుపల్లి సీతారాములు, ఎస్ వీరయ్య, టి జ్యోతి, పి సుదర్శన్, చుక్కా రాములు, జూలకంటి రంగారెడ్డి, డీజీ నరసింహారావు, టి సాగర్, జాన్ వెస్లీ, పాలడుగు భాస్కర్, ఎంబీ అబ్బాస్, మల్లు లక్ష్మి, రాష్ట్ర నాయకులు జి రాములు, బండారు రవి కుమార్, యాదాద్రి జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్, సూర్యాపేట జిల్లా కార్యదర్శి ఎం నాగార్జున రెడ్డి, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి కాడిగల్ల భాస్కర్, జనగాం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, నల్గొండ జిల్లా కార్యదర్శి ఎం సుధాకర్‌రెడ్డి, సిద్ధిపేట జిల్లా కార్యదర్శి అముదాల మల్లారెడ్డి తదితరులు ఉన్నారు.

# 223 మంది ఉద్యోగులు ఔట్

## ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ ఆదేశాలు!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 2:** ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ఓ పక్క జైలు అనుభవిస్తుండగా ఆమ్ ఆద్మీ మరోషాక్ తగిలింది. ఆప్ ప్రభుత్వం నియమించిన 223 మంది ఉద్యోగులను తొలగిస్తూ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా సంచల నిర్ణయం తీసుకున్నారు. ఢిల్లీ మహిళా కమిషన్‌కు చెందిన 223 మంది ఉద్యోగులను తొలగిస్తూ లెఫ్టినెంట్ గవర్నర్ సక్సేనా ఆదేశాలు జారీ చేశారు. తక్షణమే తన ఆదేశాలు అమలులోకి రానున్నట్టు తెలిపారు. గతంలో ఢిల్లీ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్‌గా పనిచేసిన స్వాతిమాలివాల్ అక్రమాలకు పాల్పడ్డారని.. అనుమతి లేకుండా 223 కొత్త సృష్టించారు. కాంట్రాక్టు కింద ఉద్యోగులను నియమించారని, నిబంధనలకు విరుద్ధంగా నియామకాలు జరిగాయని ఆరోపణలు వచ్చాయి. 40 మంది ఉద్యోగుల నియమకానికి మాత్రమే అనుమతి ఇస్తూ ఢిల్లీ మహిళా కమిషన్ ఆదేశాలు ఇచ్చిందని, కానీ లెఫ్టినెంట్ గవర్నర్ అనుమతి లేకుండా 223 కొత్త పోస్టులను అంగీకరించారని ప్రధాన ఆరోపణ.కాంట్రాక్టు పద్ధతిలో ఉద్యోగులను నియమించే అధికారం మహిళా కమిషన్‌కు లేదని సక్సేనా తన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# ఒకేఒక్క పరుగు తేడాతో ఆరెంజ్ ఆర్మీ విక్టరీ

## చివరి వరకూ పోరాడినా ఓటమి తప్పని రాజస్థాన్ రాయల్స్



**హైదరాబాద్, మే 2:** సొంతమైదానంలో సన్‌రైజర్స్ తన పట్టును నిలదొక్కుకో గలిగింది. రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆరెంజ్ ఆర్మీ కేవలం ఒకే ఒక్క పరుగు తేడాతో విజయం సాధించింది. మ్యాచ్ ఆద్యంతం అత్యంత ఉత్కంఠగా సాగింది. ఐపిఎల్ సీజన్‌లో 50 వ మ్యాచ్ హైదరాబాద్‌లోని ఉప్పల్ మైదానంలో ఇరు జట్ల ఫ్యాన్స్ హర్షాతిరేకాలమధ్య జోరుగా సాగింది. తొలుత బ్యాటింగ్‌చేసిన సన్‌రైజర్స్ మూడు వికెట్ల నష్టానికి 201 పరుగులుచేసింది. ప్రత్యర్థి రాజస్థాన్‌కు 202 పరుగుల లక్ష్యం విధించింది. తర్వాత బ్యాటింగ్‌చేపట్టిన రాజస్థాన్ ఎంతో జాగ్రత్తగా ఆడినా తన ఓటమినుంచి గట్టెక్కలేకపోయింది. చివరివరకూ అత్యంత కట్టుదిట్టంగా బ్యాటింగ్‌చేస్తూ బౌలర్లకు చుక్కలు చూపించినా చిట్టచివరి బంతికి అవసరమైన రెండు పరుగుల సాధనలో కేవలం ఒకే ఒక్కపరుగు సాధించింది. దీనితో 200 పరుగులవద్దనే నిలిచిపోయింది. చివరి ఓవర్‌లో రాజస్థాన్ లక్ష్యం 13 పరుగులు అయితేఈఓవర్ వేసింది ఆరెంజ్ ఆర్మీలో భువనేశ్వర్‌కుమార్. తొలిబంతికి అశ్విన్ సింగిల్‌తీసాడు. రెండో బంతికి రెండుపరుగులు,మూడో బంతికి పావెల్‌ఫోర్ కొట్టాడు. నాలుగో బంతికి రెండు పరుగులు చేయగా ఐదో బంతికి మరో రెండు పరుగులు వచ్చాయి.

చివరిబంతికి లక్ష్యం రెండు పరుగులు కావడంతో పావెల్ అనుకోకుండా ఔట్ అయ్యాడు. దీనితో ఒకే ఒక్కపరుగు తేడాతో హైదరాబాద్ విజయం సాధించింది. రాజస్థాన్ జట్టులో పరాగ్, జైస్వాల్‌లు అర్ధసెంచరీలతో మెరిసినప్పటికీ సన్‌రైజర్స్ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్‌చేయడంతో మిగిలిన బ్యాటర్లు విఫలం అయ్యారు. చివరిలోపొవెల్ రాజస్థాన్‌కు విజయం తెచ్చేందుకు కృషిచేసినా చివరి బంతికి ఎల్బీడబ్ల్యు కావడంతో ఓటమి ఖరారయిపోయింది. లక్ష్యసాధనలోకి వచ్చిన రాజస్థాన్‌కు ఆరంభంలోనే షాక్ తగిలింది. తొలి ఓవర్‌లోనే రెండు కీలక వికెట్లునష్టపోయింది. భువనేశ్వర్‌వేసిన మొదటి ఓవర్‌లో రెండో బంతిని ఎదుర్కొన్న బట్లర్ జాన్సెన్‌కు క్యాచౌట్ అయ్యాడు. తర్వాత క్రీజులోకి వచ్చిన సంజూశాంసన్‌కూడా క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. ఆతర్వాత వచ్చిన రియాన్‌పరాగ్ 77, ఓపెనర్ జైస్వాల్:లు 67 పరుగులతో కలిసి విజృంభించాడు. పవర్‌ప్లేలోపే వీళ్లిద్దరూ ఔట్ కావాలి కానీ రెండుసార్లుకూడా క్యాచ్‌మిస్సయింది. జాన్సెన్‌వేసిన నాలుగో ఓవర్‌లో తొలి బంతిని జైస్వాల్ ఎదుర్కొన్నాడు. కెప్టెన్ కమిన్స్ క్యాచ్‌డ్రాప్‌చేసాడు. నటరాజన్‌వేసిన ఆరో ఓవర్‌లో ఐదో బంతిని పరాగ్ ఎదుర్కొనగా అభిషేక్‌క్యాచ్‌డ్రాప్ చేసాడు. దీనితో ఇద్దరూ ఔంట్‌నుంచి తప్పించుకుని చెరో అర్ధసెంచరీనిచేసారు. కానీ నటరాజన్‌బౌలింగ్‌లో 14 వోవర్‌లో మూడో బంతికి జైస్వాల్ బౌల్డ్ అయ్యాడు. పరాగ్ ఔట్ అయ్యాక క్రీజులోకి వచ్చిన హెట్‌మెయిర్ 13, ధ్రువ్‌జురెల్ ఒకేఒక్కపరుగుచేసి ఎక్కువసేపు నిలబడలేక పోయారు.

చివరిలో పావెల్ రాణించినా లాభంలేకపోయింది. రెండు బంతుల్లో నాలుగు పరుగులుచేయాలి. భువనేశ్వర్ వేసిన 19.5 ఓవర్‌లో రెండు పరుగులకోసం ప్రయత్నించి రనౌట్‌కావాల్సింది తృటిలో తప్పించుకున్నాడు. ఇక చివరిబంతికి రెండు పరుగులు అవసరం కాగా పావెల్ ఎల్బీ అయ్యాడు. దీనితో ఒకే ఒక్కపరుగుతేడాతో ఆరెంజ్ ఆర్మీ విజయం సాధించింది.

# తెలంగాణకు కాంగ్రెస్ ప్రత్యేక మేనిఫెస్టో నేడు విడుదల

**హైదరాబాద్,మే 2, ప్రభాతవార్త:** లోకసభ ఎన్నికలు మే13న జరుగుతున్న సందర్భంగా టిపిసిసి తెలంగాణ ప్రజావసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రత్యేక మ్యానిఫెస్టోను శుక్రవారం గాంధీభవన్‌లో విడుదల చేసేందుకు సన్నాహాలు చేపట్టింది.తెలంగాణ అభివృద్ధికి బిజెపి ఒక అడ్డంకి అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యంగ్యాస్త్రంతో 'ఎక్స్'వేదికపై ట్వీట్ చేశారు. బిజెపి తెలంగాణకు ఇచ్చింది ఇదీ అంటూ సిఎం రేవంత్‌రెడ్డి తన తలపై ఒక బాక్స్‌పెట్టుకొని దానిపై గాడిదగుడ్డ అంటూ రాసిన ఫోటోతో ట్వీట్ సామాజిక మాధ్యమంలో అత్యంత వేగంగా చక్కర్లు కొడుతున్నది. తెలంగాణకు బిజెపి తన పదేళ్ళ పాలన కాలంలో "గాడిదగుడ్డ" ఇచ్చిందని టిపిసిసి అధ్యక్షుడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వివిధ వేదికల నుంచి బలమైన దాడీ చేస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్ ఢిల్లీపీఠం ఎక్కితే ఏం చేయబోతుందనే అంశంపై తెలంగాణీయుల్లో ఆసక్తి రేపుతున్నది. కాంగ్రెస్‌పార్టీ తన జాతీయ మ్యానిఫెస్టోను ఏప్రిల్6న తుక్కుగూడలో ప్రకటించింది.కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ, ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే, తెలంగాణ ప్రదేశ్‌కాంగ్రెస్ అధ్యక్షుడు,ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి "జనజాతర" బహిరంగసభలో తెలుగులో జాతీయ కాంగ్రెస్ మేనిఫెస్టోను విడుదలచేశారు.తుక్కుగూడ టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి సెంటిమెంట్ స్థలం కావడంతో అక్కడ నుంచి పార్లమెంట్ ఎన్నికల శంఖరావరం మ్రోగించారు.ఆ వేదికపై నుంచి నిరుద్యోగులు, మహిళలకు కీలకమైన హామిలను ప్రకటించారు.న్యాయ్ పత్ర పేరుతో మేనిఫెస్టోను విడుదల చేసిన సందర్భంగా రాహుల్‌గాంధీ ఫోన్‌ట్యాపింగ్,ఎలక్టోరల్ బాండ్స్ అంశాలపై ప్రజలను ఆకట్టుకొనేలా ప్రసంగించారు.ఇప్పుడు కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఏఏ కార్యాక్రమాలను చేపట్టి అభివృద్ధి దిశగా తెలంగాణను తీసుకెళ్ళడానికి కృషిచేస్తుందనే అంశపై ఎన్నికల ప్రణాళిక విడుదల చేయనున్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం అమలు చేయాల్సిన హామిలను త్వరగాఅమలు పరచడం, కాజిపేటలో కోచ్‌ఫ్యాక్టరీఏర్పాటు, బయ్యారం స్టీల్ ప్లాంట్ ఏర్పాటు వంటి అనేక అంశాలతోపాటు నవోదయ, కేంద్రీయ విద్యాలయాలు కొత్తజిల్లాల ప్రాతిపదికన కేటాయింపు, అంతర్జాతీయ స్థాయిలో స్కూళ్ళు, విద్యాసంస్థలు విశ్వవిద్యాలయాల ఏర్పాటు వంటి అనేక మౌళికవసతులు కేంద్రం జాతీయ హోదాతో నిర్మించడానికి సంసిద్ధతను తెలపుతు ఎన్నికల ప్రణాళిక విడుదల చేయనున్నారు.

# 'హరిహర వీరమల్లు' ఫస్ట్‌పార్ట్ టీజర్



పవర్‌స్టార్ పవన్‌కళ్యాణ్ తొలి సారిగా 'హరిహర వీరమల్లు' అనే పీరియాడికల్ యాక్షన్ అడ్వెంచర్ సినిమాలో నటిస్తున్నారు. మెగా సూర్యప్రొడక్షన్స్ పతాకంపై ప్రముఖ నిర్మాత ఎఎం రత్నం అత్యంత భారీ బడ్జెట్‌తో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తు న్నారు. 17వ శతాబ్దంలో పేదల పక్షాన పోరాడిన ఒక యోధుడి కథగా రూపొందుతున్న ఈ యాక్షన్ అడ్వెంచర్ చిత్రం కోసం నిర్మాతలు ప్రత్యేకంగా చార్మినార్, ఎర్రకోట , మచిలీ పట్నం ఓడరేవు వంటి భారీ సెట్‌లను అంతర్జాతీయ స్థాయి నిర్మాణ విలువలతో ఎక్కడా రాజీపడ కుండా నిర్మించారు.. వీరమల్లుగా వెండితెరపై పవన్ సాహసాలను చూడటం కోసం అభిమానులు, సినీప్రేమికులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజాగా ఈచిత్రం రెండు భాగాలుగా రానుందని ప్రకటిస్తూ మొదటి భాగం నుంచి టీజర్‌ను విడుదల చేశారు. హరిహర వీరమల్లు పార్ట్-1 ,స్వార్డ్ వర్సెస్ స్పిరిట్ పేరుతో ప్రేక్షకుల ముందుకు రానుంది.. పేదలు దోపిడీకి గురవుతూ, ధనవంతులు మరింత అభివృద్ధి చెందుతున్న ప్రాంతంలో..న్యాయంకోసం యుద్ధం చేసే ఒంటరి యోధుడుగా పవన్ కళ్యాణ్ పోషిస్తున్న హరిహర వీరమల్లు పాత్రను టీజర్‌లో చూపించారు. నిధి అగర్వాల్, బాబీడియోల్, సునీల్, నోరాఫతేహి తదితరులు నటిస్తున్నారు. ఆస్కార్ విజేత కీరవాణి సంగీతం అందిస్తున్నారు.

## అదిరిపోయే సంగీతం విజువల్స్.



అదిరిపోయే సంగీతం.. మెస్మరైజ్ చేసే విజువల్స్.. హైక్లాస్ మేకింగ్, ఊరమాస్ స్టెప్పులు.. క్లాప్ కొట్టించే ఐకాన్ స్టార్.. ఇలా ఒకటేమిటి.. పుష్ప.పుష్ప.. పుష్పరాజ్.. నవ్వు గడ్డం అట్టా సవరిస్తుంటే.. దేశం దద్దరిల్లే.. ఈ పాట వింటుంటే అందరికీ గూజ్‌బంప్స్, ఇక ఐకాన్ స్టార్ అభిమానుల సంబంరం గురించి ప్రత్యేకంగా చెప్పా ల్సిన పనిలేదు.. ఎస్.. ఎంతో ఎదురుస్తున్న పుష్ప2 ది రూల్‌లోని తొలి లిరికల్ సాంగ్ వీడియోకు వస్తున్న అప్లాజ్ అది.. చంద్రబోస్ లిరిక్స్ అందించిన ఈ పాట హైమాసివ్‌గా పూర్తి కమర్షి యల్ సాంగ్‌గా నిలిచింది.. తెలుగుతోపాటు హిందీ, తమిళ, మలయాళ, కన్నడ, బెంగాలీ భాషల్లో కూడా విడుదల చేశారు.. తాజాగా ఈ పాటతో ఐకాన్‌స్టార్ అభిమానులు, పుష్ప ప్రేమికులు సంబరాల్లో ఉన్నారు. ఈఏడాది ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈచిత్రాన్ని వరల్డ్‌వైడ్‌గా మేకర్స్ విడుదల చేస్తున్నారు.

# సరికొత్త అనుభూతి.. 'పడమటి కొండల్లో'



శ్రీదేవి క్రియేషన్స్ బ్యానర్‌పై విన్విత ఎంటర్‌టైన్‌మెంట్స్ సమర్పణ ద్వారా జయకృష్ణ దురుగడ్డ నిర్మాతగా 'పడమటి కొండల్లో' చిత్ర నిర్మాణం జరిగింది. ఈసినిమాకు దర్శకత్వం వహించిన నరేష్ పెంట, సంగీతం కూడ అందించారు. హీరో ఫస్ట్‌లుక్ పోస్టర్ ఇటీవల సాయి ధరమ్‌తేజ్ విడుదల చేశారు.. ఇపుడు హీరోయిన్ యశస్వి శ్రీనివాస్ ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు.. ఆమె ఈచిత్రంలో విభన్నమైన పాత్రలో కన్పించబోతున్నారు. కాగా శ్రావ్యరెడ్డి ఎర్రరంగు చీరలో జుట్టు విరబోసుకుని చేతిలో కత్తిపట్టుకున్న కాళీమాతగా ఉన్న లుక్ అంచనాలను పెంచేసింది.. ఈచిత్రంతో సరికొత్త ఎక్స్‌పీరియన్స్‌ను ప్రేక్షకులు పొందు తారని మేకర్స్ తెలిపారు.



న్యూ ఫొటో లుక్: జరీన్ ఖాన్

# థియేటర్స్‌లో చూద్దాం.. హాయిగా నవ్వుకుందాం: హీరో అడివి శేష్



అల్లరి నరేష్ తాజాచిత్రం ఆఒక్కటీ అడక్కు.. ఈచిత్రం ఈనెల 3న విడుదల కానుంది .మల్లి అంకం దర్శకుడు.. చిలక ప్రొడక్షన్స్ బ్యానర్‌లో రాజీవ్ చిలక నిర్మిస్తున్నారు. యూనిట్ ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించింది.. ప్రముఖ హీరో అడివి శేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అల్లరి నరేష్ మాట్లాడుతూ, తాను ఈ స్టేజ్‌లో ఇన్ని సంవత్సరాలు పరిశ్రమలో ఉన్నానంటే కారణం మా నాన్నగారు ఆయన ఉన్నన్ని రోజులు నాతో సినిమాలు చేసి హిట్లు ఇచ్చి , నన్ను సక్సెస్ ఫుల్‌యాక్టర్‌ను చేశారన్నారు. అడివి శేష్ మాట్లాడుతూ ఈచిత్రం మంచి విజయం సాధించాలని అందరూ థియేటర్లలో సినిమా చూద్దామని హాయిగా నవ్వుకుందామని అన్నారు .హీరోయిన్ ఫారియా అబ్దుల్లా, సహనిర్మాత భరత్, దర్శకుడు మల్లి అంకం, రచయిత, దర్శకుడు బివిఎస్ రవి, చిత్ర నిర్మాత రాజీవ్, జామి లివర్, దర్శకుడు విజయ్ కనకమేడల, విజయ్ బిన్నీ, దేవా కట్టా, అబ్బూరి రవి మాట్లాడారు.

# 'నవీన్ చంద్రకు దాదాసాహెబ్ ఫాల్కే ఫిలిం ఫెస్టివల్ అవార్డు



ఇంపాక్ట్ స్టార్ నవీన్ చంద్ర మరో అద్భుతమైన ఘనత సాధించారు. ఈ ఏడాది దాదా సాహెబ్ ఫాల్కే ఫిల్మ్‌ఫెస్టివల్‌లో ఉత్తమ నటుడిగాఅవార్డు అందుకున్నారు. మంత్ ఆఫ్‌మధు సినిమా లోని ఆయన అద్భుతమైన నటనకు ఈ ప్రతిష్టాత్మక పురస్కారం లభించింది. భారతీయ సినిమాచరిత్రలో దిగ్గజాలైన దాదాసాహెబ్ ఫాల్కే ఫిలిం ఫెస్టివల్ పేరిట అందజేసే ఈ అవార్డు అందుకోవటం నవీన్ అందుకోవటం అభినందనీయమని పలువురు ఏర్కొన్నారు.. 2001 లో అందాల రాక్షసి సినిమాతో హీరోగాఎంట్రీ ఇచ్చిన నవీన్ ఆ తర్వాత కంటెంట్ లో బలం ఉన్నకథలనే ఎంచుకుంటూ వస్తున్నారు... ప్రస్తుతం గేమ్ ఛేంజర్ సినిమాతోపాటు పలు చిత్రాల్లో నటిస్తున్నారు.

కామెడీ కింగ్ 'అల్లరి' నరేష్ తాజా చిత్రం 'ఆ ఒక్కటీ అడక్కు'. మల్లి అంకం దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈసినిమాను చిలక ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాజీవ్ చిలక నిర్మిస్తున్నారు. ఇందులో ఫరియా అబ్దుల్లా హీరోయిన్‌గా నటిస్తోంది.. అల్లరి నరేష్ చాలా గ్యాప్ తర్వాత చేస్తున్న కామెడీ ఎంటర్‌టైనర్ కావటంతో ఈసినిమాపై ఆసక్తి పెరిగింది. మే 3న ఈచిత్రం విడుదల కానున్న నేపథ్యంలో హీరో 'అల్లరి' నరేష్‌తో ఇంటర్వ్యూ విశేషాలు మీకోసం..

# ప్రేక్షకుల అభిరుచి కూడా మారింది



**మీ ఫాదర్ క్లాసిక్ 'ఆ ఒక్కటీ అడక్కు' టైటిల్ పెట్టటం ఎలా అన్పించింది?**

కచ్చితంగా బరువుగా ఉంటుంది.. ఆ సినిమాకూ, ఈసినిమాకు పోలిక పెడతారేమో అని కాస్త ఒత్తిడిగా అన్పించింది.అయితే ఆసినిమాకు ఈసినిమాకు ఎలాంటి సంబంధం లేదు. రకరకాల పేర్లు అనుకున్నపుడు ఒక సందర్భంలో సడన్‌గా ఆ ఒక్కటీ అడక్కు.. వచ్చిం ది. నిజానికి ఈ టైటిల్ యాప్ట్... హీరోకి ఏజ్ బార్ అయి నప్పటికీ పెళ్లి కాదు.. అందరూ తనను పెళ్లిఎపుడు.. పప్పన్నం ఎపుడు పెడుతున్నావ్.అంటేచిరాకుతో చెప్పే డైలాగ్ 'ఆ ఒక్కటీ అడక్కు'.

**మళ్లీ కామెడీ సబ్జెక్టు చేయటానికి కారణం?**

అన్నీ సమాంతరంగా చేయాలనే ఆలోచనతోనే ఉన్నాను. నాంది., మారేడుమిల్లి ,ఉగ్రం.. నా సామిరంగా.. దేనికవే భిన్నమైన చిత్రాలు.. కామెడీకథలు బాగా నచ్చితేనే చేయాలని భావించాను.. ప్రేక్షకుల అభిరుచి కూడా మారింది. కథలో కామెడీ ఉంటేనే ప్రేక్షకులు ఆస్వాదిస్తారు ఇలాంటి సమయంలోమల్లిగారు ఈ కథతో వచ్చారు. నాకు నచ్చింది. పెళ్లి చుట్టూ జరుగుతున్న కోట్ల వ్యాపారాన్ని వినోదాత్మకంగా చూపిస్తూనే మంచి సందేశంఉంటుంది.

**కామెడీ, మెసేజ్‌ను ఎలా బ్యాలెన్స్ చేశారు?**

సినిమా ఆద్యంతం నవ్వులు పంచినప్పటికీ చివర్లో ఏదో మంచి సందేశం ఉండాలి. కితకితలు కామెడీ సినిమానే.కానీ అందులో చూపించిన ఇన్నర్ బ్యూటీ సందేశం ప్రేక్షకులకు అద్భుతంగా కనెక్ట్ అయ్యింది.. నాన్నగారి సినిమాల్లో కూడ అంతర్లీనంగా మంచి సందేశం ఉంటుంది. ఈసినిమాలో చూపించేసందేశం కూడా ప్రేక్షకులను కదిలించేలా ఉంటుంది.

**చాలా రోజుల తర్వాత కామెడీ చేయటం ఎలా అన్పించింది?**

కామెడీ చేసి నవ్వించటం చాలాకష్టం.. ఈ మధ్య కొంచెం ఫైట్లు చేసి బెండు తీరిపోయింది (నవ్వుతూ), మళ్లీ కామెడీ చేయటం చాలా హ్యాపీగా ఉంది.. మళ్లీ కామెడీ సినిమా చేయటం హోమ్‌గ్రౌండ్లఓ ఆడినట్టుగా ఉంది. కామెడీకి గతంలో కంటే ఆదరణ పెరిగింది.

**దర్శకత్వం ఎపుడు చేస్తారు?**

ప్రస్తుతం నా దృష్టి నటనపైనే ఉంది. దర్శకత్వం చేసే ఆలోచనలు ప్రస్తుతానికి లేవు. అందరూ 'సుడిగాడు-2' కోసం అడుగుతున్నారు. ఓ ఐడియా వచ్చింది. అది రాస్తున్నా.

**ఏ హీరోలతో కలిసి పనిచేయాలని ఉంది?**

వెంకటేష్‌గారితో కలిసి పనిచేయాలని ఉంది.. ఆయనకామెడీ టైమింగ్ అద్భుతం.. ఆయన నేను కలిసి ఫుల్‌లెంగ్త్ కామెడీ సినిమా చేస్తే బావుంటుందని భావిస్తున్నాను..అందరి హీరోలతో చేయాలని అమితాబ్ బచ్చన్, కమల్‌హాసన్‌గారితో ఒక్క సీన్ అయిన షేర్ చేసుకోవాలని ఉంటుంది.

**కొత్తగా చేస్తున్న సినిమాలు?**

బచ్చల మల్లి షూటింగ్ జరుగుతోంది.రెండు ప్రాజెక్టులు కమిట్ అయ్యాను. త్వరలోనే చెబుతా.

# 'ఆరంభం' మూవీ ట్రైలర్ లాంచ్

మోహన్ భగత్, సుప్రిత సత్యనారాయణ్, భూషణ్ కళ్యాణ్, రవీంద్ర విజయ్ కీలకపాత్రల్లో నటించిన చిత్రం ఆరంభం.. ఈసినిమాను ఏవీటి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై అభిషేక్ వీటి నిర్మించారు. అజయ్ నాగ్.వి దర్శకత్వం వహించారు.ఎమోషనల్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన 'ఆరంభం' సినిమా మే 10న గ్రాండ్‌గా విడుదల కానుంది. తాజాగా ఈసినిమా ట్రైలర్ విడుదల



కార్యక్రమాన్ని హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో నిర్వహించారు.. నిర్మాత అభిషేక్ మాట్లాడుతూ, ఈచిత్రం అందరికీ తప్పకుండా నచ్చేలా ఉంటుందన్నారు.. టీజర్‌ను విడుదల చేసిన నాగచైతన్య గారికి థాంక్స్ అని అన్నారు. మంచి కంటెంట్ ఉన్న సినిమాలకు ఆదరణ దక్కుతున్న రోజులివి అని, ఆరంభం కూడా సక్సెస్‌అవుతుందనే నమ్ముతున్నామనిచెప్పారు. కార్యక్రమంలో నటి సురభి ప్రభావతి, అభిషేక్ బోడెపల్లి, రవీంద్ర విజయ్, దర్శకుడు అజయ్ నాగ్, హీరో మోహన్ భగత్, లిరిసిస్ట్ శ్రీకాంత్, ఆదిత్య తివారీ, ప్రీతమ్ గాయత్రి, సంగీత దర్శకుడు సింజిత్ యెర్రమిల్లి తదితరులు మాట్లాడారు.

# కురులకు ఉల్లి నూనె !



పని ఒత్తిడి, వాతావరణ కాలుష్యం కారణంగా చాలామందికి చిన్న వయసులోనే వివిధ రకాల జుట్టు సమస్యలు తలెత్తుతున్నాయి. వీటిని దూరం చేసుకునేందుకు మార్కెట్లో దొరికే వివిధ రకాల హెయిర్ కేర్ ఉత్పత్తులు, నూనెలను ఆశ్రయిస్తున్నారు. కానీ, ఇలాంటి ఉత్పత్తులను ఇంట్లోనే సహజసిద్ధంగా చేసుకోవచ్చు. ఈ ఉల్లి నూనె అలాంటిదే!

**కావాల్సినవి :...** 1. కొబ్బరినూనె-అరకప్పు, కరివేపాకు-15 నుంచి 20 రెబ్బలు, మెంతులు-టేబుల్ స్పూన్, ఉల్లిపాయ- (సన్నగా తరుక్కోవాలి),

**తయారీ :** పైన చెప్పిన పదార్థాలన్నీ ఓ మందపాటి పాత్రలో తీసుకుని మీడియం మంటపై అరగంట పాటు మరగనివ్వాలి.

ఆ తర్వాత మిశ్రమాన్ని చల్లారనిచ్చి వడకట్టాలి. ఈ నూనెను బాటిల్‌లో నింపి మీకు కావాల్సి నప్పుడు ఉపయోగించచ్చు.

ప్రయోజనాలివే !....

- ★ కరివేపాకులో పుష్కలంగా ఉంటే యాంటీ ఆక్సిడెంట్లు జుట్టుకు కావాల్సి న తేమను అందించి సహజమైన మాయిశ్చరైజర్‌లా పనిచేస్తాయి. ఇందులోని ప్రొటీన్లు జుట్టుకు పట్టుత్వాన్ని అందిస్తాయి.
- ★. వాతావరణ కాలుష్య ప్రభావం కురులపై పడకుండా కొబ్బరి నూనె రక్షణ కలిగిస్తుంది. కుదుళ్లకు బలాన్ని అందించి జుట్టు చివర్లు చిట్లిపోకుండా కాపాడుతుంది.
- ★ మెంతుల్లో ఉండే ప్రొటీన్, నికోటినిక్ యాసిడ్.. చుండ్రు సమస్యను తగ్గిస్తుంది.
- ★ ఇక ఉల్లిపాయ జుట్టు రాలడాన్ని అరికట్టి ఒత్తుగా పెరిగేలా చేస్తుంది. □

# బిగుతు దుస్తులతో సమస్యా?



బిగుతుగా ఉండే దుస్తులు చక్కని ఆకృతి నిస్తాయని మనం ఇష్టపడతాం కానీ.. వాటితో అనారోగ్యాలూ ఎక్కువే అంటున్నాయి తాజా అధ్యయనాలు.. బిగుతైన జీన్స్, ఒంటికి అంటిపెట్టుకున్నట్టుండే లెగ్గింగ్స్, ఊపిరాడనివ్వని బ్రా, మచ్చలు పడేలా కట్టే పెట్టీకోట్ నాడాల విషయంలో నిర్లక్ష్యంగా ఉండొద్దని చెబుతున్నారు నిపుణులు. ఉదాహరణకి కొంతమంది చీర కట్టేటప్పుడు పెట్టీకోట్ బిగుతుగా ఉండాలని నాడా లేదా బొందుని గట్టిలాగి ముడి వేస్తారు. అలా ఏళ్ల తరబడి చేసేనత నడుము చుట్టూ నాడా తాఉకూ మచ్చలు నల్లగా కనిపిస్తాయి. పైగా చర్మం బాగా రాపిడికి గురవుతుంది. ఈ పరిస్థితి దీర్ఘకాలం కొనసాగితే తీవ్రమైన చర్మ సమస్యలు వస్తాయని అరుదుగా క్యాన్సర్ కణాలు కూడా ఉత్పన్నం కావొచ్చని ఢిల్లీకి చెందిన వైద్య నిపుణులు చెబుతున్నారు. కేవలం ఆడవాళ్లలోనే కాదు. బిగుతుడా ఉండే జీన్స్‌ని కొన్నేళ్లపాటు వేసుకొనే మగవాళ్లలోనూ ఈ సమస్య ఉన్నట్టు గుర్తించాయి. □

# సీల్ వేసేయండి..

కవర్‌లో మిగిలిన ఆకుకూరలనో, బ్రెడ్‌లాంటివాటినో ఉంచాలంటే పైన ముడివేస్తాం. అది తిరిగి తీసేటప్పుడు ఇబ్బంది అలా కాదని వదిలేస్తే గాలి చొరబడి పదార్థాలు పాడవుతాయి. మరెలా? ఇదిగో ఈ పరికరంతో సీల్ వేసేయండి. దీనిని అమర్చుకోవడం తేలిక. టేప్‌తో సీల్ వేయడం ఇంకా తేలిక. గాలి తగిలి పదార్థాలు పాడవకుండా ఉంటాయి. పోర్టబుల్ హ్యాండీటేప్ సీలింగ్ అంటే నెట్‌లో దొరుకుంది. □

# సత్య స్వరూపం



కాలం కలసిరాని సమయంలో నలుడు తనవల్ల అర్థాంగి దమయంతికి కష్టాలు కలగకూడదనుకున్నాడు. ఆమెని విడిచి దూరంగా వెళ్లాడు.

అడవిలో దుఃఖిస్తూ చెట్టు కింద కూర్చోగా అతని శరీరంలోంచి ఒక ఆకారం వచ్చి తాను ఆదిలక్ష్మినంది. నలుడు మౌనం వహించడంతో ఆ రూపం మాయమైంది. అతన్నుంచి మరో రూపం వచ్చి ధైర్యలక్ష్మినంది. నలుడు మాట్టాడలేదు. అదీ గాల్లో కలిసి పోయింది. ఈసారి మరో రూపం బయటికొచ్చి విజయలక్ష్మి నంది. నలుడు ఏమీ బదుల్విలేదు. అది కూడా మాయమైంది. ఈ సారి విద్యాలక్ష్మి వచ్చింది. నలుడు కిమ్మనలేదు. తర్వాత గజలక్ష్మి, సంతానలక్ష్మి, ధనలక్ష్మి ఇలా అష్టలక్ష్ములు తననుంచే వచ్చి అదృశ్యమైనా నలుడు బాధపడలేదు. ఈసారి అతని నుంచి గాలి పొరలాంటి రూపం వెలువడి నీలో ఉండే సత్యరూపాన్ని మాయ మవుతున్నాను అంది. ఈ సారి నలుడు కన్నీరు పెడుతూ అష్టలక్ష్ములు లేకున్నా బాధపడను. కానీ నాలోని సత్య స్వరూపం వెళ్లిపోతే ఇక నేను బతికీ ప్రయోజనం లేదు. జీవచనచవంతో సమానం. ఓ సత్యమా! నాలోనే జీవిస్తూ నాతోనే అంతమవ్వు. అంతకుమించి మరేం కోరను అని వేడుకున్నాడు. అప్పుడు సత్యస్వరూపం అతనిలో చేరింది. వెంటనే అష్టలక్ష్ములు ప్రత్యక్షమై సత్యం ఉన్నచోటే తాము ఉంటామన్నాయి. సత్య స్వరూపం అంత గొప్పది. □



పేదరికం వెనక్కి లాగాలనుకుంది.. సామాజిక రుగ్మతలు శాసించాలనుకున్నాయి. అయినా ఈ యువతుల పట్టుదల చెదరలేదు. సంకల్పం సడలి పోలేదు. తమ జీవితాలు బాగుండాలంటే చదువే మార్గం అనుకున్నారు. అడుగడుగునా ఎదురైన సవాళ్లను దాటి మేటిగా నిలిచారు. తెలుగు రాష్ట్రాల ఇంటర్మీడియట్ ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన పేదింటి అమ్మాయిలు.

# సవాళ్లు దాటి చదువుల్లో మెరిసి

**అడవి బిడ్డ పస్టు ర్యాంకుతో...**

సాధించాలన్న పట్టుదల ఉంటే చాలు .. శ్రమే ఆయుధమవుతుంది. లక్ష్యం చేరువవుతుంది.



అంజలి

ఇందుకు భద్రాద్రి కొత్తగుడెం జిల్లా సూరారం గ్రామానికి చెందిన బానోతు అంజలి చక్కటి ఉదాహరణ కష్టపడి చదివిన ఈ గిరిజన యువతి ఎంపిసి విభాగంలో తెలంగాణలో మొదటి స్థానం అందుకుంది. మారుమూల అటవీ ప్రాంతం మాది. పేదరికంలో పుట్టి పెరిగాను. మా ప్రాంతంలో నా వయసు పిల్లల్లో చాలామంది కుటుంబానికి ఆసరాగా ఉండేదుకు కూలి పనులకు వెళ్తుంటారు. నిరుపేదల జీవితాన్ని మార్చేది చదువు ఒక్కటే' అని నాన్న నరసింహరావు భావన. నేనూ అన్నయ్య బాగా చదువుకోవాలని భావించేవారాయన. అమ్మానాన్నలు కుటుంబాన్ని పోషించడానికి రెక్కలు ముక్కలు చేసుకునేవారు. ఆ కష్టాన్ని మాకు తెలియనివ్వకూడదని తాపత్రయ పడేవారు. కానీ, ఎంతైనా కూతుర్ని కదా.. చిన్నప్పుడే ఆ విషయాన్ని అర్థం చేసుకున్నా. బాగా చదివి సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా స్థిరపడి మా కుటుంబానికి ఆసరాగా నిలవాలనే లక్ష్యం పెట్టుకున్నా. ఐదు వరకూ మా ఊళ్లోని ప్రభుత్వ పాఠశాలలోనే చదివా.. అప్పుడే నా ఆకాంక్షను గుర్తించిన ఇంగ్లిష్ టీచర్ యుగంధర్.. మహాత్మా జ్యోతిబా ఫులే బ్యాక్‌వర్డ్ క్లాసెస్ వెల్ఫేర్ స్కూల్స్ ప్రవేశ పరీక్ష రాయించారు. భద్రాచలంలో సీటు రావటంతో పదోతరగతి వరకూ అక్కడ చదువుకున్నా. టెన్త్‌లో 9.8 జిపిఎ సాధించా. ప్రతిభ కలిగిన విద్యార్థులకు డిఆర్‌డిఎ కార్పొరేట్ కళాశాలలో ఉచిత ప్రవేశం కల్పిస్తుందని తెలిసి దరఖాస్తు చేసుకున్నా. అలా ఖమ్మంలోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో ఎంపిసిలో మొదటి ఏడాది పరీక్షలో 470కి 466 మార్కులు సాధించా. ఒక్క మార్కుతో స్టేట్ ర్యాంకుని కోల్పోవడంతో నాన్న బాధపడ్డారు. ఆయన సంతోషం కోసమే ఈ ఏడాది రెట్టింపు శ్రమించి చదివా. ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో తెలంగాణ రాష్ట్రంలో మొదటి ర్యాంకు సాధించగలిగా. ఎంపిసి విభాగంలో 1000కి 993 మార్కులు సాధించా. ఈ గెలుపు అమ్మానాన్నలకు నేనిచ్చే బహుమతి ఇప్పుడు వారి కళ్లలో సంతోషం చూస్తే ఎంత బాగుందో.

**చిన్నారి పెళ్లికూతురు నాలుగో ర్యాంకుతో....**

బాలికల విద్యకు చిన్నపాటి తోడ్పాటును అందిస్తే చాలు.. ఉన్నతస్థాయిలో రాణిస్తారనేందుకు నిదర్శనమే ఈ చిన్నారి పెళ్లికూతురు. ఐసిడిఎస్, చైల్డ్‌లైన్ 1098 సహకారంతో బాల్య వివాహం నుంచి తప్పించుకున్న బానోతు కుసుమ కుమారి ఇప్పుడు ఇంటర్‌లో రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించి శభాష్ అనిపించుకుంటోంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మారుమల పల్లెమాది. ఆడపిల్లలంటే చిన్న చూపు ఉన్న సమాజంలో పుట్టిపెరిగా. అది అర్థమయ్యాక బాగా చదువుకుని నా కాళ్లమీద నేను నిబడాలనుకున్నా. కష్టపడి చదివి, మంచి మార్కులూ తెచ్చుకునేదాన్ని. అయితే, కుటుంబ పరిస్థితులు, ఆర్థిక ఇబ్బందులు నా ఆశలకు అడ్డు పడ్డాయి. పద్నాలుగేళ్లకే నాకు పెళ్లి చేయడానికి ఇంట్లో వాళ్లు నిర్ణయించేశారు. కానీ, నా మనసు మాత్రం.. అందుకు ఒప్పుకోలేదు. ఎలాగైనా ఈ గండం నుంచి బయటపడాలనుకున్నా. చైల్డ్‌లైన్ 1098కు ఫిర్యాదు చేశా. సమాచారం తెలుసుకున్న ఐసిడిఎస్,



కుసుమ

చైల్డ్‌లైన్ సభ్యులు ఆ పెళ్లిని ఆపేశారు. నేను బాగా చదువుకుని నర్సుని అవ్వాలనుకుంటున్నా అని వారికి చెప్పడంతో మణుగూరులోని చిల్డ్రన్స్ హోమ్‌కు పంపించారు. ఆపై ములకలపల్లి కస్తూర్బా గాంధీ బలికా విద్యాసంస్థ (కెజిబివి)ల్లో చేర్పించారు. వేసవి సెలవుల్లో సిడబ్ల్యూసి ఆధ్వర్యంలోని చిల్డ్రన్స్‌హోమ్‌లో, పని దినాల్లో కళాశాల హాస్టల్‌లో ఉంటూ ఇంటర్ పూర్తిచేశా. ఇంటర్ మొదటి ఏడాది ఎంపిహెచ్‌డబ్ల్యూ (మల్టీపర్పస్ హెల్త్‌వర్కర్) చదివా. కెజిబివి కళాశాలల పరిధిలో రాష్ట్రస్థాయిలో నిలిచా. ఈ గెలుపు బాల్యవివాహాలు చేయాలనుకునే తల్లిదండ్రుల ఆలోచనల్లో మార్పునీ, ఆడపిల్లల్లో చైతన్యాన్నీ తీసుకురావాలని కోరుకుంటున్నా. □

# వేసవిలో అందానికి..

ఎండవేడి ఆరోగ్యం పైనే కాదు. చర్మ సౌందర్యంపైనా ప్రతికూల ప్రభావం చూపుతుంది. అందుకే ఈ కాలంలో అందాన్ని సంరక్షించుకోవడానికి ఈ మూడు చిట్కాల్ని ప్రయత్నించండి.



- ✦ గుప్పెడు వేపాకుల్ని స్నానం చేసే నీటిలో వేయండి. ఓ గంట తర్వాత ఆ నీటితో తలస్నానం చేస్తే చుండ్రు సమస్య తగ్గడంతో పాటు ఆ నీళ్ల ముఖంపై ఏర్పడిన బ్లాక్‌హెడ్స్ సమస్యను దూరం చేస్తాయి.
- ✦ వేసవిలో మధ్యాహ్నం పూట నిద్ర రావడం, అలసిపోయినట్లుగా అనిపించడం, వేడి చెమట వల్ల చిరాగ్గా అనిపించడం సహజం. మరి వీటి నుంచి బయటపడాలంటే భోజనంలో పెరుగు లేదా మజ్జిగను తప్పకుండా తీసుకోవాలి. అలాగే ఈ పదార్థాల్ని తీసుకోవడం వల్ల చర్మం తేమగా మారడంతో పాటు ఈ కాలంలో వేధించే పిగ్మెంటేషన్, ట్యాన్.. సమస్యలకూ పరిష్కారం దొరుకుతుంది.





- ✦ ఈ కాలంలో ఎండ వేడి వల్ల ఒళ్లంతా చెమటలు పట్టి చెమట వాసన వస్తుంటుంది. మరి, ఈ సమస్యకు చెక్ పెట్టాలంటే. శుభ్రపరిచిన వట్టి వేర్లను తాగే నీటిలో వేసి అరగంట పాటు నానబెట్టుకోవాలి. ఆపై ఆ వేర్లను తొలగించి ఆ నీటిని తాగితే సరిపోతుంది. ఇక ఈ చిట్కా వల్ల చర్మం నవయవ్వనంగా మారుతుంది. □




# మానుకోటలో 'త్రిముఖ' పోటీ

- -కాంగ్రెస్ నుంచి బలరాంనాయక్
- -బీఆర్ఎస్ బరిలో సిట్టింగ్ ఎంపీ కవిత
- -బీజేపీలో చేరి టిక్కెట్ పొందిన సీతారాం
- -ఎవరు గెలిచినా రెండవ సారి ఎంపీనే
- -ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లు కూడా కాంగ్రెస్ ఖాతాలోనే
- -ఈ సారి ఎన్నికల్లో ఎదురీదుతున్న కవిత

భద్రాచలం/మహబూబాబాద్, ప్రభాతవార్త : మహబూబాబాద్ ఎస్టీ రిజర్వ్ పార్లమెంట్ ఎన్నికల్లో త్రిముఖ పోటీ నెలకొంది. కాంగ్రెస్ నుంచి పోరిక బలరాంనాయక్, బీఆర్ఎస్ నుంచి మాలోత్ కవిత, బీజేపీ నుంచి అజ్మీరా సీతారాం నాయక్ బరిలో నిలిచారు. ఈ ముగ్గురు కూడా ఇదే నియోజకవర్గంలో ఒక సారి ఎంపీగా పనిచేసిన వారే. దీంతో ఇక్కడ ఎవరు గెలిచినా రెండవ సారి ఎంపీగా పనిచేసిన వారు అవుతారు. వీరి మధ్యనే ఈ పార్లమెంట్ఎన్నికల్లో త్రిముఖ పోటీ నెలకొంది. తెలంగాణ రాష్ట్రంలో 17 లోక్‌సభ నియోజకవర్గాల్లో ఇది ఎస్టీ పార్లమెంట్ నియోజక వర్గంగా ఉంది. ఖమ్మం జిల్లాలో కొంతభాగం, వరంగల్ జిల్లాలో కొంత భాగం. ఈపార్లమెంట్ నియోజకవర్గం ఉంది. విభజనకు ముందు ఇల్లందు ఖమ్మం లోక్‌సభలో, భద్రాచలం, పినపాక, భద్రాచలం పార్లమెంట్ నియోజకవర్గంలో ఉంది. కానీ అనంతరం ఈ 3 అసెంబ్లీ నియోజకవర్గాల తో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లా 4 అసెంబ్లీ నియోజకవర్గాలతో మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంగా ఉంది. ఈ 7అసెంబ్లీ నియోజక వర్గాల్లో ఒక్కటి తప్పా (నర్సంపేట) అన్ని ఎస్టీ అసెంబ్లీ నియోజకవర్గాలే కావడం గమనార్హం. నర్సంపేట అసెంబ్లీ నియోజకవర్గం మాత్రమే జనరల్‌గా ఉంది. మహబూబాబాద్ పార్లమెంట్ 2024 ఎన్నికల బరిలో కాంగ్రెస్ తరుపున బలరాంనాయక్ ఉన్నారు. 15వ లోక్ సభ ఎంపీగా బలరాంనాయక్ గెలిచారు. 2009 నుంచి 14 వరకు ఎంపీగా పనిచేశారు. ఈ ఎన్నికల్లో బలరాంనాయక్ 3,94,447 ఓట్లు సాధించగా, మహాకూటమి తరుపున సీపీఐ అభ్యర్థి కుంజా శ్రీను 3,25,490 ఓట్లు పొందారు. రిటైర్డ్ ఐపీఎస్ అధికారి డీ.టీ.నాయక్ 1,45,299 ఓట్లు సాధించారు. 2009 పార్లమెంట్ ఎన్నికల్లో బలరాంనాయక్ 68,957 ఓట్ల మెజార్టీ సాధించారు. బలరాం నాయక్‌ది ములుగు జిల్లా మదనపల్లి గ్రామం. ఇద్దరు కుమారులు ఉన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి బీఏ చదివారు. 2009లో రాజకీయాల్లోకి రాకముందు పోలీసు కానిస్టేబుల్‌గా పనిచేశారు. 2009 మహబూబాబాద్ పార్లమెంట్ ఎంపీగా పోటీ చేసి గెలుపొంది అనంతరం కేంద్ర మంత్రి వర్గంలో చోటు దక్కించుకున్నారు. గత 2 ఎన్నికల్లో బలరాంనాయక్ పోటీ చేసినప్పటికి ఓటమి పాలయ్యారు. ఈ సారి బలరాంనాయక్ ఆత్మవిశ్వాసంతో బరిలో నిలుస్తున్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో డోర్నకల్, మహబూబాబాద్, నర్సంపేట, ములుగు, పినపాక, ఇల్లందు, భద్రాచలం అసెంబ్లీ నియోజక వర్గాలు ఉండగా, ఈ అన్ని నియోజక వర్గాల్లో కూడా కాంగ్రెస్ ఎమ్మెల్యేలే గెలుపొందారు. దీంతో ఈ సారి బలరాంనాయక్ గెలుపు నల్లేరుపై నడకలాగా సాగుతుందన్న ప్రచారం జరుగుతోంది. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ పార్లమెంట్ ఎన్నికల బాధ్యతలు చూస్తున్నారు. ఇప్పటికే నియోజకవర్గ వ్యాప్తంగా మంత్రి సమావేశాలు జరిపారు. బలరాంనాయక్ కూడా ముందు నుంచి ప్రచారం సాగిస్తున్నారు. ప్రస్తుత సిట్టింగ్ ఎంపీగా మాలోత్ కవిత పనిచేస్తున్నారు. ఈ సారి బీఆర్ఎస్ అధిష్టానం మరోమారు కవితకే అవకాశం ఇచ్చింది. దీంతో ఆమె ఎన్నికల బరిలో నిలిచారు. కవిత మాజీ మంత్రి రెడ్యానాయక్ కూతురు. మహబూబాబాద్ జిల్లా మరిపెడ గ్రామం స్వస్థలం. కాంగ్రెస్ తరుపున ఎన్నికల బరిలో నిలిచి 2009 -2014 మహబూబాబాద్ ఎమ్మెల్యేగా కవిత పనిచేశారు. అజ్మీరా చందులాల్‌పై ఆ ఎన్నికల్లో కవిత విజయం సాధించారు. కవితకు ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. 2014లో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన కవిత అనంతరం తండ్రి రెడ్యానాయక్‌తో కలిసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బలరాంనాయక్‌పై కవిత 1,46,664 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 2022 నుంచి మహబూబాబాద్ జిల్లా టీఆర్ఎస్ అధ్యక్షుడిగా పనిచేస్తున్నారు. ఈ సారి జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేస్తారని ప్రచారం జరిగినప్పటికి బీఆర్ఎస్ అధిష్టానం కవితకు టిక్కెట్ ఇవ్వలేదు. దీంతో ఆమె ఎంపీ గానే పోటీ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.





అయితే మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న అన్ని అసెంబ్లీ సెగ్మెంట్‌లో కాంగ్రెస్ పరం కావడంతో కవిత గెలుపు ఈ సారి ప్రశ్నార్థకరంగా మారిందన్న టాక్ నడుస్తోంది. ప్రచారంలో కూడా కవిత వెనుకంజలో ఉన్నట్లు తెలు స్తోంది. అయితే ఓట్ల రూపంలో తనకు అనుకూలంగా ఉంటుందని ఆమె గెలుపుపై ఆత్మవిశ్వాసం వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం.

ప్రొఫెసర్ అజ్మీరా సీతారాంనాయక్‌ది వరంగల్ జిల్లా. మల్లెపల్లి గ్రామం. ఒక కూతురు, ఇద్దరు కుమారులు ఉన్నారు. కాకతీయ యూనివర్సిటీ విశ్వవిద్యాలయంలో అకాడమిక్ సెక్షన్‌లో విధులు నిర్వహించారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో ఆయన ప్రత్యేక పాత్ర పోషించారు. 2014లో బీఆర్ఎస్ తరుపున బరిలో నిలిచిన సీతారాంనాయక్ మహబూబాబాద్ ఎంపీగా గెలుపొందారు. 16వ పార్లమెంట్ ఎన్నికల్లో ఆయన కాంగ్రెస్ అభ్యర్థి బలరాంనాయక్‌పై 34,992 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఇటీవల వరకు ఆయన బీఆర్ఎస్ లోనే కొనసాగినప్పటికి పార్టీలో సముచిత స్థానం లభించలేదని, తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ఆ పార్టీ తరుపున ఎంపీ టిక్కెట్‌ను రెండవ సారి కూడా ఆశించినప్పటికి అది సాధ్యం కాలేదు. దీంతో ఆయన బీజేపీ తీర్థం పుచ్చుకుని ఆ పార్టీ తరుపున ఎంపీ బరిలో నిలిచారు. బీజేపీ పథకాలే తనను గెలిస్తాయని, మోడీ ఆశీస్సులు మెండుగా ఉన్నాయని ఆయన ఆత్మవిశ్వా సంతో ఉన్నారు.



# ధర్మవరంలో కమలనాథులు నెగ్గేనా?

- చేనేతలు ఎటువైపు
- వైసీపీ అభ్యర్థితో బిజెపి అభ్యర్థి పోటీ

(ప్రభాతవార్త బ్యూరో / అనంతపురం) దక్షిణ భారతదేశంలోనే పట్టుచీరలకు ప్రసిద్ధిగాంచిన ధర్మవరం నియోజకవర్గంలో ప్రస్తుతం రాజకీయాలు హీట్ పుట్టిస్తున్నాయి. ధర్మవరం పట్టణంలోని చేనేత ఓటర్ల, గ్రామీణ ప్రాంతాల్లో రైతులు కీలక ఓటర్లుగా ఉన్నారు. వీరు ఎటువైపు మొగ్గు చూపుతారు అన్నది చర్చనీయాంశంగా ఉంది. ధర్మవరం స్థానానికి వైసీపీ తరపున సిట్టింగ్ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, బిజెపి తరుపున బిజెపి జాతీయ కార్యదర్శి సత్యకుమార్ పోటీ చేస్తున్నారు. పొత్తులో భాగంగా కమలం గుర్తుతో బిజెపి అభ్యర్థి బరిలో దిగడంతో టిడిపి, జనసేన సానుభూతిపరుల ఓట్లు ఏ మేరకు బదలాయింపు జరుగుతాయన్నది చర్చనీయాంశంగా మారింది. ధర్మవరం స్థానం నుంచి టిడిపి తరుపున బరిలో దిగాలని ఆ నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్, బిజెపి తరపున బరిలో దిగాలని మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ తీవ్రంగా ప్రయత్నించారు. టిడిపి, జనసేన, బిజెపి పొత్తులో భాగంగా ధర్మవరం స్థానాన్ని బిజెపికి కేటాయించడంతో మాజీ ఎమ్మెల్యే గోనుగుట్ల సూర్యనారాయణకు టికెట్ దక్కినట్లేనని అందరూ భావించారు. ఆర్థికంగా సంపన్నుడు కావడం, బిజెపి, టిడిపి పెద్దలతో సత్సంబంధాలు ఉండటంతో గోనుగుంట్ల సూర్యనారాయణకు టికెట్ పెట్టడం ఖాయమని గోనుగుంట్ల మద్దతు దారులు ఆశించారు. అయితే ఊహించని విధంగా బిజెపి జాతీయ కార్యదర్శిగా ఉంటూ అనంతపురం లేదా హిందూపురం లోక్ సభ స్థానానికి పోటీ చేయాలని గట్టిగా ప్రయత్నం చేసిన సత్యకుమార్‌కు ధర్మవరం అసెంబ్లీ బిజెపి టికెట్ దక్కడంతో గోనుగుంట్ల సూర్యనారాయణ వర్గీయులు షాక్‌కు గురయ్యారు. ఎమ్మెల్యే బాలకృష్ణ, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి ద్వారా తన ప్రత్యర్థులు వ్యూహాత్మకంగా చక్రం తిప్పడం వల్లనే తనకు టికెట్ దక్కలేదని గోనుగుంట్ల సూర్యనారాయణ ఆగ్రహంతో ఉన్నారు. ప్రస్తుతం తీవ్ర అసంతృప్తితో మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ, ఆయన ప్రధాన వర్గీయులు అసంతృప్తితో ఉన్నారు.

ఇకపోతే ధర్మవరం టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ ప్రత్యేకంగా బిజెపి అభ్యర్థి సత్యకుమార్‌గెలుపుకోసం గట్టిగా ప్రయత్నిస్తున్నారు. ధర్మవరం, రాప్తాడు నియోజకవర్గాలలో ఒకరోజు అక్కడ, ఒకరోజు ఇక్కడ పర్యటిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. కేంద్రంలో ప్రధానిమోదీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు తమకు అనుకూల అంశాలని సత్యకుమార్ భావిస్తున్నారు. బిసి కార్డు తమకు అనుకూలంగా పని చేస్తుందని బిజెపి వర్గీయులు ఆశలు పెట్టుకున్నారు. వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలు, సిట్టింగ్ ఎమ్మెల్యేపై ఉన్న ఆరోపణలు కూడా తమకు కలిసి వస్తాయని బిజెపి అభ్యర్థి సత్యకుమార్ అంచనా వేస్తున్నారు. వైసీపీ అభ్యర్థిగా బరిలో దిగిన ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు తమను గెలిపిస్తాయని భావిస్తున్నారు. నియోజకవర్గంలో చేనేతలు, రైతులు తమకు అనుకూలంగా ఉన్నారని వైసీపీ వారు చెబుతున్నారు. వైఎస్.కుటుంబం అంటే పడిచచ్చే అభిమానులు నియోజకవర్గంలో ఎందరో ఉన్నారని, వైఎస్.జగన్‌ను సీఎంగా చూడాలని, అందుకే పరిస్థితులు తమకు అనుకూలంగా ఉన్నాయని ఎమ్మెల్యే కేతిరెడ్డి అంచనా వేస్తున్నట్లు సమాచారం. టిడిపి, బిజెపి కూటమిలో అంతర్గత విభేదాలు, నేతల మధ్య అసంతృప్తి సెగలు తమకు అనుకూలమని కేతిరెడ్డి వర్గీయులు ధీమాతో ఉన్నారు. ఈ పరిస్థితిలో ఓటర్ దేవుళ్ళ వైసీపీ వైపు మొగ్గు చూపుతారా లేక బిజెపి వైపు మొగ్గు చూపుతారా అన్నది వేచి చూడాల్సిందే. ధర్మవరం నియోజకవర్గంలో ధర్మవరం మున్సిపాలిటీతోపాటు ధర్మవరం రూరల్, ముదిగుబ్బ, బత్తలపల్లి, తాడిమర్రి మ ండలాలు ఉన్నాయి. 2014 ఎ న్నికల్లో ధర్మవరం స్థానం నుంచి టిడిపి అభ్యర్థి గోనుగుంట్ల సూర్యనారాయణ వైసిపి అభ్యయర్థి కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిపై 14,211 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 2019 ఎన్నికల్లో ఇదే స్థానం నుంచి వైసీపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి, టిడిపి అభ్యర్థి గోనుగుట్ల సూర్యనారాయణపై 15,666 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఈ ఎన్నికల్లో వైసీపీ అభ్కయర్తి కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, బిజెపి తరపున సత్యకుమార్ పోటీ చేస్తూ తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. ధర్మవరం నియోజకవర్గంలో 290 పోలింగ్ స్టేషన్‌లు ఉంటే 86 సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లు ఉన్నాయి. నియోజక వర్గంలో 2,45,758 మంది ఓటర్లు ఉన్నారు. పురుష ఓటర్లు 1,21,764 మంది మహిళా ఓటర్లు 1,23,974 మంది ఇతరులు 20 మంది ఉన్నారు.







# రాజంపేటలో గెలుపెవరిదో..

(ప్రభాతవార్త / రాజంపేట అర్బన్) రాజంపేటలో ఏ పార్టీ గెలిస్తే రాష్ట్రంలో ఆ పార్టీనే అధికారం లోకి రావడం ఏమిటనుకుంటున్నారా? ఇది అక్షరాల నిజం. దశాబ్దాలుగా రాజంపేట అసెంబ్లీ సెగ్మెంట్‌లో గెలుపు ప్రతి పార్టీ సెంటిమెంట్‌గాతీసుకొంటోంది. విలక్షణ ఓటర్లకు రాజంపేట సెగ్మెంట్ కేరాఫ్‌గా మారింది. రాయలసీమలో వైసీపీ సత్తా చాటినా 2014 ఎన్నికల్లో ఇక్కడ తెలుగుదేశం పార్టీ గెలిచింది. అందుకే విలక్షణ ఓటర్లకు వర్గ రాజకీయాలకు ఈ నియోజకవర్గం పెట్టింది పేరు. సామాజిక సమీకరణల నేపథ్యంలోనే ప్రధాన రాజకీయ పక్షాలు ఇక్కడ అభ్యర్థులను ఎంపిక చేయడం పరిపాటిగా జరుగుతోంది. సామాజిక సమీకరణలను కాదని ఇక్కడ అభ్యర్థులను ఎంపిక చేసేందుకు అధినేతలు సాహసించడం లేదంటే రాజంపేట సెగ్మెంట్‌లో సామాజిక ప్రభావం ఎంత బలంగా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. ఫ్యాక్షన్ రాజకీయాలు రాయలసీమలో క్రియాశీలకంగా ఉన్నప్పుడు కూడ రాజంపేటలో పాగా వేసేందుకు వైఎస్ రాజశేఖర్ రెడ్డి వంటి ఉద్దండులకు కూడ అర్థం కానీ అసెంబ్లీ సెగ్మెంట్ ఇది. అందుకే రాజంపేట రూటే వేరు. ఉమ్మడి కడపజిల్లాలో రాజంపేట సెగ్మెంట్‌కు ప్రత్యేకత ఉంది. ప్రస్తుతం అన్నమయ్య జిల్లాలో ఉన్న ఈ నియోజకవర్గం రెడ్డి, బలిజ సామాజిక వర్గాల అభ్యర్థులు ఇక్కడ ఢీ అంటే ఢీ అంటారు. ఇప్పటి వరకు 16సార్లు ఎన్నికలు జరిగితే 10సార్లు రెడ్డి సామాజికవర్గం అభ్యర్థులు విజయం సాధించగా 6సార్లు బలిజ సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థులు గెలుపొందారు. ఎక్కువ సార్లు ప్రధాన రాజకీయ పక్షాల నుంచి రెడ్డి, బలిజ అభ్యర్థులు ఢీ కొన్నారు. 1952లో మొదటి సారి జరిగిన ద్విశాసన సభ ఎన్నికల లో పంజెం నరసింహారెడ్డి సీపీఐ అభ్యర్థిగా గెలుపొంది రికార్డు సృష్టించారు. 1955లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోతురాజు పార్థసారథి గెలుపొందారు. 1962లో స్వతంత్ర్య పార్టీ అభ్యర్థిగా కొండూరు మారారెడ్డి విజయభేరి మోగించి ప్రధాన రాజకీయ పక్షాల రాజకీయ ఆధిపత్యానికి చెక్ పెట్టి వర్గ రాజకీయాలను క్రియాశీలకం చేశారు. ఆ తర్వాత 1967లో స్వతంత్ర్య అభ్యర్థిగా, 1972లో స్వతంత్ర్య పార్టీ అభ్యర్థిగా వరసుగా రెండుసార్లు బండారు రత్నసభాపతి విజయ దుంధుభీ మోగించారు. 1978, 1983లో కొండూరు ప్రభావతమ్మ రెండుసార్లు వరుసగా గెలుపొందారు. 1985లో మరల రత్నసభాపతి తెలుగుదేశం అభ్యర్థిగా విజయం సాధించారు. 1989లో కాంగ్రెస్ అభ్యర్థిగా మదన్‌మోహన్ రెడ్డి పోటీ చేసి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కొండూరు ప్రభావతమ్మపై విజయం సాధించారు. 1994, 1999లో ఎలాంటి రాజకీయ నేపథ్యం లేకుండా సేవా కార్యక్రమాలతో, కాంగ్రెస్ వర్గ రాజకీయాల నేపథ్యంలో ఊహించని రీతిలో టీడీపీ అభ్యర్థిగా పసుపులేటి బ్రహ్మయ్య విజయదుందుభీ మోగించి మొదటి ప్రయత్నంలోనే మంత్రి పదవి చేజిక్కించుకున్నారు. 2004లో మరళ వైఎస్ ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ సునామీలో కొండూరు ప్రభావతమ్మ భారీ ఆధిక్యత తో గెలుపొందారు. 2009 ఎన్నికల్లోనూ 2012 ఉప ఎన్నికల్లోనూ యువ నాయకుడుగా ఆకేపాటి అమర్‌నాథ్ రెడ్డి శాసనసభ్యులు అయ్యారు. 2014, 2019 ఎన్నికల్లో రాజంపేట రాజకీయాల్లో మేడా మల్లికార్జున రెడ్డి కొత్త ఒరవడి సృష్టించి ఎమ్మెల్యేగా గెలుపొందారు. తాజాగా ఈ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి స్థానంలో అధిష్టానం ఆకేపాటి అమర్‌నాథ్ రెడ్డికి టికెట్ ఇచ్చిది. టీడీపీ పార్టీ రాజంపేట ఎంపీ అభ్యర్థిగా మొదట ప్రకటించిన మాజీ ఎంపీ పాలకొండ్రాయుడు కుమారుడు సుగవాసి బాలసుబ్రమణ్యంను ఊహించనీ రీతిలో పొత్తులో భాగంగా ఎంపీ స్థానం బీజేపికి కేటాయించడంతో టీడీపీ అధినాయకత్వం రాజంపేట అసెంబ్లీ అభ్యర్థిగా బరిలోకి దించడం జరిగింది. దీంతో వైసీపీ అభ్యర్థి అమర్‌నాథ్ రెడ్డి, టిడిపి అభ్యర్థి బాలసుబ్రమణ్యం మధ్య సంకుల సమరం జరుగుతోంది. సీపీఐ అభ్యర్థిగా విశ్వనాధ నాయక్ బరిలో ఉన్నారు. అయితే వైసీపీ టీడీపీ మధ్యే నువ్వా నేనా అన్నట్లు పోటీ కన్పిస్తోంది. కాగా వైసీపీలో ఎమ్మెల్యే మేడా వర్గం టీడీపీకి మద్దతు పలుకుతుండడంతో పోటీ రసవత్తరంగా మారింది. వైసీపీ ఓటు బ్యాంకుకు ఆ పార్టీ నుంచి టీడీపీలో చేరి మద్దతు ఇవ్వడం ఈ ఎన్నికల్లో ప్రాధాన్యత సంతరించుకుంది. మరోవైపు వైసీపీ కోసం ఎమ్మెల్యే మేడా సోదరుడు, రాజ్యసభ సభ్యుడు మేడా రఘునాథ రెడ్డి మాత్రం వైసీపీ అభ్యర్థి అమర్‌నాథ్ రెడ్డి గెలుపుకోసం సర్వశక్తులు ఒడ్డి పోరాడుతున్నారు. వైసీపీకి ప్రధానంగా రాజంపేట నందలూరు మండలాల్లో లభించే మెజార్టీ బట్టే విజయావకశాలు ఆధారపడి ఉంటాయి. టీడీపీ అభ్యర్థిగా బరిలో ఉన్న బాలసుబ్రమణ్యంకు సుండుపల్లె, వీరబల్లె మండలాల్లో ఆధిక్యతపై టీడీపీ వర్గాలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. ఏదిఏమైనా ప్రధాన రాజకీయ పక్షాల అంచనాలు వారికి ఎలా ఉన్నా రాజంపేటలో పోటీమాత్రం హోరాహోరీగా కనిపిస్తోంది.








# పోరాటాల పురిటిగడ్డ 'రేపల్లె'

(ప్రభాతవార్త / రేపల్లె) పోరాటాల పోతుగడ్డ రేపల్లె నియోజకవర్గం.. ఈ ప్రాంతంలో కమ్యూనిస్టులు పోరాటం వలన శాసన సభ్యులుగా ఎన్నికయ్యారు. అనేక భూ పోరాటాలు జరిగాయి. ఒకప్పటి రేవుపల్లి కాలక్రమేణా రేపల్లెగా మారింది. కృష్ణానది పరివాహక ప్రాంతం కావటంతో ఈ ప్రాంతంలో పంటలు సస్యశ్యామలంగా పండుతాయి. సముద్రం తీరం అధికంగా ఉండటంతో మత్స్యకారులు ఈ ప్రాంతంలో మత్స్య సంపదను సాధించేందుకు సముద్రంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. ఈ ప్రాంతంలో ఆక్వా కల్చర్ అధికంగా విస్తరించి ఉంది. ఇతర దేశాలకు ఆక్వా ఉత్పత్తులు ఎగుమతులు అవుతుంటాయి. నిజాంపట్నం మండలం ఆక్వాపార్కును వైయస్ఆర్‌సిపి ప్రభుత్వం ఏర్పాటు చేయటం జరిగింది. ఫిషింగ్‌యార్డు నిర్మాణం కొనసాగుతుంది. రేపల్లె నియోజకవర్గంలో 1972లో ఎడం చెన్నయ్య కాంగ్రెస్ పార్టీ తరపున పోటీచేసి ఘన విజయం సాధించారు. 1978లో సిపియం పార్టీ తరపున కొరటాల సత్యనారాయణ ఎమ్మెల్యేగా విజయం సాధించారు. కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో 1983లో ఎడ్ల వెంకట్రావు విజయం సాధించి 1985లో టిడిపి పార్టీ తరపున ఎడ్ల వెంకట్రావు పోటీ చేసి గెలుపొందారు 1989లో కాంగ్రెస్‌పార్టీ తరపున అంబటి రాంబాబు పోటీచేసి గెలుపొందారు. 1994లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా ఉమ్మనేని వెంకట సుబ్బయ్య పోటీచేసి గెలుపొందారు. 2004లో కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో దేవినేని మల్లిఖార్జునరావు విజయం సాధించారు. 2009లో కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో మోపిదేవి వెంకటరమణారావు విజయం సాధించారు. 2014-19లో టిడిపి అభ్యర్థిగా అనగాని సత్యప్రసాద్ రెండు పర్యాయాలు విజయం సాధించారు. 2024లో జరగనున్న ఎన్నికల్లో గెలుపు కోసం ఇప్పటికే 14 నామినేషన్లు దాఖలై పోటీలో ఉన్నారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా అనగాని సత్యప్రసాద్, వైసిపి అభ్యర్థిగా డాక్టర్‌ఈవూరి గణేష్, కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిగా మోపిదేవి శ్రీనివాసరావులు పోటీలో ఉండి గెలుపు నాదే అంటూ ఎవరికివారు ధీమా వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గంలో 2,25,706మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 1,10,740, స్త్రీలు 1,14,940 మంది, ట్రాన్స్‌జెండర్ 20మంది ఓటర్లు ఉన్నారు. రేపల్లె నియోజకవర్గంలో నాలుగు మండలాలు ఉన్నాయి. రేపల్లె, చెరుకుపల్లి, నగరం, నిజాంపట్నం మండలాలు ఉన్నాయి. రేపల్లె మండలంలో 28 పంచాయితీలు, నగరం మండలంలో26 పంచాయితీలు, చెరుకుపల్లిమండలంలో 16 పంచాయితీలు, నిజాంపట్నం మండలంలో 15 పంచాయితీలు ఉన్నాయి. నియోజకవర్గం మొత్తం 85పంచాయితీలుండగా హామ్లెట్ విలేజ్‌లతో కలిపి 127 గ్రామాలు ఉన్నాయి. ఈ నియోజకవర్గంలో కుల రాజకీయం అధికంగా కొనసాగుతుంది. 2024 మే 13వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికలకు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి అనగాని సత్యప్రసాద్ గౌడ సామాజిక వర్గం, వైయస్ఆర్‌సిపి అభ్యర్థి ఈవూరి గణేష్ గౌడ సామాజిక వర్గం కాగా, కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మోపిదేవి శ్రీనివాసరావు కాపు వర్గానికి చెందినవారు. ఈ ప్రాంతంలో గౌడ సామాజికవర్గం 42వేలు ఉండగా, కాపు సామాజిక వర్గం 40వేల ఓటర్లు ఉన్నారు. ఆయా సామాజిక వర్గాల వారు వారిని తమ వైపు తిప్పుకొని గెలుపు కోసం నానా తంటాలు పడుతున్నారు. అవసరమైతే ఆర్థికంగా బలోపేతం చేయటానికి కూడా వెనకాడని పరిస్థితి. కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిగా పోటీచేస్తున్న మోపిదేవి శ్రీనివాసరావు 1989 నుండి కాంగ్రెస్‌పార్టీ అభిమానిగా పనిచేస్తూ యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా పనిచేశారు. 2014లో పీసిసి ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. 2019 ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిగా పోటీచేసి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి చేతిలో ఓటమి చెందారు. అయితే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీచేసినవారిలో అత్యధిక ఓట్లు సాధించిన వారిలో రెండువారిగా ఉన్నారు. రెండవసారి తన అదృష్టాన్ని పరీక్షించేందుకు పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల టిక్కెట్ కేటాయించటంతో పోటీలో నిలిచారు. రేపల్లె నియోజకవర్గంలో ఈ ముగ్గురు మధ్య త్రిముఖ పోటీ కొనసాగనుంది.







# సీమాంధ్రకు సింహద్వారం జగ్గయ్యపేట

(ప్రభాతవార్త / జగ్గయ్యపేట) తెలంగాణ నుండి ఆంధ్రాలోనికి హైవే 65 ద్వారా ప్రవేశించే రోడ్డు మార్గంలో సీమాంధ్రకు సింహద్వారంగా వున్న 'జగ్గయ్య పేట' ఉమ్మడి కృష్ణాజిల్లా రాజకీయాలను సైతం ప్రభావితంచేసే ఎన్‌టీఆర్ జిల్లా పరిధిలోని ప్రతిష్టాత్మక నియోజక వర్గంగా గుర్తింపు పొందింది. ఎన్‌టిఆర్, గుంటూరు,సూర్యాపేట, ఖమ్మం జిల్లాలకు సరిహద్దుగావున్న ఈ అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికలు (నేటి 2024ఎన్నికలసమరంలో) ప్రధానంగా తెలుగుదేశం పార్టీ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీల మధ్యే రసవత్తరంగా జరుగనున్నాయి. 1946 వరకు ఏలూరు కార్మిక నియోజకర్గంలో అంతర్భాగంగా ఉన్న జగ్గయ్యపేట స్వాతంత్ర్యానంతరం 1952లో ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో నియోజకవర్గంగా రూపు దిద్దుకుంది. సిపిఐ నుండి పిల్లలమర్రి వెంకటేశ్వర్లు ఒకసారి, టిడిపి నుండి నెట్టెం రఘురామ్ హ్యాట్రిక్ విజయాలతో మూడుసార్లు, కాంగ్రెస్ నుండి రెండు సార్లు, వైఎస్ఆర్ కాంగ్రెస్ నుండి ఒకసారి సామినేని ఉదయ భాను గెలిచారు. తెలుగుదేశంపార్టీ నుండి శ్రీరాంరాజగోపాల్ (తాతయ్య) రెండు సార్లు విజయం సాధించారు. మొదట్లో నందిగామ కేంద్రంగావున్న ఈ నియోజక వర్గానికి జగ్గయ్య పేటకు చెందిన సిపిఐ నాయకుడు పిల్లలమర్రి వెంకటేశ్వర్లు తొలి ఎమ్మెల్యేగా గెలిచారు. 1955లో జరిగిన నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణలో కంచికచర్ల నియోజకవర్గ అంతర్భాగం అయ్యింది. అక్కడి నుండి కూడా పిల్లలమర్రి గెలిచారు. 1962 వరకు పిల్లలమర్రి 60శాతం ఓట్లతో గెలిచి శాసనసభ్యునిగా పనిచేశారు. అసెంబ్లీలో ప్రతిభావంతమైన ప్రసంగాలతో ప్రతిపక్షనేతగా కీర్తిగడించారు. 1962లోనే కంచికచర్ల నియోజకవర్గాన్ని రద్దుపర్చి జగ్గయ్యపేట నియోజకవర్గాన్ని ఏర్పాటుచేశారు. అప్పుడు ఎస్‌టి కేటగిరిలో గాలేటి వెంకటేశ్వర్లు కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసి సిపిఐ అభ్యర్థి పొన్నం కోటేశ్వరరావుపై 46 శాతం ఓట్లతో 1,090 స్వల్ప ఓట్ల తేడాతో గెలిచారు. 1967లో రేపాల బుచ్చిరామయ్యశ్రేష్టి కాంగ్రెస్ నుండి పోటీచేసి 13,074 ఓట్ల మెజార్టీతో గెలిచారు. 1972లో ఇందిరాగాంధీ జమిందారి వ్యవస్థపై కొరఢా ఝుళిపించి బూర్జువాలకు పార్టీ టిక్కెట్లు ఇవ్వమని నిరాకరించారు. అప్పటి వరకు పార్టీ టిక్కెట్టు వస్తుందని ఆశించిన ముక్త్యాల జమిందారు రాజా వాసిరెడ్డి ప్రసాద్ ఇండిపెండెంట్‌గా సైకిల్ గుర్తుతో పోటీచేసి రికార్డు సృష్టిస్తూ కాంగ్రెస్ అభ్యర్థి శ్రేష్టిపై 56 శాతం ఓట్లతో 13,261 మెజార్టీతో గెలిచారు. తదనంతరం ప్రసాద్ హఠాన్మరణం పొందటంతో ఆయన సతీమణి రాజ్యలక్ష్మీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ నుండి పోటీచేసి జనసంఘ్ అభ్యర్థి కొమరగిరి కృష్ణమోహనరావుపై గెలిచారు. ఎమర్జెన్సీ అనంతరం జరిగిన ఎన్నికల్లో 1978లో కాంగ్రెస్ అభ్యర్థి బొద్దులూరి రామారావు 42 శాతం ఓట్లతో కృష్ణమోహనరావుపై గెలుపొందారు. తెలుగుదేశంపార్టీ ఆవిర్భవించాక 1983లో అక్కినేని లోకేశ్వరరావు కాంగ్రెస్ అభ్యర్థి బొద్దులూరి రామారావుపై విజయం సాధించారు. 1985లో వచ్చిన మధ్యంతర ఎన్నికల నుండి 1989, 1994 ఎన్నికల్లో వరుస విజయాలతో టిడిపి అభ్యర్థి నెట్టెం రఘురామ హ్యాట్రిక్ సాధించారు. 1999,తిరిగి 2004 ఎన్నికల్లో కాంగ్రెస్‌అభ్యర్థి సామినేని ఉదయభాను నెట్టెం రఘురామ్‌ను పరాజితుల్ని చేస్తూ వరుస విజయాలు నమోదుచేశారు. 1999లో 7,491 ఓట్ల, 2004లో 11,694 ఓట్లు ఆధిక్యంతో ఉదయభాను గెలుపొందారు. హ్యాట్రిక్ విజయంతో గతంలో హవా కొనసాగించిన తెలుగుదేశం పార్టీ దశాబ్దంపాటు ఇక్కడ శాసనసభ్యుని స్థానంకోల్పోయి కేడర్‌ను కాపాడుకోడాన్కి తంటాలుపడింది. చివరికి పార్టీఅభ్యర్థిని మార్చుతూ నెట్టెం రఘురామ్ కొత్త పంథాలో చేసిన వ్యూహం ఫలించింది. 2009 ఎన్నికల్లో దాదాపు 9,678 వేల ఓట్లతో కాంగ్రెస్ అభ్యర్థి ఉదయభానుపై దేశం అభ్యర్థి శ్రీరాం రాజగోపాల్ విజయం సాధించారు. డాక్టర్ వైఎస్ఆర్ మరణాంతరం జరిగిన అనూహ్య మార్పులతో కాంగ్రెస్‌పార్టీ నుండి విడిపోయి జగన్మోహనరెడ్డి నాయకత్వంలో ఆవిర్భవించిన వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకత్వ బాధ్యతలు స్వీకరించిన సామినేని ఉదయభాను టిడిపి అభ్యర్థి శ్రీరాం రాజగోపాల్ పై 2014లో కూడా తలపడి కేవలం 1,846 ఓట్ల తేడాతో పరాజయం పొందారు. 2019లో జరిగిన ఎన్నికల్లో వైఎస్ఆర్‌సిపి సామినేని ఉదయభానుకు 87,965 ఓట్లు రాగా శ్రీరాం రాజగోపాల్‌కు 83,187 ఓట్లు వచ్చాయి. ఉదయభాను 4,778 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 2024లో జరుగుతున్న ఈనాటి ఎన్నికల్లో కూడా తిరిగి వీరే ప్రధాన ప్రత్యర్థులుగా రెండు ప్రధాన పార్టీలు వీరిని అభ్యర్థులుగా ప్రకటించాయి. కాపు సామాజికవర్గానికి చెందిన సామినేని ఉదయభాను ఇంత వరకు ఐదుసార్లు అసెంబ్లీకి పోటీచేసి మూడు సార్లు విజయం సాధించారు.



# టి 20 అఫ్ఘాన్ జట్టు కెప్టెన్‌గా స్పిన్ మాంత్రికుడు




## నేపాల్ జట్టుకు సారధిగా రోహిత్ పాడెల్

## ఒమెన్ టీమ్‌కు కొత్తగా అకిబ్ ఇలియాస్ నాయకత్వం

**ఢిల్లీ:** టీ 20 వరల్డ్ కప్-2024 టోర్నీ పాల్గొనేందుకు వివిధ దేశాలు తమ జట్టును ఎంపిక చేయంలో తలమునకలై ఉన్నాయి. ఇప్పటికే ఇంగ్లండ్, భారత్, ఆస్ట్రేలియా తదితర దేశాలు తమ తమ టీమ్‌లను ప్రకటిచాయి. తజాగా ఆఫ్గనిస్థాన్, నేపాల్, ఒమన్ వంటి దేశాలు ప్రపంచ కప్‌లో పాల్గొనే జట్ల ఆటగాళ్లను ప్రకటించాయి. ఇందులో భాగంగా ఆఫ్గనిస్థాన్ జట్టును ప్రకటించింది. ఈ జట్టుకు సారథిగా స్పిన్ మాంత్రికుడు రషీద్ ఖాన్ ఎంపికయ్యాడు. 19 ఏళ్ల యువ వికెట్ కీపింగ్ బ్యాటర్ మొహమ్మద్ ఇషాక్, 20 ఏళ్ల స్పిన్ బౌలింగ్ ఆట్ రౌండర్ నంగ్యాల్ ఖరోటీలకు వరల్డ్ కప్ జట్టులో అనూహ్యంగా చోటు దక్కింది. గత వరల్డ్ కప్‌కు దూరంగా ఉన్న కరీం జనత్, నూర్ అహ్మద్‌లకు ఈసారి అవకాశం దక్కింది. ఆఫ్గన్ల ప్రధాన బలమైన స్పన్ విభాగంలో రషీద్ ఖాన్‌తో పాటు, మోహ్మద్ నబీ, ముజీబ్ ఉర్ రెహ్మాన్, నూర్ అహ్మద్ ఉన్నారు. పేసర్ల విభాగంలో నవీన్ ఉల్ హక్, ఫరీద్ అహ్మద్, ఫజల్ హక్ ఫారూకీ వరల్‌డ కప్ జట్టుకు ఎంపికయ్యారు. ఇక వికెట్‌కీపర్ల కోటాలో రహ్మానుల్లా గుర్బాజ్ జట్టులోకి రాగా, స్పెషలిస్ట్ బ్యాటర్లుగా ఇబ్రహీం జద్రాన్, నజీబుల్లా జద్రాన్ ఎంపికయ్యారు. ఆల్ రౌండర్ల కోటాలో కరీం జనత్, గుల్బదిన్ నైబ్, హజ్రతుల్లా ఒమర్‌జాయ్ జట్టులోకి వచ్చారు. సిదిక్ అటల్, హజ్రతుల్లా జజాయ్, సలీం సఫీ ట్రావెలింగ్ రిజర్వ్ ప్లేయర్లుగా ఎంపికయ్యారు. ఆఫ్గనిస్థాన్ జట్టు కెప్టెన్‌గా రషీద్ ఖాన్, వికెట్ కీపర్‌గా రహ్మానుల్లా గుర్బాజ్, ఇబ్రహీం జద్రాన్, నజీబుల్లా జద్రాన్, మహ్మద్ ఇషాక్, అజ్మతుల్లా ఒమర్జాయ్, మహ్మద్ నబీ, గుల్బాదిన్ నాయబ్, కరీం జనత్, నంగ్యాల్ ఖరోటీ, ముజీబ్ ఉర్ రహ్మాన్, నూర్ అహ్మద్, నవీన్ ఉల్ హక్, ఫజల్హాక్ ఫరూకీ, ఫరీద్ అ్మద్ మాలిక్ ఉన్నారు.

నేపాల్ జట్టు: టీ 20 ప్రపంచ కప్‌లో పాల్గొనే 15 మంది సభ్యులతో కూడిన జట్టును నేపాల్ క్రికెట్ అసోసియేషన్ ప్రకటించింది. ఎటువంటి అంచనాలకు తావివ్వకుండా అందరూ ఊహించినట్లు నేపాల్ క్రికెట్ సెలక్షన్ కమిటీ ఎంపిక చేసింది. ఇటీవల ఒమన్ వేదికగా జరిగిన ఏసీసీ ప్రీమియర్ కప్‌లో అద్భుతమైన ప్రదర్శన కనపరచిన ప్లేయర్లకు వరల్డ్ కప్‌లో స్థానం కల్పించింది. ఈ టోర్నీలో నేపాల్ జట్టుకు రోహిత్ పాడెల్ నాయకత్వం వహించనున్నాడు. ఇక జట్టులో ఆసిఫ్ షేక్, అనిల్ కుమార్ సా, కుశాల్ భుర్తెల్, దీపేంద్ర సింగ్ ఐరీ, లలిత్ రాజ్‌బన్షి, కరణ్ కెసి, గుల్షన్ ఝూ, సోంపాల్ కమీ, ప్రతిస్ జిసి, సందీప్ జోరా, అవినాష్ బోహార, సాగర్ ధాకల్, కమల్ సింగ్ ఐరీ ఉన్నారు. కాగా ఐసీసీ టీ 20 వరల్‌న కప్‌కు నేపాల్ అర్హత సాధించడం ఇది రెండో సారి. అంతకు ముందు బంగ్లాదేశ్‌లో జరిగిన 2014 టీ 20 వరల్డ్ కప్‌లో నేపాల్ తొలిసారి ఆడింది.

ఒమన్ టీమ్: టీ 20 ప్రపంచ కప్‌లో తమ దేశం తరపున పాల్గొనే క్రికెట్ జట్టును ఒమెన్ ప్రకటించింది. 15 మంది సభ్యులతో కూడిన తమ జట్టును ఒమన్ క్రికెట్ బోర్డు మీడియాకు విడుదల చేసింది. ఈ జట్టుకు ఆల్ రౌండర్ అకిబ్ ఇలియాస్ సారధ్యం వహించనున్నాడు. ఇప్పటి వరకూ తమ జట్టు కెప్టెన్‌గా వ్యవహరించిన జీషన్ మక్సూద్‌పై వేటు వేసిన ఒమన్ క్రికెట్ ఆ బాధ్యతలను ఇలియాస్‌కు అప్పగించింది. ఇలియాస్ గత కొంత కాలంలో ఒమన్ క్రికెట్ జట్టులో కీలక ప్లేయర్‌గా కొనసాగుతున్నాడు. ఇక ఇటీవల ఏసీసీ ప్రీమియర్ కప్‌లో అదరగొట్టిన ఆగటాళ్లకు వరల్డ్ కప్ జట్టులో చోటు దక్కింది. ఈ జట్టులో అకిబ్ ఇలియాస్ (కెప్టెన్), జీషన్ మక్సూద్, కశ్యప్ ప్రాపతి, ప్రతీక్ అథవాలే (వికెట్ కీపర్), అయాన్ ఖాన్, షోయబ్ ఖాన్, మోహమ్మద్ నదీమ్, నసీమ్ ఖుషీ (వికెట్ కీపర్), మెహ్రాన్ ఖాన్; బిలాల్ ఖాన్, రఫీవుల్లా, కరీముల్లా, ఫయా/జ్ బట్, షకీల్ అహ్మద్ ఉన్నారు. ఇక రిజర్వ్‌లో జతీందర్ సింగ్, సమయ్ శ్రీవాస్తవ, సుఫ్యాస్ మెహమూద్, జే ఒడెద్రాలు ఉన్నారు.



## భారత్, పాక్ మ్యాచ్‌లన్నీ లాహోర్‌లోనే

**దిల్లీ:** వచ్చే ఏడాది జరగాల్సిన ఇంటర్నేషనల్ ఛాంపియన్స్ ట్రోఫీకి ఆతిధ్యమిస్తున్న పాకిస్థాన్ ఎలాగైనా భారత్ క్రికెటనజట్టును స్వదేశంలోనే ఆడించాలని పట్టుదలతో ఉంది. ఈ నేపథ్యంలోనే భారత్‌ను ఎలాగైనా తమ దేశానికి రప్పించేందుకు విశ్వప్రయత్నాలు చేస్తోంది. ఇందుకు ఈ మెగా టోర్నీ కోసం తమ దేశంలోని లాహోర్, కరాచీ, రావల్పిండి వేదికలను ఇప్పటికే పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) ఖరారు చేసింది. అంతే కాకుండా వీటికి సంబంధించిన ప్రతిపాదనను ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్‌కు (ఐసీసీ) సమర్పించింది. అంతేకాకుండా టీమిండియా జట్టుతో ఆడే మ్యాచ్‌లను లాహోర్‌లోని గడాఫీ స్టేడియంలో మాత్రమే జరిపిస్తామని క్రికెట్ కౌన్సిల్‌కు స్పష్టం చేసింది. ఇక టీమిండియా జట్టు భద్రత విషయంలో వారికి ఎలాంటి ఇబ్బంది కలుగకుండా చూసుకుంటామని ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ వద్ద పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ప్రతిపాదించినట్లు సమాచారం. ఇదే సమయంలో ఈ ప్రతిపాదనకు సంబంధించి భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ)తో సంప్రదించకుండానే ఏక పక్షంగా ప్రతిపాదించడం పట్ల అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. అయితే భారత ప్రభుత్వం మాత్రం పాకిస్థాన్‌కు టీమిండియా క్రికెట్ జట్టును పంపించేందుకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి ఇచ్చేందుకు అంగీకరించడం లేదు.

# ఐపిఎల్ ప్లే ఆఫ్స్‌కు స్టార్ ప్లేయర్లు డుమ్మా



## ఆందోళనలో ఫ్రాంచైజీల నిర్వాహకులు

**ఢిల్లీ:** ప్రస్తుతం ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2024 సీజను 17 పూర్తి కాకుండానే పలువురు స్టార్ ప్లేయర్లు ప్లే ఆఫ్స్‌కు డుమ్మా కొట్టనున్నారు. ఈ సీజనులో వివిధ జట్ల తరపున కీలకంగా వ్యవహరిస్తున్న ఈ స్టార్ ప్లేయర్లు ప్లే ఆఫ్‌కు వచ్చే సరికి దూరం కావడంతో సంబంధిత ప్రాంచైజీల నిర్వహకులు ఆందోళనలో ఉన్నాయి. మరోపక్క ఐపీఎల్ సీజన్ పూర్తి యిన తరువాత జూన్ 1 నుండి ప్రతిష్టాత్మక ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ టీ 20 ప్రపంచ కప్-2024 ప్రారంభం కాబోతోంది. ఈ టోర్నీలో పాల్గొంటున్న దేశాలు ఒక్కొక్క టిగా తమ టీమ్‌లను ప్రకటిస్తున్నాయి. ఇప్పటికే వివిధ దేశాల ప్లేయర్లు ప్రస్తుతం ఇడియన్ ప్రీమియర్ లీగ్‌లో పలు ప్రాంచైజీల తరపున ఆయా జట్ల నుండి ఆడుతున్నారు. ఐపీఎల్‌లో ఆడుతున్న పలువురు ప్లేయర్లు ఇప్పుడు టీ 20కి సంబంధిత దేశాలు తమ తమ జట్లను ప్రకటించడంతో అందులో చోటు దక్కించుకున్న వారంతా ప్లే ఆఫ్‌కు చేరకుండానే తమ దేశాలకు వెళ్లిపోతున్నారు. ప్రస్తుత ఐపీఎల్‌లో చాలా మంది ఇంగ్లాండ్ ప్లేయర్లు ఆడుతున్నారు. వీరిలో బట్టర్ రాజస్థాన్ రాయల్స్‌లోను, మొయిన్ అలీ చెన్నూ సూపర్ కింగ్స్ తరపున, జానీ బెయిర్ స్టో, సామ్ కరన్, లియామ్ లివింగ్ స్టోన్‌లు పంజాబ్ కింగ్స్ నుండి, ఫిల్ సాల్ట్ కోల్‌కతా నైట్ రైడర్స్ నుండి, విల్ జాక్స్, రీస్ టోప్లీలు రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు టీమ్‌లకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

అయితే వీరంతా ఐపీఎల్ వదిలి ఇంగ్లాండ్ చేరుకోనున్నారు. టీ 20 వరల్డ్ కప్ కోసం ఎంపి చేసిన జట్టులో వీరంతా ఉన్నారు. ఈ నెల 22 నుండి స్వదేశంలో పాకిస్థాన్‌తో జరిగే టి 201 సిరీస్ కోసం ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డు వీరందరినీ సెలక్ట్ చేసింది. అలాగే ఈ సిరీస్‌లో భాగమవ్వాలని బోర్డు ఆదేశించింది. ఈ కారణంగా వీరు ఐపీఎల్ చివరి మ్యార్‌లకు అందుబాటులో లేకుండా పోతున్నారు. పాకిస్తాన్‌తో సిరీస్ ముగిసిన తర్వాత ఇంగ్లాండ్ జట్టు ఈ నెల 31న కరేబియన్ దీవులకు వెళ్లనుంది. జూన్ 4న బార్డబోస్ వేదికగా స్కాట్‌లాండ్‌తో తమ తొలి మ్యాచ్ ఆడనుంది. గ్రూప్ బిలో ఉన్న ఇంగ్లాండ్ గ్రూప్ దశలో స్కాట్‌లాండ్, ఆస్ట్రేలియా, నమీబియా, ఒమన్ దేశాలతో పోటీ పడనుంది.



## టెన్నిస్‌లో భారత్‌కు షాక్

**ఢిల్లీ:** మాడ్రిడ్ ఓపెన్‌లో ఇండియా టెన్నిస్ స్టార్ రోహన్ బోపన్నకు షాక్ తగిలింది. మెన్స్ డబుల్స్‌లో ఆస్ట్రేలియాకు చెందిన మాథక్యూ ఎబ్డెన్‌తో కలిసి టాప్ సీడ్‌గా బరిలోకి దిగిన బోపన్న తొలి రౌండ్‌లోనే ఓడి ఇంటిదారి పట్టాడు. మాడ్రిడ్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో రోహాన్ బోపన్న- మాథ్యూ ఎబ్డెన్ 6-7 (4/7), 5-7 తేడాతో సెబాస్టియన్ కోర్డా-జోర్డన్ థామ్సన్ చేతిలో పోరాడి ఓడిపోయారు. మరోవైపు సింగిల్స్‌లో స్పెయిన్ స్టార్ రఫెల్ నడాల్ పోరాటం ప్రిక్వార్టర్స్‌లోనే ముగిసింది. 22 ఏండ్ల చెక్ రిపబ్లిక్ ప్లేయర్ జిరి లెహక 7-5, 6-4 తేడాతో నడాల్‌కు చెక్ పెట్టాడు.

# టెక్‌దిగ్గజాల మధ్య రూ.1.66 లక్షల కోట్ల ఒప్పందం..

**వాషింగ్టన్, మే 2:** ప్రపంచంలోని టాప్ టెక్ దిగ్గజ కంపెనీల మధ్య ఒప్పందం జరిగినట్లు కోర్టు పత్రాల ద్వారా బట్టబయలైంది. ఆపిల్ సఫారి బ్రౌజర్‌లో గూగుల్ డిఫాల్ట్ సెర్చ్ ఇంజిన్‌గా ఉండడానికి 2022లో 20 బిలియన్ డాలర్లు చెల్లించినట్లు గూగుల్‌మాతృసంస్థ ఆల్ఫాబెట్ ఇంక్ తెలిపింది. గూగుల్‌కు వ్యతిరేకంగా కోర్టులో దాఖలైన యాంటీట్రస్ట్ దావాలో ఈ విషయం వెలుగు చూసింది. ఆన్‌లైన్ ప్రకటనల ఆదాయం కోసం గూగుల్ సెర్చ్ ఇంజిన్ చట్టవిరుద్ధంగా గుత్తాధిపత్యాన్ని కలిగి ఉందని యుఎస్ కోర్టులో గతంలో యాంట్రీట్రస్ట్ వ్యాజ్యాలు దాఖలయ్యాయి. ఈ కేసులో రెండు టెక్ దిగ్గజాల మధ్య ఒప్పందం జరిగినట్లు ఇటీవల తేలింది. విచారణ




జరుపుతున్న న్యాయ శాఖ యేడాది చివర్లో ఈ అంశంపై నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిసింది. ఇటీవల జరిగిన విచారణలో రెండు కంపెనీల మధ్య ఒప్పందం జరిగిందని ధ్రువీకరించాయి. ఇందుకోసం జరిగిన చెల్లింపుల మొత్తాన్ని బహిర్గతం చేయకుండా చూడాలని భావించినట్లు కొన్ని కథనాల ద్వారా తెలిసింది. కోర్టు విచారణలో నంబర్లు వెల్లడించకుండా ఈ ఒప్పందానికి ఆపిల్‌కువస్తున్న ఆదాయమార్గాల గురించి కూడా స్పష్టత వచ్చినట్లయింది. 2020లో ఆపిల్ నిర్వహణ ఆదాయంలో దాదాపు 17.5 శాతం గూగుల్ నుంచి సమకూరిందేనని అంచనా. గూగుల్ డిఫాల్ట్ ఒప్పందాల్లో ఆపిల్ డీల్ అత్యంత ముఖ్యమైంది. యుఎస్‌లో అధికంగా గూగుల్ 'బిలియన్లు' చెల్లించినట్లు ఆపిల్ చెప్పింది. ఆపిల్ డిఫాల్ట్ బ్రౌజర్‌గా ఉన్నందుకు సెర్చ్ ప్రకటనల ద్వారా వచ్చే ఆదాయలో 36శాతం గూగుల్ ఆపిల్‌కు చెల్లిస్తున్నట్లు తెలిసింది. కోర్టు పత్రాల వల్ల ఉపయోగించే స్మార్ట్‌ఫోన్ సెర్చ్ ఇంజిన్ సఫారి బ్రౌజర్ కావడంతో గూగుల్‌కు ఈ ఒప్పందం ప్రధానంగా మారింది. 2002లో సఫారీ బ్రౌజర్‌లో గూగుల్‌ను ఉచితంగా ఉపయోగించేందుకు ఆపిల్ మొదట అంగీకరించింది. కానీ సెర్చ్ ప్రకటనల ఆదాయం పెరుగుతున్న కొద్దీ దాన్ని ఇరు కంపెనీలు పంచుకోవాలని నిర్ణయించుకున్నాయి. మే 2021 నాటికి సఫారి బ్రౌజర్‌లో డిఫాల్ట్ సెర్చ్ ఇంజిన్ కోసం ఆపిల్‌కు నెలకు ఒక బిలియన్ డాలర్లు కంటే ఎక్కువే చెల్లించిందని ప్రాసిక్యూటర్లు తెలిపారు.






# ఆర్‌బిఐ వడ్డీరేట్ల తగ్గింపు మరింత ఆలస్యం!

**న్యూఢిల్లీ, మే 2:** అంచ నాలకు మించి ద్రవ్యోల్బణం పెరగడంతో అమెరికా ఫెడరల్ రిజర్వ్ తన వడ్డీరేట్లను యధాతథంగా ఉంచింది. దీంతో భారతీయ రిజర్వ్ బ్యాంకు కూడా వడ్డీరేట్లను తగ్గించ డానికి సంవత్సరం చివరి త్రైమాసికం వరకు ఆలస్యం చేస్తుందని తాజా సర్వే వెల్లడించింది. వరుస ఏడు సమావేశాల్లో కూడా ఆర్‌బిఐ వడ్డీ రేట్లలో ఎలాంటి మార్పులుచేయలేదు. ద్రవ్యోల్బణం 4శాతం వద్ద స్థిరంగా ఉండకపోతే రేట్లను తగ్గించడం చాలా కష్టం అని గతంలో గవర్నర్ శక్తికాంత దాస్ పేర్కొన్నారు. మార్చిలో ద్రవ్యోల్బణం 5శాతం కంటే తక్కువగా ఉంది. అయినప్పటికీ, ఆర్‌బిఐ లక్ష్యానికి పూర్తిగా చేరువకాలేదు. ప్రస్తుత రెపోరేటు 6.50 శాతం వద్ద ఉంది. ఎండ వేడి కారణంగా ఆహార ఉత్పత్తులు తగ్గి వాటి ధరలు పెరగ డంతో ద్రవ్యోల్బణం పెరుగుదలలో హెచ్చు తగ్గులు వస్తున్నాయి. సర్వే ప్రకారం, ఆర్థికవేత్తలు తమ త్రైమాసిక ద్రవ్యోల్బణ అంచనాలను డిసెంబర్ వరకు కొద్దిగా తగ్గించారు. పూర్తి ఆర్థిక సంవత్సరానికి 4.5శాతం వద్ద మార్చకుండా ఉంచినట్లు సర్వేలో వెల్లడైంది. వడ్డీరేట్లను మరింత తగ్గించడం ద్వారా తమ కరెన్సీ విలువ తగ్గే అవకాశం ఉందని భారత్ వంటి అభివృద్ధి చెందుతున్న మార్కెట్లు జాగ్రత్త పడుతున్నాయి.






Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.